విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరునెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించిన వారికి మాత్రమే వర్తించును

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ41

విశాలాంధ్ర

704915

సంపుటి 26 సంచిక 165

విజయవాడ 10—10—76 ఆదివారం

8 పేజీలు 35 పైసలు

ప్రధానికి పోర్చుగల్ ఆహ్వానం

లిస్బన్ అక్టోబరు 8

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని పోర్చుగల్‌లో పర్యటించ వలసిందిగా కోరుతూ పోర్చుగల్ ప్రధాని మారియోసోర్స్ ప్రస్తుతం లిస్బన్‌లో పర్యటిస్తున్న కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ పురుషోత్తం కాకోద్కర్‌కు ఆహ్వానాన్ని అందచేశారు

ప్రపంచానికి వలస ధోరణుల ప్రమాదం

మారిషస్‌లో ప్రధాని శ్రీమతి గాంధీ హెచ్చరిక

పోర్టులూయిస్ అక్టోబరు 9

వలసలు అంతరించినప్పటికీ వలస ధోరణులు అంతరించలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఇక్కడ ప్రపంచ ప్రజలను హెచ్చరించారు

ఇతరులకన్నా అధికమనే భావన, ఇతరులను దోపిడీ చేసే విధానం యితరుల బాగోగులతో నిమిత్తంలేని సత్వర లాభాపేక్ష యింకా కొనసాగుతున్నాయని ఆమె అన్నారు

భారత్‌తో సహా ఇతర ప్రాంతాల సంస్కృతి అధ్యయనానికి ఉద్దేశించిన మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని పైవిధంగా ప్రసంగించారు

ఈ సంస్థను భారత సహాయంతో ఏర్పాటు చేశారు

1970 లో మారిషస్ సందర్శించినప్పుడు ప్రధాని ఈ సంస్థకు శంకుస్థాపన చేశారు

ఈ సంస్థను భారత్ మారిషస్‌లమధ్య మృదువైన అభేద్యమైన సంబంధాలుగా ఈ సంస్థను తలస్తూ ప్రధాని తమ ప్రసంగంలో ఎక్కువ భాగాన్ని మహాత్మా గాంధీ చేసిన కృషిని వివరించారు

స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవడం జరుగుతుంది కాని పుచ్చుకునే దానంలా చేడకాదు అభివృద్ధికొరకు జరిగే పోరాటం యింకా కష్టతరమైందని ప్రధాని అన్నారు

ఇతరుల సుముఖతగాని విముఖతగాని వారిని పరిగణించ రానటువంటి తర్కం అతు" మళ్ళించకూడ దన్నారు

భాగ్యవంతుల దయతలచి యిచ్చేవికావని, విందలు దురుద్దేశరహితమైనవిగా వుండబోవని ఆమె హెచ్చరించారు ఇటీవలి కాలంలో సిగ్గు లజ్జ ఏదీ లేని నిరంకుశత్వ ప్రభుత్వాలకు పాదార్థిక నైతిక సహాయం యిచ్చినవారిని, ప్రజాతంత్ర పద్ధతుల్లో ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసిన వారిని చూడాం మా ప్రజాతంత్ర పరిరక్షణకు తీసుకున్న కొన్ని చర్యలను వారే నెత్తిన పెట్టుకొని విమర్శించారు ప్రశాంతత లేదని మెంత ప్రభుత్వమని విమర్శించిన వీరే మా విజయాలకు దారితీసిన కఠినమైన నిర్ణయాలను విమర్శిస్తున్నారు' అని ప్రధాని అన్నారు

ఆకాశవాణిలో ప్రధాని మారిషస్ ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 9

మారిషస్ యూనివర్శిటీలో ప్రధాని శ్రీమతి యిందిరాగాంధి సోమవారం రాత్రి 9 30 గంటలకు చేసే ప్రసంగం ఆకాశవాణి ప్రసారం చేస్తోంది.

ఈ ప్రసారాన్ని వివిధ భారతితో సహా ఆకాశవాణి స్టేషన్లన్నీ రిలే చేస్తాయి

కార్మిక ప్రతినిధుల కమిటీల సహకారంతో గట్టిగా చట్టాలఅమలు

కాకినాడ సభలో శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి విజ్ఞప్తి

[విశాలాంధ్ర విలేకరి]

కాకినాడ అక్టోబరు 9

కనీసం యూనియన్‌లు పెట్టుకునేందుకు కూడా ప్రైవేటు సంస్థలు కొన్ని అటంకపరుస్తున్నందున కార్మిక ప్రతినిధులతో కమిటీలు ఏర్పరచి వాటి సహకారంతో కార్మిక చట్టాలు గట్టిగా అమలు జరిగేలా చూడాలని కార్మిక చట్టాల అమలు పరిస్థితిపై యిక్కడ జిల్లా పరిషత్ హాలులో కార్మిక మంత్రి హాజరైన సభలో మాట్లాడుతూ ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అన్నారు.

జిల్లాలో వివిధ ప్రాంతాల కార్మిక నాయకులు శాసన సభ్యులు పాల్గొన్న యీ సభకు జిల్లా కలెక్టరు శ్రీ యు వి నారావు వేంద్రరావు అధ్యక్షత వహిస్తూ వ్యవసాయ కార్మికుల వేతనాలు సరిగా అమలు జరగటం లేదన్నారు.

ప్రభుత్వరంగంలోని కార్మికులు కష్టపడి ఉత్పత్తి బాగా పెంచుతున్నారని అదే విధంగా ప్రైవేటు రంగంలో ఉత్పత్తి పెరగడం లేదని పార్లమెంటు సభ్యులు శ్రీ యం యస్. సంజీవరావు అన్నారు

పార్లమెంటుసభ్యులు శ్రీ యస్ బి పి. పట్టాభిరామారావు పరిశ్రమలలోగాని, వ్యవసాయరంగంలో గాని సంతృప్తి చెందిన కార్మికులు చేసే ఉత్పత్తి పెరుగుతుందన్నారు

శాసన సభ్యులు శ్రీ కె ప్రభాకరరావు ప్రసంగిస్తూ కార్మిక చట్టాలను ఎంతవరకు అమలుపరుస్తున్నారనీ, యిబ్బందులను ఎలా ఎదుర్కొంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు రాజమండ్రి పేపరు మిల్లులో స్థానికులకు ఎక్కువ మందికి పని అవకాశాలు యివ్వకుండా యితర రాష్ట్రాలవారికి ఎక్కువ మందిని ఎక్కువ వేతనాలతో నియమించారని అన్నారు

ఎ యస్ టి. యు సి నాయకులు శ్రీ యస్ వి చౌదరి ప్రసంగిస్తూ పరిశ్రమలలోగాని వ్యవసాయ రంగంలో గాని, కనీస వేతనాలను అమలు పెట్టించే అధికారం లేబరు కమీషనర్‌కు యివ్వాలని, కార్మికులు శక్తివంచన లేకుండా పని చేస్తున్నారని కనీస వేతనాల చట్టాలను ఖచ్చితంగా అమలు పెట్టించాలని అన్నారు

శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి ప్రసంగిస్తూ, 20 అంశాల కార్యక్రమాన్ని ఎంత వరకు అమలు జరుపుతున్నారని ప్రశ్నిస్తూ పెద్దగా మార్పు రాలేదన్నారు.

యంత్ర శక్తిని మానవ శక్తిని పూర్తిగా వినియోగించుకోవాలని అన్నారు

50 సంవత్సరాల సంజీవపాక మిల్లు 8 మాసాలుగా లేఆఫ్‌లో వుండి తమకు పొట్లు వచ్చుకున్నదని మేనేజిమెంటు కోర్టుకుపోయి కార్మికులను వేధిస్తున్నదని అన్నారు.

పిఠాపురంలోని శిర్లంపూడి షుగర్ ఫ్యాక్టరీ కార్మిక నాయకులు శ్రీ మాధవరావు ప్రసంగిస్తూ చట్ట ప్రకారం కనీసవేతనం గానీ ప్రావిడెంటుఫండ్ సౌకర్యం గానీ లేదని, చెరుకు రైతులకు ఈనాటికీ లక్షలు బాకీ వున్నారని అన్నారు

అనపర్తి ఎ యల్ టి పి మేనేజిమెంటుతరపున శ్రీ నారాయణరావు ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాన్ని ఏకీభవిస్తున్నామంటూనే పురుషులతో సమానంగా స్త్రీలకు కనీస వేతనం అనేదాన్ని పునరాలోచించాలన్నారు

కార్మిక నాయకులు మాజీశాసనసభ్యులు, శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి ప్రసంగిస్తూ లేబరు ఆఫీసర్లు అధికారం ఉన్న మేరకయినా చట్టాన్ని అమలు పరచడం లేదు. కనీసం మస్తరయినా సరిగా వేయించరు మేనేజిమెంటుకు అనుకూలమైన యూనియన్‌నే ఉండనివ్వడం, కార్మికులను వేధిస్తున్నా పాగనివ్వడం శోచనీయమంటూ సామర్లకోట షుగర్ ఫ్యాక్టరీలో పరిస్థితి వివరించారు

కార్మిక నాయకులు శ్రీ పొన్నమండ రామచంద్రరావు ప్రసంగిస్తూ తక్కువకు అన్యాయం జరిగితే అది తేలడానికి జాయింటు మీటింగులతో 8 9 నెలు గడిచిపోతుందనీ మేనేజిమెంటు యూనియన్‌ను పెట్టి, స్వంత యూనియన్ నుండి రాజీనామా చేసి తమ యూనియనులో చేరిన వారినే తిరిగి పనిలో పెట్టుకుంటున్నారనీ అన్నారు.

ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టరు శ్రీ యం సుధాకర్ ప్రసంగిస్తూ తమకు వచ్చిన ఫిర్యాదుల మీద వెంటనే చర్య తీసుకుంటామని, చట్టాన్ని అమలు పరుస్తామని హామీ యిచ్చారు

కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య ప్రసంగిస్తూ అప్పుడప్పుడు అక్కడక్కడ చిన్న విషయాల మీదే సమ్మెలు లాకౌట్లు జరుగుతున్నాయని ఇక్కడ డిప్యూటీ లేబరు కమిషనరు ఎందుకు పరిష్కారం చేయడం లేదని హెచ్చరించారు

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు జరగాలనీ, కార్మికులు రిటైరైన తర్వాత కనీసం ఒక యిల్లు అయినా వుండాలని అందుకు ఆలోచిస్తున్నామని ఒక వృత్తికి ఒక యూనియన్ ఉండాలనీ, వేతనాలు యివ్వకపోతే అది క్రిమినల్ నేరమని అన్నారు

డిప్యూటీ లేబరు కమిషనరు శ్రీ ఆర్ సూర్యారావు వందన సమర్పణ గావించారు

మృతులైన సైనికుల భార్యలకు గృహాలు

20 అంశాలఆర్థికకార్యక్రమంఅమలుసందర్భంలో స్థానిక రేవర్లపేటలో జరిగిన సభకు సైనిక బోర్డు అధ్యక్షులు మాజీ బ్రిగేడియర్ శ్రీ పి డి మోహన్ అధ్యక్షత వహించారు జిల్లా సైనికబోర్డు కార్యదర్శి శ్రీ జి జి డి భాస్కర్, కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య, తదితరులు స్వాగతం చెప్పారు.

సభలో 1971 భారత,పాకిస్తాన్ యుద్ధంలో మరణించిన సైనికుల భార్యలకు 5 గురుకు ఒక్కొక్కటి రు 14 వేలతో నిర్మించిన గృహాలను 419 మంది హరిజన వెనుకబడిన వర్గాల వారికి యిండ్ల స్థలాల పట్టాలను శ్రీ అంజయ్య బహూకరించారు

సభలో పార్లమెంటు సభ్యులు షిప్పింగ్ బోర్డు చైర్మన్ శ్రీ యం యస్ సంజీవరావు మాజీ హవల్‌దారులు శ్రీ యం వెంకటేశ్వరరావు, నాగయ్య, యం వి యస్ ప్రకాశరావు కూడా ప్రసంగించారు

మావో స్థానంలో హువాకో ఫెంగ్?

పెకింగ్, అక్టోబరు

చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్ష స్థానంలో మావో వారసుడుగా ప్రధాని హువాకో ఫెంగ్‌ను నియమించినట్లుగా చైనాలో గోడలమీద పోస్టర్లు వెలిశాయి.

ఈ విషయమై చైనా విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరి అడగ్గా సమాధానం ఏమీ చెప్పలేక పోయారు అయితే ఆ విషయాన్ని గుర్తిస్తున్నామని అన్నారు

చైనా యూత్సు శిలార్లలో ఒక ఫ్యాక్టరీ గోడమీద ఈ పోస్టర్లను విదేశీయులు చూశారు పార్టీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులుగా సైనిక వ్యవహారాల కమిటీ అధ్యక్షులుగా హువాకో ఫెంగ్‌ను నియమిస్తూ చేసిన తీర్మానాన్ని గట్టిగా బలపరుస్తున్నామని ఆ పోస్టరులో తెలుపబడింది

మావో కు మసోలియం

పెకింగ్ అక్టోబరు 9

మావో భౌతిక కాయాన్ని ఇక్కడ మసోలియంలో భద్రపరచడం జరుగుతుందని నవ చైనా వార్తా సంస్థ ప్రకటించింది

మావో స్మృతులను పదిలంగా వుంచేందుకు కార్మికులు కర్షకులు సైనికులను ఉత్తేజపరచేందుకూ చైనా సంతతుల్ని గావించేందుకూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేయబడింది

మావో మృతికి సెంట్రల్ అధికార సంతాపం ముగింపు సందర్భంగా అక్టోబరు 8 వ తేదీ మధ్య రాత్రి ఈ నిర్ణయం ప్రకటించారు పెకింగ్‌లో ఈ మసోలియం ఎక్కడ నిర్మిస్తారనే విషయంమాత్రం తెలప లేదు

ఈ నిర్ణయం మావో కోరిక ప్రకారం జరుగుతున్నదో లేదో మాత్రం తెలియచేయ లేదు

సోవియట్, అంగోలాల స్నేహ సహకార ఒప్పందం

మాస్కోలో బ్రెజ్నేవ్, నెటోల సంతకాలు

మాస్కో అక్టోబరు 9

సోవియట్ యూనియన్ అంగోలాల మధ్య ఒక స్నేహ సహకారఒప్పందంపై నిన్న యిక్కడ సంతకాలు జరిగాయి

ఒప్పందంపై సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి లియోనిద్ బ్రెజ్నేవ్ అంగోలా అధ్యక్షుడు ఆగస్టినోనెటోలు సంతకాలు చేశారు

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అంగోలా ప్రజా విముక్తి ఉద్యమాల మధ్య మరో సహకార ఒప్పందంపై కూడా వారుసంతకాలు చేశారు

అంతకు ముందు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ దౌత్య యితర రంగాలలో సోవియట్ అందిస్తున్న సహాయానికి [illegible] డాక్టర్ నెటో కృతజ్ఞతలు తెలిపారు

ఆఫ్రికా, ప్రపంచంలోని పరిస్థితిపై సోవియట్, అంగోలాల అవగాహనసారూప్యత ద్వైపాక్షిక సహకారం బలాలు ప్రస్తుతం రెండు దేశాల మధ్య తత్ఫలితంవల్ల మరోసారి దృఢపడాయని సోవియట్ అధ్యక్షుడు నికోలాయ్ పోడ్గోర్నీ చెప్పారు

గడువుకు ముందుగానే బాక్సైట్ నిక్షేపాల పరిశీలన పూర్తి

విశాఖపట్నం, అక్టోబరు 4

ఖనిజ అన్వేషణ కార్పొరేషన్‌కు చెందిన భూ రసాయన శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు విశాఖపట్నంలోని అరకు అనంతగిరి పరుసలోగల బాక్సైట్ నిక్షేపాలకు సంబంధించిన సమయున అన్వేషణను ఆరునెలలు ముందుగా పూర్తిచేశారు

తూర్పు కోస్తా బాక్సైట్ ప్రాంతంలో వచ్చే మార్చినాటికి పూర్తికావలసిన ఈ పరిశీలన తొమ్మిది నెలలలోనే ముగిసిందని అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది

అరకు - అనంతగిరి పరుసలోని గల్లికొండ రక్తకొండల్లో 20నుండి 30కోట్ల టన్నుల బాక్సైట్ నిక్షేపాలు లభ్యం కావచ్చునని తెలియవచ్చింది.

సిబ్బందికి చెల్లించే అదనపు డి. ఏ. కేంద్ర ప్రభుత్వంచే ఉపసంహరణ

చెల్లించిన మొత్తాలు తిరిగి వసూలుకు ఉత్తర్వులు

న్యూఢిల్లీ అక్టోబరు 9

1976 జులై 1 నుండి కేంద్ర ఉద్యోగులకు చెల్లిస్తున్న అయిదవ అదనపు కరువు భత్యాన్ని ఉపసంహరించుకోడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

వస్తు వినిమయ ధరల సూచి 312 పాయింట్ల నుండి 304 పాయింట్లకు పడిపోయిన దృష్ట్యా కేంద్రం పై నిర్ణయం తీసుకుంది

అదనపు కరువుభత్యం రేట మార్పువల్ల ప్రభుత్వానికి ఏటా రు 50 కోట్లు మిగులుతుంది

ఉద్యోగులకు 1976 జులై 1 నుండి చెల్లించిన అదనపు కరువుభత్యం మొత్తాన్ని 1976 అక్టోబరునుండి 1977 ఫిబ్రవరి వరకు అయిదు వాయిదాల్లో ఉద్యోగులు తిరిగి ప్రభుత్వానికి చెల్లించవలసి వుంటుంది

పై మేరకు ఉత్తర్వులు జారీచేశారు

మరణం,) రాజీనామా, రిటైర్‌మెంటు వగయిరా కారణాలవల్ల ప్రస్తుతం సర్వీసులో లేని ఉద్యోగులకు చెల్లించిన అదనపు కరువుభత్యాన్ని గ్రాట్యుటీలో మినహాయించుకుంటారు

సవరించబడిన అదనపు డి ఏ రేటు (మాసానికి) ఈ క్రింది విధంగా ఉంటుంది

1 రు 300 వేతనం వరకు వేతనం వున్నవారికి 14 శాతం, అదే సమయంలో రు 23 కి తక్కువ, రు. 40 కి ఎక్కువ వుండదు

2 రు 300కుమించి రు 900తక్కువ వేతనం వున్నవారికి 10 శాతం రు 40 కనిష్టం, రు 80 గరిష్టం

3. రు 920 కు మించి, రు 2250 వేతనం వారికి రు 60 అయితే సవరించబడిన డి ఏ తో సహా మొత్తం 2400 కు మించరాదు

అదనపు డి ఏ మొత్తాలను అటుపున్నా ఇటుపున్నా 10 పైసలకు సవరిస్తారు

మద్రాసులో తెలుగు చిత్ర నిర్మాత ఇల్లు ఆదాయపు పన్ను అధికారులచే సోదా

నటులకిచ్చిన మొత్తాలను తగ్గించి చూపినపత్రాలు స్వాధీనం

మద్రాసు, అక్టోబరు 8

మద్రాసులోని ఒక తెలుగు చిత్రనిర్మాత ఇంటిని ఆదాయపుపన్ను అధికారులు సోదా జరిపి, ఒక లావాదేవీలకు సంబంధించిన కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నారు

ఆయన ఎకౌంటెంట్ ఇంటిని సోదా జరిపి అనేక ఖాతా పుస్తకాలను ఎకౌంటు పుస్తకాలను స్వాధీనం చేసుకొన్నారు

ఆ పత్రాలను పరిశీలించగా ఇటీవలనే విడుదలైన చిత్రంలో నటించిన ఒకనటునికి ఆ నిర్మాత రు 1 5 లక్షలు ప్రతిఫలం క్రింద చెల్లించినట్లు తెలిసింది అయితే కేవలం రు 45 వేలు చెల్లించినట్లు ఆ నిర్మాత సర్టిఫికెట్ ఇచ్చారు అంతేగాకుండా ఇంతకు ముందు నిర్మించిన ఒక చిత్రంలో నటించినందుకు నటునికి రు 1 లక్ష ఇచ్చినట్లుగా తెలిసింది ఎకౌంటులో మొత్తం రు 20 వేలు మాత్రమే ఇచ్చినట్లు చూపబడింది

ఆ నటుని ఇంటిని అధికారులు సోదా జరిపినప్పుడు తన వద్దనున్న పత్రాలు సక్రమమైనవని అంగీకరించటం జరిగింది అనకు ఇంకా కొంతమంది నిర్మాతలనుండి రు 2 5 లక్షలు రావాల్సివుందని ఆ నటుడు తెలిపారు

ఆ సొమ్ముకు సంపద పన్ను చెల్లించలేదు ఈ నటుడు ఇటీవలనే నిర్మించబడిన ఒక విలాసవంతమైన భవనంలో వుంటున్నారు

భవన నిర్మాణానికి అయిన వ్యయాన్ని కూడా తక్కువగా చూపించడం జరిగింది

ఆదాయపుపన్ను అధికారులు స్వాధీనం చేసుకొన్న మరికొన్ని పత్రాల్లో ఒక నటి చిత్రంలో నటించుటకు రు 70 వేలు తీసుకొన్నట్లు తెలిసింది ఆదాయపుపన్నువివరాలు దాఖలు చేయటంలో ఆమెకు 20 వేలు మాత్రమే చూపించినట్లు ఒప్పుకొన్నది ఆ నటికి సంబంధించిన రెండు భవనాలను అధికారులు సోదా జరిపారు

ఇంకా దర్యాప్తు జరుపుతున్నారు.

సమాజ అభ్యున్నతిలో మహిళలకు సముచిత స్థానం

భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభలో శ్రీమతి అరుణా అసఫాలి ఉద్ఘాటన

జలంధర్, అక్టోబరు 9

ఆర్థిక సామాజిక అసమానతలనునిర్మూలించేందుకు ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమంఅమలుకు మహిళలు కృషి చేయవలసిందిగా భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి అరుణాఅసఫాలీ పిలుపు నిచ్చారు

సమాజ అభ్యున్నతికి రూపొందించ బడిన ఏ కార్యక్రమమైనా మహిళల తోడ్పాటు లేనిదే సమర్థవంతంగా వుండజాలదు అందువల్ల పురుషులతో స్త్రీలకు సమానత్వం అవసరం అని శ్రీమతి అరుణా అసఫలీ చెప్పారు

భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభ సందర్భంగా మొదటిరోజున నగరంలో మహిళల ప్రదర్శన అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు

ఈ మహాసభకు దేశం నలుమూలల నుండి సుమారు 2 వేల మంది ప్రతినిధులు హాజరవుతున్నారు

గౌరవప్రదమైన జీవితం గడిపేందుకు తమ శక్తులను సంపూర్ణంగా అభివృద్ధి పరచుకునేందుకు అవకాశాలు కల్పించే సోషలిస్టు సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఆమె ఉద్బోధించారు

మన దేశ రాజ్యాంగంలో సోషలిజంఅనే పదం చేర్చబోతున్నారని, ఇది అక్షర ప్రకటన మాత్రమేనని ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని ఆమెఅన్నారు

సంఘ సంస్కరణలు, సోషలిజం రెండూ ఒకటేనని, కొన్నిమహిళాసంఘాలు ప్రచారం చేస్తున్నాయని కానీ అవి రెండూ వేరువేరు మాత్రమే నని ఆమె అన్నారు.

ప్రస్తుత సమాజంలోని అన్ని వ్యవస్థలు యధాతథంగా వుండాలనే భావనను సంఘ సంస్కరణలు అంగీకరిస్తాయనీ సోషలిజమనేది అన్ని వ్యవస్థలను [illegible] సామాజిక మార్పుతెస్తుందని ఆమె అన్నారు

దోపిడీ వ్యవస్థలు అంతంకావాలి, స్త్రీ పురుషులు సమాన అవకాశాలు అనుభవించే నూతన సమాజం అవతరించాలని ఆమె అన్నారు

స్వాతంత్ర్య పోరాటంలో పురుషులు మాత్రమే పాల్గొనలేదు అన్ని వర్గాలకు చెందిన స్త్రీలు విస్తృతంగా పెంచెత్తి విదేశీ పాలకులపై విజయం సాధించారని అన్నారు

ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమం వ్యూహరచనకు, వెనుకబాటుతనానికి వ్యతిరేకంగా ప్రకటించిన కార్యక్రమమని, స్వల్ప విజయాలతో సంతృప్తి పడదగిన సమయం ఇదికాదని, రాజకీయ స్వాతంత్ర్యాన్ని పరిపూర్తి చేసేందుకు సామాజిక లక్ష్యాన్ని సాధించాల్సిన అవసరంవున్నదని శ్రీమతి అరుణ అసఫాలీ అన్నారు

వర్తమాన దేశాల స్థితిని ప్రస్తావిస్తూ మహిళలు ఈ దేశాల్లో దారుణాలు ఎదుర్కొంటున్నారని, జాతీయ విముక్తి, ప్రపంచ శాంతికోసం విదేశీదాడికి వ్యతిరేకంగా జరిగే ప్రతిపోరాటాన్ని భారతజాతీయ మహిళాసమాఖ్య బలపరుస్తుందన్నారు.

అస్థిరీకరణచర్యలనుఅంతరంగికఉద్రిక్తతలను సృష్టించే శక్తులనుమనందరం ఖండిస్తాం డిగోగార్షియాలో అణునౌకా స్థావర నిర్మాణాన్ని, ఉద్రిక్తత కొనసాగింపుకు ఆయుధాల సరఫరాచేసే దేశాలను నిశితంగా ఖండిస్తాం అని ఆమె ఉద్ఘాటించారు

సోషలిస్టు దేశాలలో స్త్రీలను పురుషులు దోపిడీచేసే పద్ధతి ఎప్పుడో అంతరించిందని, వారిప్పుడు శాంతియుత పునర్ నిర్మాణ కర్తవ్యాన్ని ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు.

మధ్యప్రదేశ్‌లో అపారమైన యురేనియం నిక్షేపాలు

భోపాల్, అక్టోబరు 8

మధ్య ప్రదేశ్‌లోని ఛత్తార్‌పూర్, సాగర్ జిల్లాలలోని మారియోరా హానాపూర్ ప్రాంతంలో అపారమైన నిక్షిప్త యురేనియం ఫాస్ఫేట్ నిక్షేపాలున్నట్లు అణుశక్తి శాఖ ఖనిజ విభాగం కనుగొన్నది

ఫాస్ఫేట్‌రూపంలో ఇంతటి ఉన్నతమైన యురేనియం ప్రపంచంలో యింతవరకూ ఎక్కడా లభ్యం కాలేదని అధికార ప్రకటన తెలియజేస్తున్నది

ఇంతవరకూ మొరాకో, అల్జీరియాలలో లభ్యమైన యురేనియం ఫాస్ఫేట్ మాత్రమే మేలురకమైందని భావించ బడుతున్నది అమెరికా, ఫ్రాన్స్, బెల్జియం ఇర్కపీ, స్పెయిన్, బిటన్, ఐర్లాండ్‌లలో లభ్యమైన యురేనియం ఫాస్ఫేట్ నాసిరకమైనది,

మొరాకో,అల్జీరియాలలో లభ్యమైన యురేనియం ఆక్సైడ్ (యు 308)లో యురేనియం శాతం 0 011 నుండి 1 014 శాతం మాత్రమేవుంది మధ్య ప్రదేశ్‌లో లభ్యమైన యురేనియం ఫాస్ఫేట్‌లో ఎక్కువశాతం యురేనియం లభ్యమవటమే కాకుండా విలువైన ఫాస్ఫేట్ కూడా వుంది.

డి.ఎం.కె. మంత్రుల ఆరోపణలపై దర్యాప్తు పూర్తి

న్యూఢిల్లీ అక్టోబరు 9

కొంతమంది మాజీ డి యం కె మంత్రులపైగల అవినీతి ఆరోపణలపై కేంద్రనేర పరిశోధకశాఖ జరిపిన దర్యాప్తు పూర్తి అయ్యింది

ఈ విషయాన్ని నిన్న కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా పత్రికలవారికి తెలియచేస్తూ ఈ ఆరోపణలకు సంబంధించిన ఛార్జి షీట్ త్వరలో దాఖలు చేయబడుతుందని అన్నారు

సర్కారియా కమిషన్‌కు నివేదించిన ఆరోపణలు కాక ఈ ఆరోపణలు ప్రత్యేకంగా చేయబడ్డాయి

హరిజనులకు గృహనిర్మాణపథకం

కొచ్చిన్, అక్టోబరు 9

కేరళ ప్రభుత్వం హరిజనులకు 2,200 యిండ్లను నిర్మించ తలపెట్టింది.

రు 6000 వేల ఖరీదైన ఒక్కొక్క ఇంటికి ఖర్చవుతుంది ఈ యిండ్లను పొందినవారు వడ్డీ లేకుండా 12 సంవత్సరాల్లో చెల్లించవలసి వుంటుంది.

రైతాంగ కోర్కెల దినం

ఈనెల 14 న పాటించాలని ప్రదేశ్ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

హైదరాబాదు అక్టోబరు 9

అక్టోబరు 14 న కోర్కెల దినం సందర్భంగా జిల్లా, తాలూకా కేంద్రాలలోని ప్రభుత్వ కార్యాలయాలముందు పెద్ద ఎత్తున శాంతియుత సమర్థవంతమైన ప్రదర్శనలు జరపాలని తమ తమ యూనిట్లకు ప్రదేశ్ రైతు సంఘం ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు యిచ్చాయి.

ప్రదేశ్ రైతుసంఘం అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు (ఎం ఎల్ సి), ప్రధాన కార్యదర్శి శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ జి ఎల్లమందారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ కొండ్రు సుబ్బారావు (ఎం ఎల్. ఎ) ఒక సంయుక్త ప్రకటనలో అన్ని ప్రజా సంఘాలు, ప్రజాతంత్ర శక్తులు వ్యక్తులు ఈ శాంతియుత ప్రదర్శనలో పాల్గొని రైతుల అపరిష్కృత సమస్యలను అందరి దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు

అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల హామీ వ్యవసాయావసర వస్తువులు, ఎరువులు, క్రిమి సంహారకమందులు తక్కువరకముల తక్కువ రేట్లకు సప్లయిచేయడం, శాస్త్రీయ ప్రగతిశీల ప్రాతిపదికపై భూమిశిస్తు వసూలుపద్ధతిపునర్ నిర్ణయించడం గ్రామీణరైతాంగపు అన్ని అవసరాలకు పెద్ద ఎత్తున సరళమైన పద్ధతుల్లో పరపతి సౌకర్యాలు కల్పించడం, వ్యవసాయం వికసించి పెరిగి అభివృద్ధి చెందేందుకు పూర్వప్రాతిపదికగా ఇరిగేషన్, విద్యుత్ ప్రాజెక్టులపై పెట్టుబడులు పెంచడం రైతాంగానికి చెందిన ఈ ప్రధాన డిమాండ్లు వీటితోపాటు ఇతర స్థానిక, ప్రాంతీయ డిమాండ్లు దృష్టికి తేవడం జరుగుతుంది

మనదేశ స్వతంత్ర ఆర్థికాభివృద్ధికి త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధికి వ్యవసాయాభివృద్ధి అతి ముఖ్యమైనదని వారు తమ ప్రకటనలో తెలిపారు వ్యవసాయాభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు లేనివిధంగా విధాన, వ్యవస్థాపరమార్పులు చేయటాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం దేశభక్తియుత శక్తులన్నిటి తక్షణ కర్తవ్యమనివారు తెలిపారు

అందువల్ల అక్టోబరు 14న జరిగే శాంతియుత ప్రదర్శనలో పాల్గొని దానిని విజయవంతం చేయాలని అన్ని ప్రజాతంత్ర, దేశభక్తియుత శక్తులకు, వ్యక్తులకు ఈ రెండు ప్రజా సంఘాలకు చెందిన నాయకులు విజ్ఞప్తి చేశారు.

హంగరి నుండి కుట్టు మిషన్ల దిగుమతి

న్యూఢిల్లీ అక్టోబరు 9

హంగరీనుండి భారత్ ఈ సంవత్సరం మరో రెండు కొత్త వస్తువులను దిగుమతి చేసుకుంటుంది రెడీమెడ్ వస్త్రాల యూనిట్లకు కుట్టుమిషను ప్లాస్టిక్ యంత్రాలకు విడి భాగాలను దిగుమతి చేసుకోవడం జరుగుతుంది

ఈ విషయాన్ని హంగరీ విదేశీ వాణిజ్య డిప్యూటీ మంత్రి శాండర్ ఆదావర్దికి కేంద్ర వాణిజ్యమంత్రి ప్రొఫెసర్ డి పి చటోపాధ్యాయ తెలియజేశారు

దేశ ఆర్థిక వ్యవస్థ అవసరాలకు అనుగుణంగా దిగుమతుల విధానాన్ని యిటీవల కేంద్రం సులభతరం చేసిందని శ్రీ చటోపాధ్యాయ హంగరీ మంత్రికి చెప్పారు అనంతరం కేంద్ర డిప్యూటీ వాణిజ్య మంత్రి శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్‌ను హంగరీ మంత్రి కలుసుకొన్నారు

మద్రాసు అక్టోబరు 9

భారత్‌లో వియత్నాం రాయబారి ఎన్ గుయెన్ వాన్ సిన్ ఢిల్లీనుండి కొలంబో వెళుతూ నేటిఉదయం యిక్కడకు వచ్చారు శ్రీలంకలో కూడ వియత్నాం రాయబారిగా ఆయన తన అధికార నియామక పత్రాలను శ్రీలంక ప్రభుత్వానికి సమర్పిస్తారు

ఆంధ్రప్రదేశ్
ఏర్పడి 20 సంవత్సరాలయింది
తెలుగునాట బహుముఖమైన మార్పులొచ్చాయి
ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో
వచ్చినమార్పులు చరిత్రకే కొత్త పుటలుచేర్చాయి
వీటన్నిటికీ
సమస్త సమాచారవాహిని

ఆంధ్రప్రదేశ్ దర్శిని

అక్టోబర్ 22 లోగా 65 రూపాయలకే
డ్రాఫ్టు లేదా మనియార్డర్ ద్వారా
పోస్టేజిఖర్చులు మేమే భరించి మీకందజేస్తాం
1976 నవంబర్ 1 ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాన
సుమారు 1200 పేజీలతో వెలువడుతోంది
•••••• వెల 80 రూపాయలు ••••••
ప్రతిఇంట ఉండదగిన గ్రంథం ఆంధ్రప్రదేశ్ దర్శిని
అది తెలుగు ప్రజల జీవిత రంగ ప్రతిధ్వని
నేడే మీ ఆర్డర్లు పంపండి

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
చంద్రం బిల్డింగ్స్
విజయవాడ-4

విశాలాంధ్ర

1976 అక్టోబరు 10 ఆదివారం

బొగ్గుగనుల్లో ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు

గత డిసెంబరులో బీహార్‌లోని ధన్‌బాద్ ప్రాంతంలో చాస్నాలా బొగ్గుగనుల్లో జరిగిన ఘోరప్రమాదం అనంతరం తిరిగి తాజాగా అక్కడికి సమీపంలోని సుధాంధి బొగ్గుగనిలో మరో ఘోరప్రమాదం జరిగింది తాజా వార్తలనుబట్టి ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 41 కి చేరినట్లు తెలుస్తున్నా అది యింకా పెరగవచ్చునవే ఆందోళన అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది

పని స్వభావాన్నిబట్టి పరిస్థితులను బట్టి గనుల త్రవ్వకం సహజంగానే అత్యంత ప్రమాదంతో కూడుకొన్నదే అయినా వాటి నివారణకు తగుభద్రతా చర్యలను సమర్థవంతంగా తీసుకోడంద్వారా కలిగే నష్టాలను తొలగించే అవకాశాలు నేడు సాంకేతికంగా పెరిగాయి. చాస్నాలా గని ప్రమాదంలో మూడువందలకు పైగా కార్మికులు సాంకేతిక సిబ్బంది సజీవసమాధి అయిన దారుణఘటన తర్వాత గనుల్లో ప్రమాదాల నివారణకు విస్తృతంగా చర్యలు తీసుకోవలసిన తక్షణావసరాన్ని ప్రభుత్వం గుర్తించింది

ఈ విషయంలో మనదేశంలో లభ్యమైన సాంకేతిక పరిజ్ఞానం, పద్ధతులను గరిష్టస్థాయిని వినియోగం చేసుకోవడానికి తోడు అత్యంతాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని విదేశాలనుండి తెప్పించుకొని అయినా భద్రతా చర్యలను పెంపొందించాలని ఉన్నత స్థాయిన నిర్ణయాలు తీసుకోడం జరిగింది ఈ నిర్ణయాలు అమలు జరపటం మొదలైనదని, ఆ మేరకు ఆధునిక పద్ధతుల్లో భద్రతా చర్యలలో తీసుకోబడుతున్న వాటిలో ఒకటిగా చెప్పబడే సుధాంధి గనులు తాజాగా ప్రమాదం జరగడం, యింతగా ప్రాణనష్టం సంభవించడం అత్యంత విషాదకర ఘటన.

ప్రమాదంలో మృతిచెందిన, గాయపడిన కార్మికుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి అలాగే ఈ ప్రమాదానికి దారితీసిన అన్ని కారణాలను సమగ్రంగా దర్యాప్తు చేయడానికి కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి శ్రీ హెచ్ సి శరీన్‌తో ఏకసభ్య కమిషన్ నియమించబడింది ఈ దర్యాప్తు నివేదిక అందిన తర్వాతకాని భద్రతా చర్యల అమలువిషయంలో లోటుపాట్లు ఏమైనా జరిగినది తెలియదు

ప్రమాదాలు సంభవించిన తర్వాత ఆందోళన, ఆపద్ధర్మ చర్యలుసహజమే కాని అంతకన్న ముఖ్యమయినదివాటినివారణకై ఏర్పాట్లను పటిష్టవంతంగా రూపొందించి అమలుజరపడం ఏడాది తిరక్కముందే అదే ప్రాంతంలో రెండు ఘోర ప్రమాదాలు జరిగి భారీనష్టం వాటిల్లడం ఈ విషయంలో ముందు జాగ్రత్తలకు సంబంధించి తీవ్రమయిన హెచ్చరికగా పరిగణించి అందుకనుగుణంగా వ్యవహరించవలసి వుంటుంది

బొగ్గు గనుల్లో పని అనుక్షణమూ మృత్యువుతో పోరాటం వంటిది ఏ మాత్రం అజాగ్రత్త జరిగినా ప్రకృతి రహస్యాలను ఛేదించి జాతి శ్రేయస్సుకై ఖనిజ సంపదను వెలికితీసే శ్రామిక యోధులపట్ల అవి మృత్యుగహ్వరాలుగా తయారౌతాయి అందుకే అత్యంత ప్రమాదకరమైన బొగ్గుగనుల్లో ప్రమాదాల నివారణకు శాస్త్రీయ పద్ధతిన కట్టుదిట్టమైన భద్రతా చర్యలకు అత్యధిక ప్రాధాన్యత యివ్వాలని కార్మికవర్గం పదే పదే కోరుతున్నది ఈవిషయంలో ప్రభుత్వ పరాన ఎలాంటిఅలక్ష్యం జరిగినా అది క్షంతవ్యంకాని ఘోర నేరం ఏ ఏటి కాయేడు సంభవిస్తున్న బొగ్గు గనుల ప్రమాదాల్లో పెరుగుతున్న మృతుల సంఖ్య ప్రభుత్వానికో హెచ్చరిక

వైకుంఠపురం పంపింగ్ స్కీమ్ క్రింద ఆయకట్టుదార్లకు ప్రభుత్వ సాయం

గుంటూరుజిల్లా రైతు నాయకుల విజ్ఞప్తి

గుంటూరు అక్టోబరు 8

గుంటూరు తాలూకా వైకుంఠపురం పంపింగ్ స్కీమ్ వాక్యూమ్ పైప్ చెడిపోవటం వల్ల 6 వేల ఎకరాలలో పంట నష్టపోవటానికి బాధ్యత గల వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వానిరెడ్డి మల్లికార్జునరావు కార్యదర్శి శ్రీ వై సుబ్బారావు, పొదిలి పాలెం గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీ వెంపరాల వాగేశ్వరరావు దొండపాడు గ్రామ సర్పంచ్ బల్లెయ్య, శ్రీ పెండిటి కోటేశ్వరరావులు ఒక ప్రకటన చేశారు

ఈ స్కీము క్రింద ఆయకట్టుదారులపై నీటితీరువా ధాన్యం లెవీ పన్నులను రద్దు చేయాలని నష్టపోయిన రైతులను ఆదుకొనడానికి దాళ్వా సాగుకు ఏర్పాట్లు చేయాలని కూడా వారు కోరారు

కృష్ణానదిపై గుంటూరు తాలూకాలో వైకుంఠపురముపద 1968 వ సంవత్సరములో వైకుంఠపురం పంపింగుస్కీము నిర్మించారు 90 అశ్వశక్తిగల ఇంజనులు 4 అమర్చారు నీటికొరకు వాక్యూమ్ పైపు కూడా అమర్చబడినది కాలువలనిడివి 8మైళ్ళ మాత్రమే

ఈ సంవత్సరము నైరుతి రుతుపవనములో వర్షములులేక కేవలం పంపింగు స్కీము ద్వారా సప్లయిఅయిన నీటిద్వారానే నాట్లువేసినందున రైతులు పెట్టుబడులు వ్యయప్రయాసలకు గురయినారు

76 అక్టోబరు 1 న ఆయకట్టుభూములను బీటలువారిన పరిస్థితులు, ఏర్పడిన చిరుపొట్ట కృశించిన పరిస్థితిలో, కాలువలో నీరు లేకపోవటం మొదలయిన ఆయకట్టుదారు లెదుర్కొంటున్న క్లిష్టపరిస్థితులను ఇంజనీర్లకు [illegible] మొరపెట్టుకున్నది

వైకుంఠపురంలో పంపింగ్ స్కీము ఆయకట్టు పునర్వ్యవస్థీకరించాలని ఇంజన్లకు [illegible] వాక్యూమ్ పైపు అదనంగా నిల్వ వుంచుకోవాలని, కాలువకు ఆరు బోర్డు ప్లాట్‌ఫారము నిర్మించాలని 8వ మైలులోగల పైపును వెంటనే రిపేరు చేయించాలని, ఇంజన్లవద్ద వరద వరవ వాహకము వలన ఏర్పడిన ఇసుక మేటలను సత్వరమే తొలగించుచుండాలని కూడా వారు తమప్రకటనలో కోరారు

చర్చల పునరుద్ధరణకు సిరియా అంగీకారం

డమాస్కస్ అక్టోబరు 8

లెబనాన్ పాలస్తీనా ప్రతినిధులతో తిరిగి చర్చలు కొనసాగించేందుకు నేడు సిరియా అంగీకరించింది

సిరియా పై మేరకు అరబ్ లీగ్‌కు వర్తమానం పంపినట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చిందని రాయిటర్ కథనం

అరబ్ కార్మిక, సర్వీస్ సంస్థల మహాసభ ఖండన

ట్రిపోలి అక్టోబర్ 8

లెబనాన్ అంతర్యుద్ధంలో సిరియా జోక్యానికి స్వస్తి చెప్పాలని ఈ సంక్షోభ పరిష్కారానికి అరబ్ శిఖరాగ్రసభ జరగాలని అరబ్ కార్మిక, సర్వీస్ సంస్థల మహాసభ పిలుపు యిచ్చింది

సిరియా జోక్యాన్ని మహాసభ తీవ్రంగా ఖండించటంతో మహాసభ నుండి నిరసనగా సిరియా ప్రతినిధివర్గం వాకౌట్ చేసింది సిరియా అధ్యక్షునితో చర్చలు జరిపేందుకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని మహాసభ నిర్ణయించింది

సిరియా అధ్యక్షునితో జరిపిన చర్చల వివరాలను యీ ప్రతినిధివర్గం మహాసభకు తెలుపుతుంది

జార్జిఫెర్నాండెజ్ ప్రభృతులకు బేడీలు

సి బి ఐ సమర్థన

న్యూఢిల్లీ అక్టోబర్ 8

బరోడా డైనమైట్ కేసులో నిందితులైన వీరేన్ జె షా (రాజ్యసభలో సిండికేట్ సభ్యుడు) జార్జి ఫెర్నాండెజ్ (సోషలిస్టు పార్టీ చైర్మన్) మరో 20 మంది తమకు బేడీలు వేయడం చట్టబద్ధంకాదని అర్జీదారులు చేసిన పిటిషనపై ఢిల్లీ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ మహమ్మద్ షమీమ్ తన తీర్పును వాయిదా వేశారు

వివిధ జీవనరంగాలలో తాము ప్రముఖ వ్యక్తులేగాక, రాజకీయ నాయకుల"మని, భారత్‌లోని వివిధ రాజకీయ పార్టీల మద్దతు దారుల"మని విజ్ఞప్తి చేసుకున్నారు

150 నిముషాలపాటు వాద ప్రతివాదాలు విన్న అనంతరం, శ్రీ షమీమ్ తీర్పును అక్టోబరు 12కు వాయిదా వేశారు అక్టోబరు 12 న సి బి ఐ నిందితులకు సరఫరాచేసిన డాక్యుమెంట్లు ప్రతుల స్క్రూటినీ కోర్టు చేపడుతుంది.

అక్టోబరు 4 న నిందితులలో 22 మందికి బేడీలువేసి షమీమ్ ముందు హాజరు పరచారు జార్జిఫెర్నాండెజ్, వీరేన్ జె షా తదితరులకు చెందిన న్యాయవాదులు తమ క్లయింట్లకు బేడీలు వేయడానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేశారు

సి. బి. ఐ సమర్థన

కోర్టులో హాజరు పరిచే సమయంలో కేసులో నిందితులైన జార్జి ఫెర్నాండెజ్, వీరేన్ జెషా మరో 20 మందికి బేడీలు వేయడాన్ని సి బి ఐ నేడు సమర్థించింది

చల్లపల్లి రాజా మృతికి శ్రీ చనుమోలు సంతాపం

విజయవాడ, అక్టోబరు 8

రాష్ట్ర పి డబ్ల్యు డి శాఖమంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు మాజీ మంత్రి చల్లపల్లి రాజా శ్రీ శివరామ కృష్ణప్రసాద్ మృతికి సంతాప సందేశంలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు

అనేక సంవత్సరాలుగా ఆంధ్ర రాజకీయ రంగంలో చురుకుగా వ్యవహరించి కృష్ణాజిల్లాలోను, ఆంధ్రప్రదేశ్ అంతటాను తమ సుహృద్భావంతో అనేక సాంఘిక సేవా కార్యక్రమాలలో దాతృత్వంతో పేరు కీర్తి మేటి దేశభక్తునిగా ప్రజాదరణ పొందిన మహామనీషి శ్రీ శివరామకృష్ణ ప్రసాద్ నేటితో ఇక మనకులేదు

ఇంతటి ఉదాత్త పురుషుణ్ని కోల్పోవటం రాష్ట్రానికి, దేశానికి తీరనినష్టం ఈ విషాదకరమైన స్థితిలో వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని, వారి ఆత్మకు శాంతినివ్వాలని ప్రార్థిస్తున్నానని ఆయన ఆ సందేశంలో పేర్కొన్నారు

పోర్టులూయిలో శ్రీమతిగాంధీ

పోర్టులూయి, అక్టోబర్ 8

మారిషస్ ప్రజల బాంధవ్యం, కృషికి సంఘీభావాన్ని ప్రకటించేందుకు ప్రధాని శ్రీమతి గాంధీ నేడు పోర్టులూయి చేరుకున్నారు

ప్లాసన్స్ విమానాశ్రయంలో శ్రీమతిగాంధీ ప్రసంగిస్తూ, దీర్ఘకాలంగా స్నేహ సంబంధాలు వున్నందున నేటికీ శాంతి సుస్థిరతల కోసం రెండుదేశాలు అవలంబిస్తున్న విధానాలలో కూడా సారూప్యత వున్నందున మారిషస్ ప్రజలపట్ల భారత ప్రజలకు అత్యంత గౌరవం వుందని అన్నారు

శ్రీమతి గాంధి తొలుత తన ప్రసంగాన్ని ఫ్రెంచిలో ప్రారంభించారు మధ్యలో కొంచెంసేపు హిందీలో ప్రసంగించి ఇంగ్లీషులో తన ప్రసంగాన్ని ముగించారు

తమకు ఆప్యాయతతో యిచ్చిన స్వాగతానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రెండు దేశాల మధ్య ప్రస్తుతమున్న సౌహార్ద పూరిత స్నేహ, సహకార సంబంధాలు తన పర్యటనతో ఇంకా పటిష్టవంతం కాగలవన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు

మారిషస్‌లో శ్రీమతి గాంధి పర్యటించటం యిది రెండవసారి 1970 జూన్‌లో మొదటిసారిగా పర్యటించారు

విమానాశ్రయం నుండి శ్రీమతి గాంధి రెడూయిట్‌కు వెళ్ళారు విమానాశ్రయం నుండి రెడూయిట్‌కుగల 40 కిలోమీటర్ల దూరంలోనూ వేలాది మారిషస్ ప్రజలు రోడ్డు కిరువైపులా చేరి శ్రీమతి గాంధీకి స్వాగతం పలికారు

శ్రీమతి గాంధి పర్యటనా కార్యక్రమంలో మారిషస్ ప్రధానితో చర్చలకు సమయం కేటాయించలేదు రేపు యింకా యితర సందర్భాలలోనూ మారిషస్ ప్రధాని రాంగులామ్‌ను కలుసుకున్నపుడు శ్రీమతి గాంధీ సంభాషణలు జరుపగలరని భావింపబడుతుంది

ప్రధాన మంత్రితో వెళ్ళిన సీనియర్ అధికారులు మారిషస్ అధికారులతో ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక సహకారంపై చర్చలు జరుపగలరని భావించబడుతోంది

మారిషస్ ప్రధాని రామ్‌గులామ్ ఆఫ్రికా ఐక్యతా సంస్థ అధ్యక్షులు అయినందున ప్రధాని ఆయనతో జరిపే చర్చలలో దక్షిణాఫ్రికా పరిణామాలను ప్రత్యేకంగా రొడీషియా పరిణామాలను చర్చించగలరని భావించబడుతుంది

హిందూ మహాసముద్రానికి మారిషస్ కీలక ప్రాంతమైనందున హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచే సమస్యను కూడా రెండుదేశాల నాయకులు, అధికారులు చర్చించగలరని భావించబడుతుంది

ప్రత్యేక ఏర్పాట్లు

మారిషస్, టాంజానియా, జాంబియా, సెషెల్స్‌లలో ప్రధాని 10 రోజుల పర్యటనకు సంబంధించిన వార్తల సేకరణకు విదేశ కమ్యూనికేషన్ల సర్వీసు విభాగం ప్రత్యేక ఏర్పాట్లను చేసింది

ప్రధాని వెంట వెళ్ళిన భారతీయ పాత్రికేయుల సౌకర్యార్థం మారిషస్, న్యూఢిల్లీలలోని అంతర్జాతీయ టెలిగ్రామ్ ఆఫీసుల మధ్య ప్రత్యేక టెలిప్రింటర్ చానల్ నెలకొల్పబడింది

లెసోతో రాజుతో బిపిన్‌పాల్‌దాస్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 9

లెసోతో 10 వ స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనేందుకు మాసేరు వెళ్ళిన విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బిపిన్ పాల్‌దాస్ నేడు లెసోతో రాజు మొషాయ్ షాతో చర్చలు జరిపారు.

పరస్పరం ఆసక్తి గల సమస్యలపైనా ప్రత్యేకంగా రొడీషియా దక్షిణాఫ్రికాలలో పరిస్థితిపైనా వారు చర్చలు జరిపారు.

మావో స్మారక భవనం

టోక్యో అక్టోబరు 8

గతనెల 9వ మరణించిన చైర్మన్ మావో సేటుంగ్ గౌరవార్థం ఒక స్మారకభవనాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు నేడు చైనా వెల్లడించింది

“ద్రవ్యోల్బణం తిరిగి ఏర్పడే ప్రమాదం లేదు”

రిజర్వుబ్యాంక్ డిప్యూటీ గవర్నర్ ఆశాభావం

బెంగుళూరు అక్టోబరు 8

దేశంలో తీవ్రమయిన ద్రవ్యోల్బణం తిరిగి ఏర్పడదని రిజర్వు బ్యాంకు భావిస్తున్నదని బ్యాంకు డిప్యూటీ గవర్నరు డాక్టరు కె యస్ కృష్ణస్వామి నేడు యిక్కడ చెప్పారు

గత మార్చినుండి 10 శాతం మేరకు ధరలు పెరిగినప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతం లోగా ఈ పెరుగుదలను అరికట్టి తగ్గించడానికి అవకాశాలున్నాయని ఆయన చెప్పారు

రుణ అవసరాలు, సమస్యలపై వివిధ వాణిజ్య వేత్తలు పారిశ్రామిక వేత్తలు సహకార అధికారులతో చర్చలు జరిపేందుకు రిజర్వు బ్యాంకు ఉన్నత అధికారులతోపాటుగా శ్రీ కృష్ణస్వామి యిక్కడకు వచ్చారు

వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో గణనీయమయిన అభివృద్ధి సాధించినందున దేశ ఆర్థిక పరిస్థితిపై ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

ఆహార ధాన్యాల సరఫరాను పెంపుచేసి ధరల పెరుగుదలను అరికట్టవచ్చని, కొన్ని సందర్భాలలోతగ్గించవచ్చునికూడా ఆయనఅన్నారు

5 లక్షలనుండి 7½ లక్షల టన్నులవరకు ముడి ప్రత్తిదిగుమతి చేసుకొని ప్రత్తి పరిస్థితిని మెరుగుపరచాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు

వచ్చే సీజన్‌లో పంటల పరిస్థితి మెరుగ్గా వున్నందున వ్యవసాయరంగ పరిస్థితికూడా మెరుగవుతుందని వ్యాపారులు చట్టా కార్యక్రమాలకు పాల్పడే అవకాశం లేదన్నారు

పారిశ్రామికరంగంలో అమ్మకాలు, అవసరాల పరిస్థితి మెరుగుపడుతున్నది ఈ సంవత్సరాంతానికి పారిశ్రామిక ఉత్పత్తి 7 నుండి 8 వరకు పెరుగుతుందని భావించబడుతున్నదని ఆయన చెప్పారు

దేశ చెల్లింపుల పరిస్థితికూడా సంతృప్తికరంగా వుంది అంతర్జాతీయ ద్రవ్యనిధికి 28 కోట్ల డాలర్ల రుణాన్ని చెల్లించింది ఇతర ద్వైపాక్షిక వాగ్దానాలను కూడా నెరవేర్చటం జరిగింది

కాఫీ ఉత్పత్తి పెంపుకై కాఫీ బోర్డు నిర్ణయం

బెంగుళూరు అక్టోబరు 8

ఎక్కువ విస్తీర్ణంలో కాఫీ తోటలు పెంచడం ద్వారా కాఫీ ఉత్పత్తిని పెంచేందుకు పది సంవత్సరాల పథకాన్ని కాఫీ బోర్డు రూపొందిస్తుంది

అప్లైడ్ ఎకనామిక్స్ ఇండియన్ కౌన్సిల్‌తో సంప్రదించిన అనంతరం కాఫీ ఉత్పత్తికి సంబంధించిన తుది నివేదిక తయారు చేస్తామని బోర్డు చైర్మన్ శ్రీ ఎం వెంకట్రామన్ నేడిక్కడ పత్రికల వారికి తెలియజేశారు

ఈ పథకం క్రింద 2 లక్షల ఎకరాల్లో కాఫీ గింజలను ఎగుమతి కొరకు పండించాలని నిర్ణయించారు

చిన్నకమతాలను ఒకటిగా కలిపి పండించే విధానం చేపడతారు దేశంలోని వివిధ ప్రాంతాల్లో అదనంగా 2½ లక్షల ఎకరాల్లో కాఫీ గింజలను పండించడానికి వీలవుతుంది

ఈ కార్యక్రమంవల్ల ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ పనులు లభ్యమయ్యే అవకాశం ఏర్పడుతుందని శ్రీ వెంకట్రామన్ అన్నారు

ఇతర దేశాలకు ఎగుమతులు బాగా పెరిగాయని, త్వరలో రు 100 కోట్ల విలువ గల ఎగుమతులు జరగవచ్చునని చెప్పారు. ప్రస్తుతం భారతదేశం 55 వేల టన్నుల కాఫీని ఎగుమతి చేస్తోంది

కాఫీబోర్డు చైర్మన్ శ్రీ వెంకట్రామన్ అంతర్జాతీయ కాఫీకౌన్సిల్ రెండవ వైస్‌చైర్మన్‌గా ఇటీవల లండన్‌లో జరిగినసమావేశంలోఎన్నికయ్యారు,

టాంజానియా ప్రతినిధి మొదటవైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు

కాఫీ ధర తగ్గింపు

బెంగుళూరు, అక్టోబరు 8

డిపోలలో విక్రయించే కాఫీ పొడి ఖరీదు రకాలనుబట్టి కిలో ఒకటికి రు 1 10 నుండి రు 1 80 వరకు కాఫీ బోర్డు తగ్గించింది

కాఫీ వినియోగదారులప్రయోజనాలకొరకు పెరిగే ధరలను అదుపులో వుంచడానికి పై చర్యను తీసుకున్నట్లు బోర్డు చైర్మన్ శ్రీ యం వెంకట్రామన్ నేడిక్కడ పత్రికల వారికి తెలిపారు

ప్రస్తుతం తగ్గింపు ధరకు, కిలో రు 11-60 కి సరఫరాచేసే విధానాన్ని కొనసాగిస్తారు.

నేరుగా కాఫీ బోర్డునుండి తెప్పించుకొని చిల్లరగా విక్రయించే డీలర్లకు కూడా గత నెల కంటె తక్కువ ఖరీదులో సరఫరా చెయ్యబడుతుందని చెప్పారు

అఖిలభారత ఐక్య కాఫీ డీలర్ల అసోసియేషనకూడా కాఫీధర తగ్గించినందుకు వ్యక్తపరిచింది

జాతీయోద్యమంలో ప్రముఖపాత్ర నిర్వర్తించినతెలుగుసినిమాపరిశ్రమ

ఢిల్లీలో నాగయ్య చలన చిత్రోత్సవం సందర్భంగా పలువురి ప్రశంసలు

న్యూఢిల్లీ అక్టోబరు 8

1938 43 సంవత్సరాల కాలంలో వలస పాలకులు, కాంగ్రెసుపార్టీ మధ్య సంఘర్షణ తీవ్రస్థాయికి చేరినప్పుడు 'వందేమాతరం' లాంటి చలనచిత్రాలద్వారా స్వదేశీ ఉద్యమాన్ని ప్రచారం చేయడంలో ప్రాధాన్యత వహించిన తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఆ పరిశ్రమలో భాగస్వాములైన వారికి దేశం ఎక్కువగా ఋణపడి వుంది

న్యూఢిల్లీలోని తెలుగు ఫిల్మ్ సొసైటీ నాగయ్య చలన చిత్రోత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా యువతరం ప్రయోజనార్థం పై విషయాలతో నిండివున్న పాత చిత్రాలను ప్రదర్శించారు

నేడు ముగింపు పర్వదినం సందర్భంగా వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ బి కె నాయుడు మాట్లాడుతూ, అలాంటి చిత్రాలను నిర్మించడంలో అనేక కష్టాలను భరించిన వాహినీ పిక్చర్సువారు, గూడవల్లి రామబ్రహ్మం, సి పుల్లయ్య, బి యన్ రెడ్డి లాంటి నిర్మాతలు, డైరెక్టర్లకు జేజేలు పలికారు

కీ॥ శే॥ చిత్తూరు నాగయ్య గొప్ప సంగీత విద్వాంసుడు దర్శకుడు, నటుడని ఆయన పేర్కొన్నారు

సమాన వేతన చట్టం

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు

న్యూఢిల్లీ అక్టోబర్ 8

భూమి జలరవాణాలలో పనిచేసే వారికి నేటి నుండి సమానవేతన చట్టాన్ని వర్తింపచేస్తూ కేంద్రప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది

ప్రైవేట్ కంపెనీలు నిర్వహించే రైల్వే రవాణా, ట్రామ్‌వే ప్రయాణ సర్వీసులు, ఇతర మోటారు వాహనాల రవాణా సర్వీసు ఎద్దుబండ్లు టాంగా ఎక్కా తదితరాలపై వస్తు రవాణా, పైప్‌లైన్ రవాణా, నీటిపై రవాణా సంస్థలలో పనిచేసే వారికి ఈ చట్టం వర్తిస్తుంది

బాతుల వ్యాధులకు ఉచిత వైద్యం

వీరవాసరం అక్టోబరు 7

ఆంధ్ర రాష్ట్ర గుడ్లు ఉత్పత్తి-ఎగుమతిదార సంఘాధ్యక్షులు శ్రీ అదిరెడ్డి అప్పారావు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు

ఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు లక్ష బాతులు చనిపోయినవి స్థానిక డాక్టర్లు జబ్బు యేమిటో వెంటనే కనిపెట్టలేక పోయారు ఈ విధముగా బాతులు చనిపోవటం వలన పరిశ్రమదారులకు సుమారు 20 లక్షల రూపాయల వరకు నష్టం సంభవించినది

ఈ నష్టాల గురించి బాతులకు రోగ నిరోధక ఔషధాలు సప్లయి చేయవలసినదిగా ముఖ్యమంత్రికి పశుసంవర్ధక శాఖాధికారులకు విన్నవించుకోవడమైనది డిప్యూటి డైరెక్టరు (పౌల్ట్రీ) శ్రీ పి బాపిరెడ్డి యీ విషయంలో చాలా శ్రద్ధ తీసుకొని కృషి చేశారు ఎంతో పరిశోధన చేసి, వ్యాధి నిరోధక యింజెక్షన్లు తయారు చేయుంచటం జరిగినది అన్ని జిల్లా కేంద్రాలకు యీ మందులు పంపియున్నారు

కాబట్టి బాతుల సొంతదారులు వెంటనే జిల్లా పశు సంవర్ధక శాఖాధికారులకు తెలియ పర్చుకుంటే వారు ఉచితంగా బాతులకు వ్యాధినిరోధక యింజెక్షను యిచ్చే ఏర్పాట్లు చేస్తారు

బాతులు చనిపోయిన, నష్టపోయిన ఆసామీలకు ఋణ సదుపాయాలుకూడా ప్రభుత్వం కలుగజేస్తున్నది వివరాలు కావలసినవారు నాకు తెలియపరిస్తే దరఖాస్తు ఫారములు పంపిస్తాను

సి.ఐ.ఏ.చే విమాన కార్పొరేషన్ పేరు దుర్వినియోగం

వాషింగ్టన్ అక్టోబరు 8

కాంగో ఆగ్నేయాసియా దేశాలలో హత్యలతోసహా అనేక రహస్య కార్యకలాపాలను కొనసాగించేందుకుగాను తనపేరును సి ఐ ఎ ఒక ముసుగుగా వాడుకుందని అమెరికా విమాన కార్పొరేషన్ జనరల్ ఎయిర్‌క్రాఫ్టు నేడు ఆరోపించింది

నేడు ప్రారంభించిన కోర్టు దావాలో సి ఐ ఏ వల్ల 2 కోట్ల 50 లక్షల డాలర్ల నష్టపోవటం జరిగిందని, అంతేగాక కార్పొరేషన్ ప్రతిష్ఠ గంగలో కలిసిందని జనరల్ ఎయిర్‌క్రాఫ్టు వాదించింది.

60 వ దశకంలో, పెద్ద సంఖ్యలో విమానాల అమ్మకాలకు సంబంధించి అప్పటి కటంగా (విడిపోయిన కాంగో ప్రాంతం) నాయకుడు మోసే షోంబెతో ఈ కార్పొరేషన్ ఒప్పందాలు కుదుర్చుకునే దశలో వుందని అదే సమయంలో, ఈ ప్రాంతంలో సి ఐ ఎ తన నికృష్ట కార్యకలాపాలను ప్రారంభించిందని కోర్టుకు సమర్పించిన 22 పేజీల నివేదికలో అది పేర్కొంది

ఈ సందర్భంగా జనరల్ ఎయిర్‌క్రాఫ్టు ప్రత్యామ్నాయ సంస్థ అయిన హీలియో ఎయిర్ క్రాఫ్టునుండి తస్కరించిన విమానాలను వినియోగించి అక్రమ, అనైతిక చర్యలకు పాల్పడిందని ఫలితంగా ప్రభుత్వాధికారుల మరణానికి అప్పటి ప్రభుత్వం పడిపోవడానికి దారితీసినట్లు అది వెల్లడించింది

చివరకు, సి ఐ ఏ ఏజెంట్లను, న్యాయబద్ధంగా వ్యవహరిస్తున్న జనరల్ ఎయిర్‌క్రాఫ్టు ప్రతినిధులను అక్కడినుండి కాంగో అధికారులు బహిష్కరించారని అది తెలిపింది

ఈనెల 12న రాష్ట్ర మంత్రిమండలి సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 8

ఈనెల 12న రాష్ట్ర మంత్రి మండలి ప్రధాన సచివాలయం కౌన్సిల్ హాలులో ఉదయం 11 గంటలకు సమావేశం అవుతుంది

అక్టోబరు 21న రొడీషియాపై జెనీవా సమావేశం

లండన్, అక్టోబరు 8

రొడీషియా సమస్యపై యీనెల 21న జెనీవాలో సమావేశం ప్రారంభమవుతుందని విదేశాంగ శాఖ కార్యదర్శి ఆంటోనీక్రాస్ లాండ్ నేడిక్కడ ప్రకటించారు

గనులలో భద్రతా చర్యలపై నిపుణుల సమావేశం

కేంద్ర కార్మికమంత్రి వెల్లడి

ధన్‌బాద్, అక్టోబరు 8

గనులలో భద్రతకు సంబంధించి తక్షణమే తీసుకోవలసిన చర్యలను రూపొందించేందుకు నవంబరు 14, 15 తేదీలలో గనుల పరిశ్రమ అధిపతులు, వివిధ సంస్థలలో భద్రతా పరిశోధనలకు సంబంధించి నిపుణుల సమావేశం ఇక్కడ జరుగుతుంది

కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె వి రఘునాథరెడ్డి నేడిక్కడ పై విషయాన్ని ప్రకటించారు సుదాంధి గనులను సందర్శించి న్యూఢిల్లీకి బయలుదేరి వెళుతూ ఆయన పత్రికల వారికి పై విషయం చెప్పారు

కార్మిక సంక్షేమ నిధికి నిర్బంధ విరాళాలు

బెంగుళూరు అక్టోబరు 8

కార్మిక సంక్షేమ నిధికి యజమానులు ఉద్యోగులు రాష్ట్రప్రభుత్వం నిర్బంధంగా విరాళాలు యివ్వాలని ఆదేశిస్తూ కర్నాటక గవర్నరు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఒక ఆర్డినెన్సు జారీ చేశారు

ఆర్డినెన్సు మేరకు ప్రతిఉద్యోగి, రాష్ట్ర ప్రభుత్వమూ ఏడాదికి ఒక రూపాయి, ప్రతి యజమాని రెండు రూపాయలు కార్మిక సంక్షేమ నిధికి చెల్లించాల్సి వుంటుంది

ఇంతవరకూ కార్మిక సంక్షేమ నిధికి ఐచ్ఛికంగా నిధులు చెల్లించడం జరిగింది ఈ ఆర్డినెన్సు వెంటనే అమలులోకి వస్తుంది

క్రీడారంగం

ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

అక్టోబరు 29 నుండి హైదరాబాదులో

హైదరాబాదు, అక్టోబరు 8

ఈనెల 29 నుండి ఇక్కడ ప్రారంభం కానున్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రస్తుతఛాంపియన్‌లైన ఇండొనేషియాజట్టుకి గట్టి పోటీదారులైన చైనాజట్లు పాల్గొననున్నాయి

ఇండొనేషియానుండి 20 మందిసభ్యులుగల జట్టు రానున్నది ఇండొనేషియా చైనాలనుండిమహిళాజట్లు కూడారానున్నాయి

జపాన్ తదితర దేశాలు ఈ పోటీలలో పాల్గొననున్నాయి

అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ పోటీకి భారతజట్టు

అక్టోబరు రెండవవారంలో పాకిస్తాన్‌లో జరుగనున్న క్వాయిద్ ఇ ఆజమ్ అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలలోపాల్గొనేందుకు భారత బాస్కెట్‌బాల్ ఫెడరేషన్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

క్వాయిద్ ఇ ఆజమ్ మహమ్మద్ అలీ జిన్నా శతజయంతోత్సవాల సందర్భంగా యీ పోటీలను పాకిస్తాన్ నిర్వహిస్తున్నది

చైనా, కువాయిత్, సౌదీ అరేబియా, భారత్‌లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి మలేషియా ఈజిప్టు, ఇరాక్, బెహరిన్, శ్రీలంకలుకూడా ఈ పోటీలలో పాల్గొంటాయని భావింపబడుతోంది

---

9 ఏళ్ల బాలిక హత్య

హైదరాబాదు అక్టోబరు 8

తొమ్మిది సంవత్సరాల బాలికను మానభంగంచేసి హత్య చేసిన ఉదంతం ఒకటి ఇక్కడ పోలీసు వర్గాలద్వారా తెలియ వచ్చింది

నిజామాబాద్ జిల్లా, రసంపల్లి గ్రామంలో గంగమ్మ అనే తొమ్మిది సంవత్సరాల బాలికను గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఎర్రోల పెంటయ్య అనే 20 సంవత్సరాల యువకుడు మానభంగంచేసి హత్య చేసినట్లు పోలీసు అధికార ప్రకటన తెలియచేసింది

గంగమ్మ ధరించిన దాదాపు 500 రూపాయల విలువగల బంగారు వెండినగలు మానభంగం చేసిన వ్యక్తి దోచుకుపోయినట్లు తెలిపారు

తొమ్మిది సంవత్సరాల గంగమ్మ వివాహిత (ఏ. వి.)

విజయవాడలో పోలియో నివారణ కేంద్రం ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 8

విజయవాడ లయన్స్ క్లబ్ పోలియో నివారణ కేంద్రాన్ని పాతబస్తీలోని తెంప్రోలురాజా హైస్కూలులో నేటి సాయంత్రం ప్రారంభించింది

ప్రఖ్యాత హోమియో వైద్యులు డాక్టర్ కాళ్ళూరి శివరామకృష్ణయ్యగారు కేంద్రానికి వచ్చే రోగులకు చికిత్స చేస్తారు నేటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎ వి ఎస్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరయ్యారు హోమియో ఆయుర్వేద వైద్యాలను కించపరచకూడదని ఆయన కోరారు

డాక్టర్ శివరామకృష్ణయ్యను ఈ సందర్భంగా శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు సన్మానించారు.

ప్రారంభోత్సవ సభకు క్లబ్ అధ్యక్షుడు శ్రీ యస్ శ్రీహరిరావు అధ్యక్షత వహించారు

శాసన సభ్యుడు శ్రీ టి రామారావు క్లబ్ కార్యదర్శి శ్రీ యస్ వి. యస్ పి ఆనంద్ వేదిక నలంకరించారు.

ప్రతినెల ఒకటవ, మూడవ శనివారాలలో సాయంత్రం గం 5-30 నుండి యీ కేంద్రం నిర్వహించబడుతుంది (వి.వి)

ధరల స్థిరీకరణకు చర్యలు

తమిళనాడు గవర్నర్ సలహాదారు వివరణ

కడలూరు అక్టోబర్ 8

వినియోగదార్ల ప్రయోజనాలను ప్రభుత్వం ఎల్లవేళలా పరిరక్షిస్తుందని తమిళనాడు గవర్నర్ సలహాదారు శ్రీ ఆర్ వి సుబ్రహ్మణ్యం మొన్న ఇక్కడ తెలియజేశారు

దక్షిణ ఆర్కాట్ జిల్లాలలో రెండు రోజుల పాటు పర్యటించిన అనంతరం కడలూరుకు సమీపంలోని వృద్ధాచలంవద్ద పత్రికాగోష్ఠిలో ఆయన ప్రసంగించారు దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటు చేసినందువల్ల కొన్ని ప్రాంతాలలో ధరలు పెరగడం తగ్గడం వుంటుందని పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందని చెప్పారు

ధరల పరిస్థితిని సమీక్షించే సమయంలో వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ధరల స్థిరీకరణ కొరకు నిల్వలను విడుదల చేస్తామని ఆయన అన్నారు

ప్రస్తుతం ప్రభుత్వం వద్ద 5 లక్షల టన్నుల బియ్యం నిల్వలు వున్నాయి

దక్షిణ ఆహార మండలం ఏర్పడిన వెంటనే ఆంధ్రప్రదేశ్ నుండి న్యాయమయిన ధరకు ఉప్పుడు బియ్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు ఎక్కడ అవసరమనుకుంటే అక్కడ ఉత్పత్తిదారులనుండి నిల్వలను కొనుగోలు చేస్తామని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు

నూనె ధరను అదుపులో వుంచడానికి చట్టబద్ధమయిన నిర్బంధాన్ని విధించడం జరుగుతుందని చెప్పారు

కిసింగర్‌తో శ్రీ చావన్ భేటీ

న్యూయార్క్, అక్టోబర్ 8

భారతవిదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వై బి చావన్ నేటి ఉదయం అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్‌ను కలుసుకుని చర్చించారు

రాష్ట్రంలో 7 నూతన చర్మ శుద్ధి యూనిట్లు

విశాఖపట్నం, అక్టోబరు 8

వచ్చే 5 సంవత్సరాలలో తోళ్ళ ఎగుమతులను సంవత్సరానికి ప్రస్తుత స్థాయి 200 కోట్ల రూపాయలనుండి వెయ్యి కోట్ల రూపాయలకు పెంపు చేయటానికి తలపెట్టిన కేంద్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 7 నూతన చర్మ శుద్ధి యూనిట్లు నెలకొల్పబడతాయి

రాష్ట్ర ఎగుమతుల శాఖ డైరెక్టరు శ్రీ కె [illegible] రెడ్డి నేడిక్కడ పై విషయం తెలియ చేశారు భారత తోళ్ళ ఎగుమతులు పెంపు చేయటానికి మంచి అవకాశాలు ఉన్నవని ఆయన చెప్పారు

చిత్తూరు విశాఖపట్నం పటాన్‌చేరు, ఏలూరు మరో మూడు ప్రాంతాలలో ఈ యూనిట్లు నెలకొల్పబడతాయని ఆయన తెలిపారు

ప్రకటన

నా వద్ద రాలకు కొంత ఆస్తిని చెంద చేస్తూ లేటు కాజమూరు సత్యవతమ్మగారు వ్రాయించి ఇచ్చిన రిజిస్టరు విల్లు ఒరిజినల్ ది 6 10 1976 తేదీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో మరచిపోయి విజయవాడ స్టేషన్‌లో దిగినాను. సదరు విల్లు దొరికినవారు దయవుంచి ఈ క్రింది అడ్రసుకు తెలిపిన నేను వచ్చి తీసుకొనిపోగలను

వాసిరెడ్డి శ్రీపతిరావు,
పర్చూరు - పెదపాలెం (p o)
తెనాలి తాలూకా

పోస్టలు కోర్సులు -
ప్రయివేటుగా పాసవండి

8 వ తరగతి చదివిన వారు లేదా S. S. C. ఫెయిలయినవారు '77 P.U.C. (హైయ్యర్ సెకండరీ)కి అర్హులు SSC పాసయిన వారు B A B Com B, S C (3 సం॥ 2 సం॥ 1 సం॥లో పూర్తి చేయు 3 సం॥ డిగ్రీ కోర్సు)లకు అర్హులు

డిగ్రీ పాసయినవారు B Ed, B G L, M A M Com M S C (Maths) (ప్రివియస్ లేదా డైరెక్టు ఫైనలు)కు అర్హులు కోర్సులన్నియు ప్రభుత్వము వారిచే గుర్తింపబడినవి ప్రాస్పెక్టసు కొరకు రు 3/- M O చేయండి ఉషా ఈవినింగ్ కాలేజి వేమూరి వారి వీధి సూర్యారావుపేట, విజయవాడ-520002 హెడ్డాఫీసు

తాంబరం, మద్రాసు 45

మా ఇతర బ్రాంచీలు: ఐకారాం హైదరాబాదు 48

టాటా సిల్కుఫారం, బెంగళూరు 28

విజయవాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఆర్ సి ఇ 4 31996/76 ది 7-10 76

ఈ క్రింద సుదహరించిన పనులకు కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరుచే సీలువేసిన టెండర్లు కోరబడు చున్నవి టెండర్లు 27 10 1976 సాయంత్రం 3 గంటల వరకు తీసుకోబడును, అదే రోజు మునిసిపల్ కార్యాలయంలో కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు టెండర్లను తెరుస్తారు ఎలాంటి కారణాలు తెలియజేయకుండానే ఏ ఒక్క టెండరునుగాని లేదా మొత్తం టెండర్లను అంగీకరించడం లేదా తిరస్కరించే అధికారం కౌన్సిల్ కాంట్రాక్టు కమిటీకి వుంది ప్రతిపనికిఎదురుగా పేర్కొనబడిన విధంగా టెండరు ఫారాల ఖరీదును మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి 26 10 76 సాయంత్రం 3 గంటలలోగా టెండరు ఫారాలను పొందవచ్చును మునిసిపల్ ఇంజనీర్ కార్యాలయం పనిచేసే ఏరోజు అయినా పనిగంటలలో కాంట్రాక్టు డాక్యుమెంట్లను పరిశీలించే అవకాశం ఉంది

నెం.	పనిపేరు	[illegible]	[illegible]	[illegible]	[illegible]
		రు	రు.	రు.	రు.
1.	బందరు లాకులనుండి ఫైర్ స్టేషన్ వరకు గోపాల కిష్టయ్య వీధికి బి టి సర్ ఫేస్ వేయుట (E4 31996/76)	44 800	1,220	1/120	25
2	ఏలూరు రోడ్డువైపున కోవెలమూడివారి వీధికి సీతారాంపురంలోని డబ్ల్యు బి ఎం రోడ్ నుండి కాలాబిసింగ్ రోడ్ వరకు బి టి సర్ ఫేస్ వేయుట E 4-31998/76	49 850	1,246	1 246	25
3	సూర్యారావుపేటలోని ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ డిప్యూటి డైరెక్టర్ కార్యాలయం ఎదుట రోడ్డుకు బి టి. సర్ ఫేస డ్రెసింగ్ చేయుట E 4 31999/76	48 650	1 216	1 216	25
4	సూర్యారావుపేటలోని విజయ స్పిన్నింగ్ మిల్స్ ఆఫీసు ఎదుట ప్రగతి నికేతన్ స్కూలునుండి బి. టి. సర్ ఫేస్ వేయుట E 4-3 000/76	49 750	1 241	1 241	25
5	సూర్యారావుపేటలోని దుర్గయ్య వీధికి బి టి సర్ ఫేస్ వేయుట E 4 31997/76	27 650	691	691	20
6	కేదారేశ్వరరావు పేటలోని బాక్ నెం-1 పంపింగ్ స్టేషన్ ముందు రోడ్డుకు మెటల్ వేయుట E 4 15518/76	23 000	575	575	20
7	అస్పేటలో మెటర్నరీ ఆస్పత్రి తూర్పు దిశన బందరు రోడునుండి రోడ్డుకు బి టి సర్ ఫేస్ వేయుట E 4 25517/76	14 050	352	351	10
8	హనుమాన్ పేటలోని మచ్చావారి వీధి మెటలింగ్ E 4 300/76	6 200	155	155	5
9	కృష్ణలంకలోని ఎ పి ఎస్ ఆర్ ఎం హైస్కూలు ఆవరణకు బార్బ్‌డ్ వైర్ ఫెన్సింగ్ వేయుట E 4 34944/76	43 220	1081	1080	25
10	భీమనవారిపేట నమ్ ఏరియా లో ఒక్కొక్క సెట్‌కు 12 సీట్లుగల 9 సెట్ల పబ్లిక్ లెట్రినను మరియు సంపు హౌసు కం లాక్ మెన్ షెడ్ నిర్మించుట	2 41 100	6028	6027	50
11	14 అంగుళాల సి ఐ డి/ఎఫ్ స్లూయిస్ వాల్వుల సప్లయి డెలివరి E 5 21814/76	—	152	151	5
12	అమ్మోనియా ప్రింటింగ్ మెషిన్ సప్లయి డెలివరి E 7 29478/75	—	113	112	5

మునిసిపల్ ఆఫీసు
విజయవాడ
తేదీ 7-10-976

(సం) ఎ వి ఎస్ రెడ్డి
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్
విజయవాడ మునిసిపాలిటి విజయవాడ

సినిమా

పసుపుతాడు

బాలాజీ "సినీ ఎంటర్ ప్రైజెస్ వారి పసుపుతాడు అతిత్వరలో సెట్‌కు వెళుతుంది; ప్రసిద్ధ నవలా రచయిత్రి ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి కథను టి నరసింహారావు పసుపుతాడుగా నిర్మిస్తున్నారు అల్లు రామలింగయ్య సహాయకుడిగాను, పరిశ్రమలో అందరి మెప్పులు పొందినగోపేటి హరిహరి భాస్కరరావు విశ్వ హాణలో సముఖ వర్తమాన తారాగణంలో ప్రసిద్ధ దర్శకుడి దర్శకత్వంతో సంగీత విశారద రామపుల సంగీత సారథ్యంలో అతిత్వరలో ప్రారంభించనున్నారు నిర్మాత టి నరసింహారావు



పదిపదులు వయసు నిండినా దాంపత్య మధురిమ మనసు వీడని 'పడుచు జంట' అల్లు, నిర్మల- "సుప్రభాతం"

చిత్ర సమీక్ష -

సుప్రభాతం

దాంపత్య జీవితం కేవలం ఊహా అద్భుత బేరీజు వేసుకొని భార్యాభర్తలు పంచుకొనేదో వయసున్నంతకాలం పక్కలో పడిపొర్లాడి తర్వాత తెంచుకొనేదో కాదు ప్రక్క ప్రక్కనే వుంటూ స్వేచ్ఛగా చెలిమితో బాధ్యతలను అర్థం చేసుకొని స్నేహంతో పెనవేసుకుపోయి, పరస్పరం వదిలిపోయి ఆటుపోటును తట్టుకొని నిలబడేది సుఖశాంతులను నిలుపుకొనేది

ఈ అర్థాన్ని ప్రతిబింబించే సరికొత్త ప్రయత్నంతో, శ్రీ కె ఎస్ ప్రకాశరావు మ అభిరుచికి కళాత్మక దృష్టికి అనువుగా తీర్చిదిద్దిన చక్కని కుటుంబ కథా చిత్రం మోడరన్ ప్రొడక్షన్స్ సుప్రభాతం''

అసలు జీవితమంటే ఏమిటో తెలియక, తెలిసినా ఉన్న పరిస్థితులను తెచ్చి పెట్టుకున్న సంప్రదాయాలను ఎదిరించలేక ఈ దాంపత్య జీవితానికి ఎడబాటై నగుబాటై జాలి జీవితాన్ని వక్రమార్గం పట్టించే కెరటాల్లాంటి చిన్నచిన్న పొరపాట్లను తట్టి దాంపత్య జీవిత ప్రవాహం ఎటుసాగాలో చూపేందుకు నాలుగు జంటలను ఎందుకొని చెప్ప దల్చుకున్న విషయానికి నాయికానాయకుల జంటను కేంద్ర బిందువుగా చేసుకొని వినిమ టెక్‌గానైనా కథనాన్ని నడిపి వాస్తవ జీవిత చిత్రణను మెరుగువగా తెరకెక్కించి సుప్రభాతం పరికించిన శ్రీ ప్రకాశరావు అభినందనీయులే

తలనెరసినా, వయసుడిగినా దాంపత్య జీవిత మధురిమ మనసులను వీడక, చిలకా గోరింకల్లా కిలకిలలాడే పదిపదుల వయసు నిండిన "పడుచుజంట లోగిలి అది - అర్థగొలిగి కౌగిలిలో - వయసున్నంతవరకు మానసపడిన మేరకు కౌగిళ్ళకోసం ఎదురు చూసే భర్త మాటకు కరిగిపోయే భార్య ఓ నాలుగు జంట వయసులోనే భర్త పోయిన మనసే ఉడికిపోయి కన్నబిడ్డ కోడలు దాంపత్య సుఖాన్ని కూడా చూసి ఓర్వలేని తల్లివల్ల పరదాల పరదాల కోసం తపించే పచ్చిజంట - ఇక పోతే ప్రేమలేఖలతో కథ నడిచి మండిన ఒక్క పరువాల పరువపు పాటలు, ఆటలతో ఒళ్ళు బడి సిరిసంపదలకు వలం కొట్టి చదువు సంస్కారానికి దోహదం అని పెళ్ళైనా మలెపువ్వే - చింతచిగురు లా జీవితంలో తీపి, పులుపులకు తికమక పడిన నాయక నాయికల జంట - ఈ కథకు ముఖ్య ఎక్కడ?

పచ్చిజంట పరదాల పరదాలో జాలినే ఎగతాళి చేసుకోవలసి వచ్చింది నాలుగు జంట ఎదుటివారి తమవు, సంస్కారం, వెనకున్న జీత గమనాన్ని (సైక్యలో మునిగిపోయిన కథానాయకుని బాధ్యత బరువును ఎక్కువ సమయం భర్తతోగడప లేని కథానాయకి ఆశల ఆకాంక్షను) అర్థం చేసుకోలేకపోగా పెడార్థం తీసుకొని కథానాయ నె కవ్వించబోయి విలంతెలుము కొని సిగ్గుతో కుంచించుకు పోయింది ఇక పీ కన్నుల పీలాకాశంలో కోటి తారకలు వెలుగుతూ వుంటే నిలబడి చూసే ఆ ప్రియుడ నన్ను కథానాయకుడు ఆ కళ్ళ ఆ నవ్వులే కరువయ్యాయని వ్యథపడతాడు

ఆ వ్యథ కథానాయకను కలచి వేస్తుంది కానీ ఆ జంట అనుభవించిన ఆవేకు అబద్ధానికి పండిన జంట ఆలంబనై జీవిత పరమార్థాన్ని సూచిస్తారు

పాత్రల రూపకల్పనలో, విషయం చెప్పటంలో కేవలం వినోదమే కాక స్వంత జ్ఞానం ప్రబోధం దృష్టిలో పెట్టుకోవడం కథనంలో ఫార్ములా తొడుగులు, అనవసరమైన ఆకర్షణలు లేకుండా కళాత్మక దృష్టి, అందమైన చిత్రీకరణ కె ఎస్ ప్రకాశరావు నిర్వహించిన అంశాల్లో ద్యోతకమవుతుంది కథా నాయిక కన్ను సాదుచుకోవడం ఎంత కలచివేస్తుందో అది కేవలం కలలాగే కరిగిపోవటం అంత అనందానుభూతి కలిగించేలా చూపటం పై దర్శకుని బలమైన ముద్ర నిలుస్తుంది

అల్లు రామలింగయ్య నిర్మల పెద్ద జంట పెద్ద జంటే భావాన్ని మాటల్లో కాకుండా హావభావాల్లో అభివ్యక్తీకరించాల్సిన బరువైన నాయిక నాయకుల పాత్రలలో దర్శకుని భావాలకు కృష్ణంరాజు, వాణిశ్రీ, విలువ పెంచారు.

ఇంకో సత్యనారాయణ జయంతి నాలుగు జంటగా, రమాప్రభ రాజబాబు పసవెడని హాస్యాల పని జంటగా, రావు గోపాలరావు పుష్పకుమారి కన్నబిడ్డ వ్యక్తిత్వాన్ని గౌరవించే మరో జంటగా మరో సరికొత్త తరహా విధవరాలు పాత్రలో గిరిజ నటించారు

జీవితసుధ లొలికే ఆత్రేయ మాటలు, 'మన' పరిశ్రమతో మరులుగొలిపే పెండ్యాల సంగీతం యీ చిత్రంలో దర్శకుని అభిరుచికి మరో విలువగా నిలుస్తాయి

ఇన్నిటితోపాటు కెమేరా పనితనంలోనూ కొత్తదనం కనిపించి అటిగి మెటికున్న శ్రీ ప్రకాశరావు భావాలకు ప్రతిరూపంగా నిలిచిన యీ చిత్రాన్ని శ్రీ కె కృష్ణమోహన్ రావు నిర్మించగా ఆంధ్రలో విజయవారు విడుదల చేశారు.

— వీరా

ఐదుగురు సుందరాంగులతో బాలచందర్ 'శృంగారలీల'!

నవయవ్వనంతో మిసమిసలాడే ఐదుగురు అందాల నాయికలతో శృంగార వింగాధాలను అడుగడుగునా వెదజల్లుతూ శ్రీ కె బాలచందర్ దర్శకత్వంలో జయశ్రీ చిత్రా వారు నిర్మిస్తున్న తాజా చిత్రం శృంగారలీల ''

మోహావేశంతో వరవడులై కామావేశంలో కాలుజారి చివరకు చింతించిన ఐదుగురు అందాల కన్యల కథ యిది. సమాజంలో పెరిగిపోతున్న ఆ కమ పణయకాండత్యాలు అందుకు దారితీస్తున్న విషమ పరిస్థితులు వాటి పర్యవసానాలు శృంగారలీల కథాంశాలు లక్ష్మి జయసుధ రాజసులోచన ఎ ఆర్ వరలక్ష్మి జయభారతి జెమిని గణేష్ కమలాహాసన్ ప్రభృతులు నటించిన యీ చిత్రం జయశ్రీ చిత్రవారి తొలి చిత్రం నిర్మాత శ్రీ యం యస్ నారాయణరావు



రెండే రెండు తెలుగు చిత్రాలతో తెలుగు వారికి - అతి సన్నిహితుడైన శ్రీ కె బాలచందర్ దర్శకత్వంలో తయారైన మరో కమణీపూవ - 'శృంగారలీల శృంగారాన్ని ముగ్ధమనోహరంగా చిత్రీకరించింది, ప్రేక్షకులను తన్మయము చేయటం శ్రీ బాలచందర్‌కు వెన్నతో పెట్టినవిద్య - ఆ వరవడిలో తయారయిన చిత్రం శృంగారలీల ఆంధ్రప్రదేశ్ అంతటా అక్టోబరు విడుదల

రేడియో

సోమవారం - అక్టోబరు 11
శక 1898 ,,, అశ్వయుజ 19

హైదరాబాద్ (ఎ)

ప్రసారం I

6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని. 6 40 సుభాషితాలు 6.45 పొలం పనులు: 6 55 వ్యాఖ్య 7 15 చైతన్య రథం: 7 30 చిత్రసీమ 8 15 హైదరాబాదు జిల్లా సమాచారాలు 8 30 ఐ చెల్లాయి: వీణ అటూరి వెంకటేశ్వరరావు: మృదంగం, 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము II

11 45 ఉన్నత పాఠశాలలకు, 12.05 ప్రాథమిక పాఠశాలలకు 12.20 హిందీ పాఠం: 12 40 కార్మికుల కార్యక్రమం; 1 00 చిత్రసీమ 1 20 పాడి-పంట: 1.30 ఖున్ ప్రభావతి గానం 2.10 ఉన్నత పాఠశాలలకు, 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము - III

5 30 సంస్కృత పరిచయం: 5.45 ఐ చెల్లాయి. వీణ: 0.00 స్థానిక ప్రకటనలు: 6 35 బాల విహార్, 6 55 మాటా-మంచి: 7.15 ఇల్లు-వాకిలి: 8 45 లయ విన్యాసం: పాల్ఘాట్ టి. మణి అయ్యర్ మృదంగం: 9.30 సూకల చిన సత్యనారాయణ గానం: 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము - I

6.00 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు, దేశభక్తి గేయం: 6.15 భక్తిరంజని: 8 30 వి. విజయలక్ష్మిగానం, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారం - II

11.45 ఉన్నత పాఠశాలలకు: 1.05 చిత్రతరంగిణి: 1 30 వి. విజయలక్ష్మి గానం 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారం III

5.30 సంస్కృత పరిచయం: 5.45 టి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: గానం 6.30 బుర్రకథ/భజనావళి, 7.00మార్కెట్ ధరలు, 7.15 పంట సీమలు పద్మావతీరావుతో సంభాషణ, 7.45 హైదరాబాదు వలె, 8.15 న్యూస్ రీలే: 8.30 44 వ రాజ్యాంగ సవరణ బిల్లు పరిశీలన శ్రీ వి. రామారావు ప్రసంగం 9.00 సంగీత సభ (హైదరాబాదునుండి) 10.30ప్రసార సమాప్తి.

"మహాత్ముడు" చిత్రంలో ఒక దృశ్యం

'మహాత్ముడు' అక్టోబరు 15 విడుదల

వేణుగోపాల్ తన తల్లి పార్వతమ్మకు ఒక్కగా నొక్క గారాల కొడుకయినా - నందగోపాల్ పెంచి పెద్ద చేసుకున్న పెద్ద కొడుకయ్యాడు ఆమెకు

వేణుగోపాల్ అందమయిన యువకుడు చదువుకున్న సంస్కారి పరోపకారానుగుణమున్న మంచివ్యక్తి ఆనందంగా సాగిపోతున్న అతడి జీవితానికి భాగస్వామిలా ఏ దిక్కూ లేని సీత అనే అందాల చిన్నది ప్రవేశించింది వేణుగోపాల్ ఆ అమ్మాయికి మనస్సు యిచ్చాడు ఆమెతో కలిసి ప్రకృతిసౌందర్యవాటిలో విహరించసాగాడు ఓ మంచిరోజు చూసి తన తల్లికి చెప్పి సీతను పెండ్లి చేసుకోవాలని తలచాడు ప్రాణాపాయ స్థితిలో మిత్రుని కోసం బాంబేకు ప్రయాణం చెయ్యాడు కానీ సీత నందగోపాల్‌కు భార్య కాబోతున్నట్లు బాంబే నుండి తిరిగి వచ్చిన తరువాత తెలుసుకున్న వేణుగోపాల్ గుండె బీటలు వారింది; హృదయాన్ని స్పందింపజేసే కథాగమనంగల మహాత్ముడు చిత్రం రాజేశ్వరీ చిత్రా బేనర్ క్రింద ఈస్టమన్ కలర్‌లో రమణీయంగా నిర్మింపబడింది మహాత్ముడు చిత్రంలో వేణుగోపాల్‌గా అక్కినేని నాగేశ్వరరావు నందగోపాల్‌గా సత్యనారాయణ సీతగా శారద పార్వతమ్మగా జి వరలక్ష్మి మరియు ప్రభ జయమాలిని, కాంతారావు అల్లు రామలింగయ్య త్యాగరాజు గిరిబాబు మున్నగువారు నటీనటులందరూ నటించారు.

ఈ చిత్రానికి కథకుడు స్క్రీన్ ప్లే డైరెక్టరు నిర్మాత శ్రీ ఎం ఎస్ గోపీనాథ్ కెమెరా: సెల్వరాజ్ సంగీతం టి చలపతిరావు మాటలు: ఆత్రేయ మధురమైన ఏడు పాటలతో మనోహరంగా రూపొందిన ఈ కమనీయ చిత్రాన్ని ఈ అక్టోబరు 15 వ తేదీన ఆంధ్ర సీడెడ్‌లలో శ్రీ ఫిలింస్ వారు నైజాంలో సౌజన్య చిత్రవారు విడుదల చేయనున్నారు

ప్రేమలేఖలు

అన్నపూర్ణ సంస్థ రజతోత్సవ సంవత్సర చిత్రంగా అన్నపూర్ణ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ బ్యానరుపై ప్రేమలేఖలు చిత్రాన్ని నిర్మిస్తూ వున్నారు

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి నవల ఆధారంగా రూపొందనున్న ఈ చిత్రానికి సత్యానంద్ సంభాషణలు సమకూర్చారు

మురళీమోహన్ జగ్గయ్య, అనంతనాగ్ సత్యనారాయణ గిరిబాబు, కుమారి జయసుధ కుమారి దీప అల్లు రామలింగయ్య భానుప్రకాష్ మున్నగువారు నటించనున్న ఈ చిత్రానికి యువ దర్శకులు శ్రీ కె రాఘవేంద్రరావు దర్శకత్వం వహిస్తున్నారు

విడుదల : [illegible]

ఈ చిత్రం లోబడ్జెట్ చిత్రమనీ దీనిని అక్టోబరు 2 వ తేదీ ప్రారంభించి డిసెంబరు 20 వ తేదీకి పూర్తి చేయాలని తాము సంకల్పించామనీ నిర్మాత కె.డి.మధుసూదనరావు తెలియజేశారు.

పరిశ్రమలోని సంక్షోభ పరిస్థితిని గురించి ముచ్చటించి నేడు తెలుగుచిత్ర పరిశ్రమ జూదంగా తయారవడమే దీనికి కారణమన్నారు. ప్రొడక్షన్ ఖర్చు విపరీతంగా పెరిగిపోతూ వుందని, దీనికితోడు పన్నుల భారం నిర్మాతను కృంగదీస్తూవున్నదనీ చెప్పారు. నేడు తెలుగు చిత్ర పరిశ్రమనే తీసుకొంటే 42 చిత్రాలు నిర్మాణం మధ్యలో నిలిచిపోవడం ద్వారా రు 300 కోట్ల రూపాయలు బ్లాకు అయ్యాయని అన్నారు.

'అత్తపోరు'లో వాణిశ్రీ

'మహానుభావుడు' కోసం జయసుధ

'మహానుభావుడు' అక్టోబరు విడుదల

స్వప్రకాశినీ కంబైన్స్ పతాకం క్రింద దర్శక నిర్మాత శ్రీ కె హేమాంబరధర రావు రూపొందించిన మహానుభావుడు' చిత్రం అక్టోబరులో విడుదలకు ముస్తాబులు సంతరించుకుంటున్నది

సమాజంలో అలజడి లేవుతూ ప్రజాజీవితాన్ని దుర్భరం చేస్తున్న ద్రోహాల్ని ఎదిరించే పారిశ్రామిక వేత్తగా ఆ తర్వాత వారికి బుద్ధిగరిపే భయంకర్‌గాను హీరో కృష్ణంరాజు రూపొందిన నాయకురాలు రాణిగా మహిళల తరపున ప్రాతినిధ్యం వహించి ప్రజా జీవితాలను ప్రగతి పథంలో నడిపించడానికి కంకణం కట్టుకున్న యువతిగా అందాల తార జయసుధ నటించిన యీ చిత్రం అక్టోబరు మూడవ వారంలో ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల అవుతున్నది

కృష్ణంరాజు జయసుధ, రాజబాబు రాజనాల, ముక్కామల, రావి కొండలరావు, రాధాకుమారి, మాదా, జయమాలిని ప్రధాన భూమికలు పోషించిన ఈ చిత్రానికి మాటలు : ఆదుర్తి నరసింహమూర్తి, సంగీతం : టి చలపతిరావు ఛాయాగ్రహణం : ఎస్.జె.సింగ్, కళ : బి.ఎన్. కృష్ణ, కూర్పు : సుబ్బారావు నిర్వహించారు. నిర్మాత, దర్శకుడు : కె హేమాంబరధర రావు.

పంపిణీదారులు : ఆంధ్ర : జగపతి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్. రాయలసీమ : విజయలక్ష్మి మూవీస్, చిత్తూరుజిల్లా : ధనంజయ పిక్చర్స్.

"దేవుడుచేసినబొమ్మలు" ప్రభ, మురళీమోహన్

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్

(రహదారులు, భవనాలు)
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం
పి.డబ్ల్యు డి (ఆర్ & బి) ఏలూరు సర్కిల్
ఏలూరు తేదీ 20 9 76

సి టి నెం 6/76-77
తేదీ 14-7-76 కు నెం 7

సవరణ

ఈ క్రింద పేర్కొన్న పనులకు సి టి నెం 6/76/77లో నెం 2 సవరణ ప్రకారం 5 10 76 న స్వీకరించ వలసిన టెండర్లను ఈ క్రింది విధంగా వాయిదా వేయడం జరిగింది

సి టి ఐటమ్ నెం :

13) విజయవాడ - నూజివీడు రోడుకు కి మీ 30 వద్ద (M 13/2 3లో కంపెని వాగుపై ఒక బ్రిడ్జి నిర్మాణం

9) భీమవరం - గుడ్లవల్లేరు రోడుపై భీమవరం వైపు నుండి భీమవరం - గుడివాడ రోడు దేవేపమ్ పాయింట్ ద్వారా ఏలూరు-కైకలూరు రోడు కి మీ 0 00 నుండి కి.మీ 3 76 జంక్షన్‌ను కలుపుతూ కైకలూరు పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణం

1 ఫారాలతో పాటు దరఖాస్తులు స్వీకరణకు చివరి తేదీ 4 10 76
2 టెండరు షెడ్యూలు జారీ చేసే తేదీలు 7 10 76నుండి 11 10 76 వరకు
3 టెండర్లు స్వీకరించు చివరి తేదీ 15 10 76

యితర షరతులలో ఎలాంటి మార్పులేదు

(సం) టి శ్రీనివాస ముదలి
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ &బి)
DIPR/1586/76 ఏలూరు

ప్రకటన

పొందికైన ఎదుట ప్రయివేట్ హైస్కూలు రోడ్డు చిలకలూరిపేట కాపురస్థుడనైన CH గోపాలరావు అనే నేను యీదు మూలంగా అందరికీ తెలియచేయునది ఏమనగా

నన్ను గుజరాత్ సేవింగ్స్‌వారు కృష్ణా గుంటూరు పశ్చిమ ప్రకాశంజిల్లా మరియు నర్సరావుపేట తాలూకాలో పనులను చేయుటకు నన్ను ఏజెంటుగా నియమించినారు విజయవాడ బ్రాంచి మేనేజరు నామీద దురుద్దేశ్యముతో 4 10 76 5 10 76 తేదీ లో ఈనాడు దినపత్రికలో నా ఏజెన్సీ రద్దు చేసినట్లుగా ప్రకటించినారు సదరు ప్రకటన చెల్లదని నేను చీరాల డి॥ము॥ కోర్టులో os 624/76 నెంబరున(1) వెంకటేశ్వర ఏజెన్సీస్ చిలకలూరిపేట ప్రొప్రయిటరు చింతా చిన వెంకటేశ్వర్లు (2) గుజరాత్ సేవింగ్స్ విజయవాడబ్రాంచి మేనేజరు శ్రీ రమేష్ యస్ బదన్ 3 బొంబాయి కల్బాదేవి రోడ్డులోని గుజరాత్ సేవింగ్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ యస్ అర్ దోషి గార్లపై దావా చేసి IA 28/2/76 న నేను పైవారిపై నాకు పైన వుదహరించిన ప్రదేశములలో యితరులను నియమించకుండాను ఒకవేళ నియమించిననూ వారు పనులను సదరు గ్రూపులలో చేర్పించకుండాను యింజక్షను పొందియున్నాను పైవారు యిందుకు భిన్నముగా వ్యవహరించినచో చట్టరీత్యా చర్య తీసుకొనబడును గాన పబ్లిక్ అందరూ యింతకు ముందువలె నాతో వ్యవహరించి మా సేవలు పొంద ప్రార్థన

యిట్లు
చెరుకూరి గోపాలరావు
చిలకలూరిపేట 8 10

* దీపావళి పండుగ సందర్భంగా *

10% తగ్గింపు
ఆప్కో ఫ్యాబ్రిక్స్

* నవ్యతకు నాణ్యతకు నాజూకైన డిజైన్లకు నమ్మకమైన రంగులకు ప్రఖ్యాతి గాంచినవి;
* సిల్కు- జరీ బుటా పేటు రకరకాల చీరలు లుంగీలు దోవతులు దుప్పట్లు తువాళ్ళు షర్టింగులు, ప్యాంటింగులు దోమతెరలు నవ్వారు వగైరా ఆంధ్రప్రదేశ్ అంతటా ఇతర పెద్ద పట్టణాల్లోగల మా అన్ని ఆప్కో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలలలో సరసమైన ధరలకు లభించును.
* దగ్గరలో గల ఆప్కో ఫ్యాబ్రిక్స్ చేనేత వస్త్ర విక్రయశాలను దర్శించండి; తగ్గింపు ధరపై విరివిగా కొనుగోలు చేయండి;;

ఎస్. భండార్కర్, I A S,
స్పెషల్ ఆఫీసరు,

ఆంధ్ర ప్ర.స్టేట్ హేండ్‌లూమ్ వీవర్స్ కో. ఆపరేటివ్ సొసైటీలి., హైద్రాబాద్-2



ది 8-10-1976 న దివంగతులైన
ఆంధ్రా బ్యాంకు మాజీ ఛైర్మన్
శ్రీమంతు రాజా యార్లగడ్డ
శివరామ ప్రసాద్ బహద్దూర్

(చలపల్లి రాజా)గారి దివ్యస్మృతికి మా శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము

ఛైర్మన్, డైరెక్టర్లు మరియు సిబ్బంది,
ది ఆంధ్రాబ్యాంకు లి., హైద్రాబాదు.

చరిత్ర వక్రీకరణకు మరో పేరు సంచలనాత్మక రంధ్రాన్వేషణ

పరిశీలకుడు
(విశాలాంధ్ర ప్రచురణాలయంతరపున)

గురజాడపై సంచలనాత్మక వ్యాసకర్త చేసిన ముఖ్యమైన అంశాలకు గత వ్యాసంలో సమాధానమిచ్చాము

మా మొదటి వ్యాసంలోనే తెలియజేసినట్లు అవసరాల వారు మా వ్యాసాన్ని విరచించిన సంపాదకత్వ బాధ్యత సమగ్రమూ లోపరహితమూ అని మేము భావించటం లేదు. ప్రథమ ప్రమాద జనితమైన లోపాలున్నవని వాటిని సవరించవలసిన అవసరమున్నదని గుర్తిస్తున్నాము

గురజాడ వ్యక్తిత్వాన్ని ఆకాశానికెత్తి లోపాలను అణచివేసి వీరేశలింగం పట్టన ఆయనను నిలబెట్టే వ్యక్తియాత్మక దృష్టి ఫలితంగా ఈ లోపాలు జరిగినవనే ఆరోపణ మాత్రం పూర్తిగా త్రోసి పుచ్చుతున్నాము

అలాంటి ఉద్దేశం అవసరాలకూ లేదు జాతిని ప్రోత్సహించి గురజాడ రచనల ప్రచురణ బాధ్యత అప్పగించిన మా ప్రచురణాలయానికీ లేదు

ఈ ప్రాముఖ్యతలను, ఎంతో శ్రమకోర్చి సైతం చేయించి, ఒక ప్రతిని మాకు అందజేసిన, 'సంచలనాత్మక' వ్యతిరేకాభిప్రాయులకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము

గురజాడ చేతి వ్రాతను పోల్చుకోవటం లోనూ, అన్వయ క్రమాన్ని రూపొందించుటలోనూ గల ఇబ్బందులు అందరికీ తెలిసినవే అవసరాల ఈ కృషిలో పూర్తిగా విఫలమయ్యారనీ, తాము సఫలమయ్యామనీ ఈ వ్యాసకర్తలు తమకై యిచ్చుకొన్న యోగ్యతా పత్రాన్ని అమోదించటానికి మేము సిద్ధంగా లేము ఈ విషయంలో వివాదంలోకి దిగటానికి తయారుగా లేము. ఈ వ్యాసకర్త పరిష్కరణలోని లోపాలను కొన్నిటిని వారి హితైషులైన వారే తెలియజేసిన విషయం గుర్తు చేస్తున్నాము తప్పొప్పులు భవిష్యత్పరిశోధకులు తేల్చవలసిన అంశం

ఇక ఆక్షేపణను, చాలా మౌలికమైన ఆక్షేపణను మేము తిరిగి పునశ్చరణ చేయదలచుకున్నాం

మౌలికమైన ఆక్షేపణ

"చరిత్ర పరిశోధకుడు వహించవలసిన దృష్టి ఏమిటి? ఎంత చేదు సత్యాన్నయినా, ఎంత కటువైన అభిప్రాయాన్నయినా చెప్పగలిగిన ధైర్యం, నిష్పాక్షికత Objectivity పరిశోధకులకు తప్పక అవసరం

నిష్పాక్షికత అంటే రంధ్రాన్వేషణ కాదు. కేవలం సంచలనాత్మకతతో మహాపురుషులను అవహేళన చేసి, తవ్వి తలకెత్తుమనే అల్పత్వంతో వంకాదు.

ఎంత నిష్పాక్షిక పరిశోధకుడయినా ఏదో ఒక దృక్కోణాన్ని కలిగి ఉంటాడు. అలాంటిదేది మాకు లేదు, సత్యాన్వేషణే మా పరమ లక్ష్యం అని చెప్పుకునే వారికి "సత్యం" అంటే మీ భావన ఏమిటి అని ప్రశ్నించ దలచుకున్నాము ఆ భావనలోనే వారి దృక్కోణం ఇమిడి వుంది. ఏ దృక్కోణం లేని రచయిత, విమర్శకుడు ఉంటూ ఉండలేడు.

ఈ సంచలనాత్మక వ్యాసకర్తల దృక్కోణమేమిటి అని మేము ప్రశ్నిస్తున్నాము.

వీరేశలింగంగారి జీవితం నుండి ఒక ఉదంతాన్ని గుర్తు చేస్తున్నాము

1905 లో 'వందేమాతరం' ఉద్యమ సందర్భంగా బిపిన్ చంద్రపాల్ ఆంధ్రలో పర్యటించారు రాజమండ్రిలో మహోపన్యాసం ఇచ్చారు, వీరేశలింగంగారి అనుచరులు పెక్కుమంది ఆ ఉపన్యాసంతో ప్రభావితులైనారు వారి ముఖ్య శిష్యులలో ఒకరైన చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు ఆనాటి సభకధ్యక్షత వహించారు. ఆ సభలోనే అటువుగా వారు చిరస్థాయిగా నిలిచిపోయిన ఈ పద్యాన్ని చెప్పారు

భరతఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచుండిరి మూతులు బిగియగట్టి

వీరేశలింగంగారు వందే మాతరం ఉద్యమంతో ఏకీభవించలేదు. తీవ్రంగా విమర్శించారు దాంతో వారి శిష్యులు అభిమానులలో కొందరికి చాలా కోపం వచ్చింది అట్టివారిలో [illegible] కృష్ణారావుగారొకరు వీరు మరికొంతమందిని పోగుచేసి వీరేశలింగం టౌన్ హాలులోని వీరేశలింగం చిత్ర పటాన్ని తొలగించాలని ప్రయత్నించారు వారి కోపం అంతదూరం పోయింది

వందే మాతరం ఉద్యమాన్ని చిలకమర్తి అభిమానించారు. కాని వీరేశలింగంగారిపై దాడిని సహించలేదు పైగా తీవ్రంగా వ్యతిరేకించారు. వీరేశలింగంగారు ప్రధానంగా సంఘసంస్కర్త. వారికి ఏవో కొన్ని మానసిక పరిమితులుంటాయి మనం వారితో విభేదించవచ్చు కాని వారి సేవను విస్మరించరాదు దాడి చేయరాదు చరిత్రలో వారు చేసిన కృషిని గుర్తించాలి అని లక్ష్మీనరసింహంగారి వాదన సమదృష్టి చారిత్రక అవగాహన, పెద్దలపట్ల గౌరవం కలిగిన దృష్టి యిది ఎంతో పట్టుమీద టౌన్ హాలు నుండి వీరేశలింగంగారి చిత్రపటాన్ని తొలగించాలనే యత్నాన్ని వ్యతిరేకించి, చిలకమర్తివారు విజయం పొందారు

సూటిగా, నిర్మొహమాటంగా చెప్పాలంటె పై ఘటనలో నాటి కృష్ణారావు ప్రభృతులు అవలంబించిన ఆగ్రహపూరిత విద్వేష వైఖరికి, ఈ సంచలనాత్మక వ్యాసకర్తలు వారసులు

నాటి చిలకమర్తివారి శాస్త్రీయ చారిత్రక వైఖరి

వీరేశలింగంగారి స్వీయ చరిత్ర చదివిన ప్రతివారికి ఈ ఘటన తెలుసు

వ్యక్తిగత ద్వేషం

ఇంతకంటె దారుణమైన ఘటన వీరేశలింగంగారి జీవితంలో జరిగింది వృద్ధాప్యంలో భార్య మరణానంతరం మంగమ్మ అను [illegible] బాలికను తన భోజనం, ఉపకారం చేయటానికిగాను వీరేశలింగం గారు చేరదీశారు, అప్పటికి వారి వయస్సు 70 దాటింది ఆలాంటి వృద్ధునిపై ఆంధ్ర పునర్వికాసోద్యమ మూలపురుషునిపై వ్యక్తిగత కక్షతో టంగుటూరు శ్రీరాములుగారు వ్యభిచార నేరం ఆరోపించి కోర్టులో కేసు పెట్టారు

మేరునగ ధీరుడైన వీరేశలింగంగారు ఆ వయస్సులో ఆ కేసులో పాల్గొని, తాను నిర్దోషిని అని తీర్పు పొందారు

తిరిగి చెపుతున్నాము ఆనాడు టంగుటూరు శ్రీరాములుగారు అవలంబించిన వ్యక్తిగత ద్వేషపూరిత వైఖరికి యీ సంచలనాత్మక వ్యాసకర్తలు వారసులు

ఆనాటి కేసులో శ్రీరాములుగారి తరపున వాదించిన ఆయన సోదరుడు ప్రకాశంగారు తాను చేసిన తప్పుకు పశ్చాత్తాపం వెలిబుచ్చుతూ ఆ తర్వాత తన ఆత్మకథలో వ్రాసుకున్న విషయం పాఠకులకు తెలుసు

ఇలాంటి ఘటనలు మహాపురుషుల జీవితాలన్నిటిలోనూ ఉంటాయి

అప్పారావుగారి జీవితంలోనూ యిలాంటి ఘటనలు అనేకం జర్గాయి ఇవి కొన్ని సిద్ధాంతపరమైనవి, కొన్ని వ్యక్తిగత జీవితానికి సంబంధించినవి

తెలుగు కాంపోజిషన్ సబ్ కమిటీని మద్రాసు విశ్వవిద్యాలయం వారు 1914 లో నియమించారు ఆ కమిటీలో అప్పారావు గారొక్కరే వ్యావహారిక భాషావాది మిగతా సభ్యులైన వేదం వెంకట్రాయశాస్త్రి, కొమర్రాజు లక్ష్మణరావు జయంతి రామయ్య తదితరులందరూ గ్రాంథిక భాషావాదులు సహజంగానే అప్పారావుగారి వాదన నెగ్గలేదు తమ అసమ్మతిని తెలియచేస్తూ వారొక డిసెంట్ నోటును వ్రాశారు దానిని మా ప్రచురణాలయమే 1968 లో శ్రీ పోరంకి దక్షిణామూర్తిగారి చేత సంపాదింపచేసి ప్రకటించింది

ఇది సిద్ధాంత వివాదం. ఆనాడు నెగ్గని అప్పారావుగారి వాదనకు, 60 ఏండ్ల తర్వాత ఈనాడు విశ్వవిద్యాలయ స్థాయిలో సైతం పరిగణన లభించింది అప్పారావు, గిడుగుల దృష్టి ఈ విషయంలో ఎంతో శాస్త్రీయమైనది కాగా అది గుర్తింపు పొందటానికి అర్ధ శతాబ్దం పట్టింది

ఈ వివాదాన్ని, అలాగే కళింగదేశచరిత్ర ఉదంతాన్ని అప్పారావు, లక్ష్మణరావుల మధ్య 'కలహం'గా చిత్రించటం ఈ వ్యాసకర్త రంధ్రాన్వేషణకు చిహ్నం కలహా భోజనుడు మాత్రమే చేయగల కల్పన ఇది.

జీవికకై 'కొలువు'

అప్పారావుగారు, తన జీవనాధారంకొరకు ఆనంద గజపతి కొలువు చేశారు. నిజమే ఎందరు పూర్వ మహాపురుషులు ఇలా చేయలేదు!

"ఆనందమఠం" అను విప్లవాత్మక నవల వ్రాసి, వందేమాతరంగీతాన్ని జాతికి ప్రసాదించిన బంకించంద్రచటర్జీ బ్రిటిష్ వారి కొలువులో రెవిన్యూ శాఖలో పనిచేశారు జనగణమన గేయాన్ని దేశానికి ప్రసాదించిన రవీంద్రకవి ఆ గేయాన్ని 1911 లో, ప్రిన్స్ ఆఫ్ వేల్సు భారతదేశం వచ్చిన సందర్భంలో వ్రాశారనే అపప్రథ ఉండేది

భారతదేశంలో ఆధునికతకు మూలపురుషుడైన రాజారామ్మోహన్ రాయ్ బ్రిటన్ వెళ్ళింది ఒక జమీందారు తరపున ప్రివీ కౌన్సిల్లో వాదించటానికి. బ్రిటన్ లోనే 1833 లో ఆయన మరణించారు

ఆనందగజపతి కొలువు చేసినందుకు అప్పారావుగారిని దుయ్యబట్టిన ఈ వ్యాసకర్త రామ్మోహనరాయుని ఏమంటారో?

ఈ సంగతులు యీ వ్యాసకర్తకు తెలియవా? కనీసం ప్రముఖులైన ఆ పత్రికా ప్రధాన సంపాదకులకు తెలిసేఉండాలి

వందేమాతరం, జనగణమన గేయాలను, పై కారణాల వలన మన జాతీయ గేయాలుగా స్వీకరించ కూడదు అని ఎవరైనా అనగలరా?

కవుల వ్యక్తిగత జీవితం వేరు వారి కవితా సృష్టివేరు ఈ ప్రాథమిక సూత్రం గ్రహించని వారెవరూ లేరు

గురజాడ ఆనంద గజపతి కొలువు చేయటమే మహాపాపమైనట్లు ఆయన భావాలు ఉద్దేశాలు, రచనలు సైతం అందు వలన కలుషితం అయినట్లు ఈ వ్యాసకర్త, వ్యాస సంపుటంలో అనేకసార్లు వ్రాశారు

కళింగదేశ చరిత్రను గురజాడ రాయకపోవడమే మంచిదయింది లేకపోతే పూసపాటి వారి వంశ ప్రయోజనాల కనుగుణంగా, ఆ చరిత్రను గురజాడ వక్రీకరించి ఉండేవారు అని ఒక చోట అన్నారు

ఆనంద గజపతికి తార్పుడు గాడుగా వ్యవహరిస్తూ తన వైభవాన్ని సమర్థించుకునే ఒక ఆర్థిక దృక్పథాన్ని కూడా గురజాడ రూపొందించుకున్నారు అని మరొకచోట అన్నారు.

అవసరాల అసమర్థత ఆంధ్ర జాతి అసమర్థతగా పరిగణించబడే ప్రమాదమున్నందున తాము "సత్య నిరూపణ"కు పూనుకున్నట్లుగా మరొకచోట అన్నారు అవసరాల ప్రచురణల ప్రచారం వీరికి కలవరంపుగా కూడా ఉన్నదట.

"శాస్త్రీయమైన చారిత్రక పరిశోధనకు అంధులు బహుశా పనికిరారేమో" అనే మాటను కూడా ఒక చోట వాడారు

తాము తెచ్చి పెట్టుకున్న వీరావేశంతో వ్యాసకర్తలు చాలాదూరం వెళ్ళారు, ఆంధ్ర జాతినే అవమానించే స్థితికి వెళ్ళుతున్నారు.

హద్దు అదుపూలేని ఇట్టి రచనలు వ్యాసకర్తలకు గౌరవాన్ని కలిగించవు

ఆంధ్రజాతిలో శాస్త్రీయ చరిత్ర పరిశోధకులు అనేకులున్నారు. ఇకముందూవుంటారు.

రంధ్రాన్వేషణే సత్యనిరూపణ అని యత్నంగా ప్రచారం చేయటం పెట్టినంతవరకు, ఈ వ్యాసకర్తలకు మాత్రం అట్టి శాస్త్రీయ పరిశోధకులలో స్థానముండిక పోవచ్చు

దోషారోపణ

గురజాడకు ఈ వ్యాసకర్త మెడికల్ సర్టిఫికెట్ పేరుతో అనుకోండి వ్యభిచార దోషం అంటకట్టలేదు అందుకు మనం కృతజ్ఞులంగా ఉండాలి

మద్యపాన దోషాన్ని మాత్రం అంటగట్టారు

మద్యపానం దోషమని భావించే వారి కోవకు వ్యాసకర్త చెంది ఉంటే ఈ ఆరోపణ అంటకట్టినా కొంత అర్థముంది వ్యాసకర్త ఆ కోవకు చెందినవారా? తెలియదు

మరి ఎందుకిలా రాసినట్లు?

మన మహాపురుషులని పూజించే గురజాడ కూడా మద్యపాన ప్రియుడే అని చెప్పి మద్యపానానికి మరొక సర్టిఫికెట్టు పుచ్చుకోటానికా

తిరువళ్ళువర్ అను ప్రాచీన తమిళ కావ్యకర్త ఒక మాట అన్నాడు నిరర్థక విషయాలు చెప్పవద్దు అని. చరిత్ర పరిశోధకులు అందరికీ ఆ మాట శిరోధార్యంగా ఉండాలి

ఔషధరీత్యా గురజాడ అప్పుడప్పుడు కోకో పైన్ పుచ్చుకునే వారని ఆయన డైరీల ద్వారానే తెలుస్తున్నది అంతకు మించిన మద్యపాన ఆరోపణ ఈ వ్యాసకర్త సాగదీసిన ఊహపై ఆధారపడి ఉంది

పోనీ మాటవరసకి ఈ వ్యాసకర్త ఊహ నిజమే అనుకుందాం ఈ ఊహను చేసి, పేజీలకు పేజీలు రాయటం ద్వారా వ్యాసకర్త సాధించిన దేమిటి?

భోజన భాజనాదుల విషయాలలో వ్యక్తుల అలవాట్లు పూర్తిగా వారి స్వంత విషయాలు అనేకానేక కారణాలవల్ల ఒక్కొక్కరికి ఒక్కొక్క అలవాటు ఏర్పడుతుంది దానితో అవి అంతరిస్తాయి అంతకుమించి వాటికి విలువ లేదు

తిరువళ్ళువర్ రచయిత భాషలో ఇవి "నిరర్థక విషయాలు"

ఇట్టి నిరర్థక విషయాలను సత్యనిరూపణ పేరుతో కొండంతలు చేసి సంచలనం కలిగించే పత్రికా రచనా సంప్రదాయం ఒకటి ఇటీవల ఏర్పడుతున్నది

అమెరికన్ సంస్కృతి మనకు పెడుతున్న భిక్ష ఇది. ఈ సంచలనాత్మక వ్యాసకర్తకు ఆ రచనాపద్ధతి ఆదర్శంగా ఉన్నట్లుంది

మాజీ అధ్యక్షులు కెన్నెడీ ప్రేమకలాపాలను గురించి ఇటీవల అమెరికన్ పత్రికలు నెలలతరబడి వ్యాసాలు ప్రచురించాయి కొన్ని తెలుగు పత్రికలు అత్యంత కుతూహలంతో వాటిని పునర్ముద్రించారు

అలాగే మాజీ అధ్యక్షుడు రూజ్వెల్టును గురించి వ్రాశారు

ఈ ఉదంతాలు నిజమో కాదో చెప్పగలవారు ఈనాడు లేరు రూజ్వెల్టు, ఆయన భార్య మరణించారు కేవలం ఒక వృద్ధస్త్రీ పూర్వాశ్రమంలో [illegible] జీవితం గడిపిన ఒక మహిళ అందించిన సమాచారం ఆధారంగా, లేక ఆమెవద్ద మంత్రి అలాంటి సమాచారాన్ని సృష్టింపచేసి, మాజీఅధ్యక్షులు రూజ్వెల్టుపై దాడి చేశారు

కెన్నెడీ ప్రేమ కలాపాల ఉదంతమూ అంతే కెన్నెడీ సతీమణి జాక్విలిన్ ను ఈ విషయం అడిగితే ఆమె నవ్వి ఊరుకున్నదట ఆ ఉదంతాలు నిజమో కాదో ధ్రువపరచలేదు నిజమైనా, ఆమె దృష్టిలో అవి అతి స్వల్ప విషయాలు. పత్రికలలో రాద్ధాంతం చేయవలసిన ఉదంతాలు కావు. అబద్ధం అని నిరాకరించవలసినంత ప్రాధాన్యం కూడా లేని ఉదంతాలు

మరి ఆ అమెరికన్ పాత్రికేయులు చనిపోయిన ఇద్దరు మాజీ అధ్యక్షుల వ్యక్తిగత జీవితంపై ఎందుకు అంత దుమారం లేపారు?

ఆ అధ్యక్షులిరువురూ డెమోక్రటిక్ పార్టీకి చెందినవారు, రిపబ్లికన్ పార్టీకి చెందిన నిక్సన్ పై వాటర్ గేటు ఉదంతం వస్తే, డెమోక్రటిక్ పార్టీ వారిపై ఏదుమారం లేవకుండా రిపబ్లికన్ పాత్రికేయులు పత్రికాధిపతులు ఊరుకుంటారా?

అమెరికాలో సాగుతున్న ఎన్నికల ప్రచార కోలాహలంలో యిది అంతా భాగం

ప్రజల జీవితానికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యలను అడుక్కుతోసి ఇలాంటి వ్యక్తిగతనిందారోపణలతో ఎన్నికల ప్రచారంసాగించే అమెరికన్ ప్రజాస్వామ్యం, మన సంచలనాత్మక వ్యాసకర్తకు ఆదర్శంగావున్నట్లుంది

పత్రికా రచనలో దుష్ట సంప్రదాయం

ఈ జబ్బు అమెరికాకుమాత్రమే పరిమితం కాలేదు సామ్రాజ్యవాద దేశాల పత్రికా రచయితలందరికి ఈతరహా రచన ఒక పద్ధతిగా ఉంది. వార్తా ప్రచార సాధనాలద్వారా, పాఠకులను వక్రమార్గాన పట్టించే పథకంలో ఇదొక భాగం

ఇద్దరు ఫ్రెంచి రచయితలు భారత స్వాతంత్ర్య చరిత్ర రచన [illegible] అనుగుణంగా Freedom at midnight అను సంచలనాత్మక గ్రంథం రచించిన విషయం పాఠకులకు తెలుసు నెహ్రూ పటేలు ఒక క్లిష్ట సమయంలో అధైర్యపడి పరిపాలనా బాధ్యతను నిర్వహించలేక "మీరే మాకు దిక్కు" అని మౌంట్ బాటన్ ను అభ్యర్థించినట్లు ఒక ఉదంతం ఇందులో పేర్కొన్నారు

నిజాలు చెప్పేవారు ఇప్పుడు లేరు మౌంట్ బాటన్ మాత్రం ఉన్నారు ఆ ఘటన నిజమో, అబద్ధమో చెప్పగలవారు చాలా మంది చనిపోయినమీదట, ఇట్టి ఉదంతాలను ఏకపక్షంగా ప్రచారంలో పెట్టడంలో సామ్రాజ్యవాద పాత్రికేయుల, రచయితల దుర్బుద్ధి మాత్రమే వ్యక్తమౌతున్నది

గురజాడపై సంచలనాత్మక వ్యాసాలను వెలువరించిన యీ వ్యాసకర్త పైన ప్రస్తావించిన సామ్రాజ్యవాద పాత్రికేయుల, రచయితల అడుగుజాడలలో నడుస్తున్నారని చెప్పదలచుకున్నాము

గురజాడపై యిలాంటి దుమారాలు లేపటం యిది మొదటి కాదు

కన్యాశుల్కం అసలు గురజాడ రచనే కాదు మరెవరో రచించారని కొన్నేండ్ల క్రితం కొందరు రచయితలు ఒక దుమారం లేవదీశారు గురజాడ కన్యాశుల్కం వ్రాస్తుండగా స్వయంగా చూచిన సజీవ సాక్ష్యం శ్రీ గిడుగు సీతాపతిగారు అప్పటికింకా ఉన్నారు వారు స్వయంగా సాక్ష్యం చెప్పుకొని, అనేక ఉదంతాలు తెలియజేసిన మీదట ఆ దుమారం చల్లారింది. (సీతాపతి గారు మాట్లాడిన ఒక సభకు ప్రత్యక్షంగా హాజరయే అవకాశం మాకు కలిగింది.)

మరికొంతకాలానికి కన్యాశుల్కం అసలు గొప్ప నాటకమే కాదంటూ ప్రాచీన అలంకారిక ప్రమాణాలపై ఆధారపడి, మరొక దుమారాన్ని కొందరు లేవదీశారు కొంతకాలానికి అదీ చల్లారింది ఆ దుమారాన్ని లేవదీసినవారిలో కొందరు తమ అభిప్రాయాలను మార్చుకొని ఇప్పుడు, కన్యాశుల్కం నాటక విశిష్టతను అంగీకరిస్తున్నారు. ఇది ముదావహం.

ఇప్పుడీ సంచలనాత్మక వ్యాసకర్త 18 వర్షాల దుమారాన్ని ఆంధ్ర పాఠకులలో లేవనెత్తటానికి ప్రయత్నించారు. ఈ యత్నం కూడా రచయితలు ఆశించిన "ప్రభావాన్ని" కలిగించినట్లు లేదు. పైపెచ్చు గురజాడపై అభిమానం పెరుగుతున్నది.

ముగింపు

ముగింపుగా ఒక మాట చెప్పదలచుకున్నాము

గురజాడ పైనా, ఆ మాటకొస్తే ఆంధ్ర మహాపురుషులందరిపైనా విద్యార్థులు పరిశోధన చేయవలసిన విషయాలెన్నో ఉన్నాయి.

వారి రచనలు, భావాలు, అవి కలిగించిన, కలిగిస్తున్న ప్రభావం, వారిపై పనిచేసిన పరిస్థితుల, ఘటనల ప్రభావం, ఇలాంటి అంశాలు పరిశోధించదగిన అంశాలు.

వారివ్యక్తిగత జీవితవిశేషాలు చెప్పవచ్చు. చెప్పాలి దాచనక్కరలేదు దాచకూడదు కాని వాటిని చెప్పడంలో నిగ్రహం, సమదృష్టి సానుభూతి, అవసరం, రంధ్రాన్వేషణ, సంచలనాత్మకత కానేకాదు.

తనకాలం కంటే, ఒక శతాబ్దిముందుకు ఊహించి, అనేక సామాజిక, సాహిత్య సమస్యలపై ఎంతో దూరదృష్టిని, మానవతా వైఖరిని ప్రదర్శించిన మహామేధావి గురజాడ ఒక వేశ్యను, మధురవాణిని, కేంద్రంగా చేసి, తెలుగు సారస్వతంలో చిరస్థాయిగా ఉండే నాటకాన్ని రచించిన క్రాంత దర్శి

ఫ్యూడల్ నీతి సూత్రాలన్నింటినీ ఉల్లంఘించి తన కిష్టమైన పురుషుని, తనతోపాటు తీసుకుపోగల ఆకర్షణ, జీవ శక్తి గలిగినకమల పాత్రను, శేష ప్రశ్నలో సృష్టించిన శరత్ కు సమఉజ్జీ గురజాడ.

గురజాడ తెలుగు దేశంలో పుట్టినందుకు మనమంతా గర్వించాలి అట్టి మేధావి భావ ప్రపంచాన్ని ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలి.

(సంపూర్ణం)



మాస్కోలోని మైత్రి భవనంలో ఈ సెప్టెంబరు 18 న శరత్ చంద్ర ఛటర్జీ శతవార్షికోత్సవం జరిగిన సందర్భంగా ప్రముఖ సోవియట్ ఇండాలజిస్టు ఆచార్య చెలిషేవ్ ప్రసంగిస్తున్నారు సోవియట్ యూనియనులో భారత రాయబారి ఐ. కె. గుజ్రాల్, యితర దౌత్యోద్యోగులను వేదికపై చూడవచ్చు.

విశాలాంధ్ర
ఆదివారం అనుబంధం

బంకించంద్ర ఛటర్జీ కృత "వందేమాతరం" గేయ శతజయంతి సందర్భంగా

భారత స్వాతంత్ర్య సమర శంఖారావం 'వందేమాతరం'

శ్రీ నిడమర్తి ఉమారాజేశ్వరరావు

బంకిం చంద్ర ఛటర్జీ

జాతి జనుల గుండె గూడుల్లో నిద్రాణంగా వున్న మాతృదేశ ప్రేమ భావానికి అక్షర రూపమిచ్చి, మాతృదేవీ జయనాదమై భారతీయులను తట్టి లేపి రణన్నినాదమై సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటంలోకి జాతి జాతిని దూకించిన అమర కవిత, సమర కవిత బంకిమ చంద్రకృత "వందేమాతరం" గేయం.

ఫ్రెంచి విప్లవంలో ఫ్రెంచి ప్రజలను ప్రాదాభిముఖులను చేసి, స్వాతంత్ర్య, శాంతి సౌభ్రాతృత్వ భావప్రేరితులను చేసి రాజరిక వ్యవస్థను కూల్చివేసేందుకు జాతిని పురికొల్పిన 'లా మార్సెలే' గీతానికి దీటైన గీతం 'వందేమాతరం' గీతమంటే అతిశయోక్తి కాబోదు.

తన్నతను మలచినదే కాకుండా, తనకు తానొక చరిత్రను సృష్టించుకొన్న 'వందే మాతరం' గీతం శతజయంతిని భారతదేశమీనాడు కృతజ్ఞతాపూర్వకంగా జరుపుకోవడం, ఆ గేయ కర్త బంకింబాబును స్మరించు కోవడం ఎంతైనా సముచితం.

ఒకానొక భావం ప్రజల మనసుల్ని ప్రగాఢంగా ఆవహించినపుడు, అదొక భౌతిక శక్తిగా పరిణమిస్తుందన్న సూక్తికి నిదర్శనప్రాయమైన 'వందే మాతరం' గేయ చరిత్రను స్థూలంగా పరిశీలిద్దాం.

గేయావిర్భావం

బంకిమచంద్రఛటర్జీ రచించిన 'ఆనంద మఠం' నవలలో 1882 లో ప్రప్రథమంగా ప్రచురితమైన వందే మాతరం గేయం 1874 75 ప్రాంతంలోనే రచించబడి వుంటుందన్న అభిప్రాయమొకటి ప్రచారంగా వుంది వంగదర్శన్ పత్రికలో బంకిం రచించిన 'దుర్గా పూజ' అనే వ్యాసం బంకిమ్ దుర్గాపూజను మాతృదేశ పూజగా పరిగణించిన సంగతిని వ్యక్తం చేస్తుంది. బంకిమ్ సోదరులు పరిశ్చంద్ర ఛటర్జీ, పూర్ణచంద్ర ఛటర్జీలు రచించిన "బంకింజీవనే" "బంకిమ్ ప్రసంగ"లు కూడా వందేమాతరం ఆనంద మఠం కన్నా ముందే రచింపబడిందన్న విషయాన్ని బలపరచాయి.

ఒక రోజున వంగదర్శన్ మేకప్ చేస్తుండగా, ఒక ఖాళీ పూరించడానికి కొంచెం మేటరు కావలసి [illegible] కిం గదిలోకి వచ్చిన ప్రింటరుకు టేబులుపై వందే మాతరం వ్రాతప్రతి కనిపించిందట. దాన్ని తీసుకెళ్ళేందుకు అనుమతిమ్మని అడిగిన ప్రింటరుతో "దాన్నక్కడ ఉంచెనియ్ దాని విలువేమిటో నీకిప్పుడు అర్థంకాదు. ఒకానొక రోజున జాతిజాతియావత్తూ దాన్ని ఆలపిస్తుంది. అయితే, నేనప్పటిదాకా ఉండను, నువ్వుండవచ్చు" అన్నాడట బంకిం

గేయానికి ప్రేరణ

బెంగాల్లో విద్యావంతులయిన యువకుల జాగృతం చేసేందుకు జాతీయభావాలు రేకెత్తించేందుకుగాను 1866 లో 'హిందూ మేళా' అనే సంస్థ ఒకటి స్థాపించబడింది. రవీంద్రనాథ్ టాగూరు అన్నలైన ద్విజేంద్రనాథ్, సత్యేంద్రనాథ్ లు 'మలిన ముఖ చంద్రమా భారత తొమారీ', 'మిలే సబ్ భారత సంతాన్ ఏక్ తాన ఏక్ ప్రాణ' అనే జాతీయ గేయాలు రచించారు కిరణ్ చంద్ర ముఖర్జీ అనే మరో కవి 1873 లో 'భారతమాత' అనే జాతీయ గేయం రచించారు. ఈ మూడింటిలోనూ సత్యేంద్రనాథ్ గేయమే ఉత్తేజకరంగా ఉందని బంకిం అభిప్రాయపడినట్లు ఈ క్రింది మాటలవల్ల తెలుస్తుంది:

"భారతదేశం మూలమూలలా ఈ గేయం ప్రతిధ్వనించాలి. 20 కోట్లమంది భారతీయుల హృదయ తంత్రులు ఈ గేయంతో స్పందించాలి.

బహుశా ఇంతకన్న ఉత్తమోత్తమమైన జాతీయగేయం రచించాలన్న తపన, మాతృదేవికి కవితా నీరాజన సమర్పించాలన్న ఉద్వేగమే బంకిం బాబును వందేమాతరం గీతరచనకు ఉత్తేజపరచి వుంటాయి

వందేమాతరం గేయాన్ని వంగదర్శన్లో నేరుగా ప్రకటించి బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలకుల క్రోధానికి గురి అవడం సముచితం కాదనే ఉద్దేశ్యంతో, దానికి మరింత శాశ్వతత్వం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆ చారిత్రక నవల ఆనంద మఠంలో దానిని బంకిం చంద్ర చేర్చివుంటారు.

కాంగ్రెస్సూ, వందేమాతరం

1882 లో ఆనంద మఠం' ద్వారా ప్రకటింపబడగానే 'వందేమాతరం' ప్రజల అభిమానాదరణలను చూరగొంది. జాతీయ జీవనంపై తన ప్రభావాన్ని చూపింది.

1886 లో టాగూర్ కుటుంబీకులు నడిపే 'బలాక' పత్రిక, "గత మూడేళ్ళుగా విస్తృత ప్రచారం పొందిన గేయం అన్న వ్యాఖ్యతో వందేమాతరాన్ని ప్రచురించడంతో పాటు ప్రతిభాసుందరీదేవి కట్టిన స్వరాన్ని కూడా ప్రచురించింది.

ఇప్పటిదాకా 1896 లో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభలో, రవీంద్రుని స్వరంలో రవీంద్రుని చేతనే ప్రథమ పర్యాయం వందేమాతరం గానం చెయ్యబడిందన్న విశ్వాసమొకటి ప్రచారంలో వుంది కాని హేమచంద్ర కవి రచించిన 'రాఖీ బంధన్'ని బట్టి 1886 లో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు రెండవ మహాసభలోనే వందేమాతరం ఆలాపించబడి, దేశం నలుమూలల నుంచీ వచ్చిన ప్రతినిధులను ఉత్తేజపరచి, జాతీయ గేయ స్థానమందుకున్నదని ధృవపడింది. ఈ విధంగా కాంగ్రెస్ ఉద్యమంతో దానికి ఆదిలోనే తాదాత్మ్యం కూడా ఏర్పడింది

అప్పట్లో కాంగ్రెస్ [illegible] కార్యాచరణ [illegible] ఆందోళనాపద్ధతులకే కట్టుబడివుంది. ప్రత్యక్ష కార్యాచరణను కోరే అతివాదులను కూడా వందేమాతరం ఉత్తేజితులను చెయ్యటం గమనార్హమైన విశేషం.

అందుకు అరవిందఘోష్ అన్న యీ క్రింది మాటలే తార్కాణం:

"వందేమాతరమన్న మంత్రమూ విప్లవ కార్యాచరణలోకి దూకడమే బెంగాల్ రాష్ట్ర ప్రజల పరివర్తనకు కారణ భూతమయ్యాయి.

టాగూర్ వందేమాతర గీతానికి చేసిన స్వరకల్పన 1904 లో రికార్డు అయినది ఇటీవల బయటపడటం, దాన్ని ఆకాశవాణి రవీంద్ర శతజయంతి సందర్భంగా ఉపయోగించడం తెలిసినదే.

జాతీయోద్యమంపై 'వందేమాతరం' ప్రభావం

1876 నాటినుండి వెలువడిన జాతీయ గేయ సంకలనాలన్నీ 'వందేమాతరం'తోనే ప్రారంభం కావడం గమనార్హం

1905 లో బ్రిటిష్ ప్రభుత్వం బెంగాలు రాష్ట్ర విభజనకు పూనుకొన్నప్పుడు యావత్తు జాతిని ఉత్తేజితం చేసి, నినాదంగా సమర కంఠ నాదంగా పరిణమించినది 'వందే మాతరం'. అప్పట్లో అన్ని రాజకీయ పార్టీలకూ "వందేమాతరం" ఏకైక నినాదమైంది

'వందేమాతరం' పేర 1906 ఆగస్టు 1న ప్రారంభమైన వారపత్రిక 1907 మార్చిలో దినపత్రికగా మారింది. ఆ పత్రిక సంపాదకులైన బిపిన్ చంద్రపాల్, అరవిందఘోష్ లు అరెస్టు చెయ్యబడ్డారు

బారిసాల్ లో జరిగిన వంగరాష్ట్ర మహాసభ సందర్భంగా పోలీసులు పాశవికమైన లాఠీచార్జీ చేశారు

మనోరంజన్ గుహ ఠాకూర్ దా అనే ప్రసిద్ధ రాజకీయ నాయకుడిని చావ చితక కొట్టి నక్కనున్న చెరువులోకి గెంటేశారు. 'వందేమాతరం' అంటూనే ఆయన మునిగిపోయారు

వందే మాతరం సంప్రదాయం

1905 అక్టోబరులో ఉత్తర కలకత్తాలో వందేమాతరం సంప్రదాయం అనే సంస్థ స్థాపించబడింది. ప్రతి ఆదివారమూ సంస్థ సభ్యులు వందేమాతరం పాడుతూ ఊరేగింపు జరిపి మాతృదేశ విముక్తి ఉద్యమం కోసం [illegible] విరాళాలు వసూలు చేస్తుండే వారు. వీటిలో రవీంద్రనాథ్ టాగూరు సైతం పాల్గొన్నాడన్న సంగతి గమనార్హం

1906 మే 20 న బారిసాల్ లో పదివేల మందితో అపూర్వమైన ఊరేగింపొకటి జరిగింది దీనిలో వందేమాతరం జండాలు చేతబూని హిందువులూ, ముస్లిములూ [illegible] పాల్గొన్నారు

1905 తర్వాత బ్రిటిష్ వారు వందే మాతరం హిందూమత సంబంధమైనదన్న దుష్ప్రచారం చేసి మహమ్మదీయులను జాతీయోద్యమానికి దూరం చెయ్యాలన్న దుష్ట ప్రయత్నం చేశారు. కాని వారి యీ దుష్ప్రయత్నం సాగలేదు. అందుకు మున్షీ కైకోబాద్ అనే ప్రసిద్ధ ముస్లిం కవి రాసిన యీ క్రింది గేయ పాదమే తార్కాణం:

"ఓ వంగమాతా,
మన్నించుమమ్ము మనఃపూర్తిగా
నీ సప్తకోటి సంతానంలో
స్నేహాన్ని అమాయకత్వాన్ని
నీ హృదయానికి హత్తుకో
నన్ను సరిదిద్దుకో."

బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమకాలంలో ఏడు కోట్ల మంది బెంగాలీల నినాదమైన వందే మాతరం, తదుపరి జరిగిన జాతీయ విమోచనోద్యమ కాలంలో ముప్పది కోట్ల

[మిగతా 6 వ పేజీలో]

వందే మాతరం!

వందే మాతరం!
సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం,
సస్య శ్యామలాం, మాతరం!
శుభ్ర జ్యోత్స్నా పులకిత యామినీం,
ఫుల్ల కుసుమిత ద్రుమ దళ శోభినీమ్,
సుహాసినీం సుమధుర భాషిణీం,
సుఖదాం, వరదాం, మాతరం!

త్రింశకోటి కంఠ కలకల నినాద కరాళే
ద్వి త్రింశకోటి భుజైర్ ధృత ఖర కరవాలే
అబలా కేన మాయెత బలే!
బహుబల ధారిణీం, నమామి తారిణీం,
రిపుదళ వారిణీం మాతరం!

తుమి విద్యా తుమి ధర్మ,
తుమి హృది తుమి మర్మ,
త్వంహి ప్రాణా శ్శరీరే!
బాహుతే తుమి మా శక్తి,
హృదయే తుమి మా భక్తి,
తోమారి ప్రతిమా గడి మందిరే మందిరే!

త్వంహి దుర్గా దశప్రహరణ ధారిణీ,
కమలా, కమల దళ విహారిణీ,
వాణీ, విద్యాదాయినీ, నమామి త్వాం,
నమామి, కమలాం, అమలాం, అతులాం,
సుజలాం, సుఫలాం, మాతరం
వందే మాతరం!
శ్యామలాం, సరళాం, సుస్మితాం, భూషితాం,
ధరణీం, భరణీం, మాతరం॥

జాతీయ గేయ ప్రతిపత్తికై రెండు గేయాల పోటీ

భారత జాతీయ గేయస్థానం పొందేందుకు రెండు గేయాలమధ్య పోటీ జరిగింది వాటిలో ఒకటి బంకిం చంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' రెండోది రవీంద్రనాథ్ టాగూరు రచించిన జనగణ మన

ఈ రెండు గేయాల వెనుకా ఘనమైన చరిత్ర మహోజ్వల సంప్రదాయం ఉన్నాయి. వీటిలో ఒక్కొక్కటి ఒక్కొక్క భారతీయ మహారచయితచేత విరచించబడింది

ఈ రెండింట్లోనూ వందేమాతరం 1876 ప్రాంతంలోనే రచింపబడింది మొదటిసారిగా బంకిం రచించిన ఆనంద మఠం నవలలో ప్రచురింపబడింది, దీనికి స్వరకల్పన చేసినది రెండవగేయ రచయిత టాగూరు,

జనగణమనను మహాత్మాగాంధీ జాతీయ గీతంగానే కాకుండా ఒక భక్తి గీతంగా కూడా పరిగణించారు

1911 డిసెంబరు 27 న కాంగ్రెస్ మహాసభ రెండోరోజున జనగణమన మొట్టమొదటిసారి ఆలాపించబడింది మొదటిరోజున ఎప్పటిలాగే వందేమాతరం ఆలపించబడింది

అయితే జనగణమనలోని భారత భాగ్యవిధాత చిరసారధి 'రాజేశ్వర' అనే పదాలు ఐదవ జార్జి సార్వభౌముని ఉద్దేశించి రాయబడ్డాయన్న దురదృష్టకరమైన అప్రథ ఒకటి ప్రచారంలో ఉంది. అటువంటి వక్రభాష్యానికి వ్యతిరేకంగా విశ్వకవే ఒకసారిలా హెచ్చరించారు

"నాల్గవ జార్జినో ఐదవ జార్జినో చిరమానవ చరిత్ర గుండా యుగయుగాలుగా మానవ పరిణామాన్ని నడిపే చిరసారధిగా అభివర్ణించే అంతులేని మౌఢ్యం నాలో ఉండగలదనుకొనే వారికి జవాబు చెప్పడం అవమానకరంగా నేను భావిస్తున్నాను.

భారత విధాత పేర జన గణ మన ప్రథమ పర్యాయం 1912 జనవరిలో రవీంద్రుని సంపాదకత్వాన వెలువడే తత్వ బోధిని పత్రికలో వెలువడింది. టాగూరు దాన్ని భారతదేశ ఉదయ గీతం పేర ఇంగ్లీషులోకి అనువదించారు 1936లో రవీంద్రుని అనువాదపు ఫాక్సిమిలి మద్రాసునుండి వెలువడిన మదనపల్లి కాలేజి మేగజైన్లో పునర్ముద్రించబడింది

ఏ గేయ మయినా బృందగానంగా సమష్టిగా పాడుకొనేందుకు వసికి వచ్చినప్పుడే జాతీయ గేయంగా రాణిస్తుంది సరిగా ఆ విశేష గుణం మూలంగానే వందేమాతరం కాక జనగణమన జాతీయ గేయంగా ఎంపిక చెయ్యబడింది

ఆర్కెస్ట్రాపైన బ్యాండ్లపైన పాడుకోవడానికి వీలయి నప్పుడే సాయుధ రక్షణ దళాలకు విదేశీ దౌత్య కార్యాలయాలకూ ప్రతినిధివర్గాల పర్యటనల సందర్భంగా పనికొస్తుంది జాతీయగేయం ఈ లక్షణాలు వందేమాతరంకన్నా జనగణ మనకే ఎక్కువగా ఉన్న కారణంగానే అది జాతీయగేయంగా ఎంచుకోబడింది విదేశాల అభినందనలకూడా చూరగొంది

అయితేనేం వందేమాతరం గేయానికి భారత జన గణం మనసులలో అత్యున్నతస్థానం ఇప్పటికొక శతాబ్దంగా వుంది మరెన్నో శతాబ్దాలపాటు ఆ స్థానం నిలిచే వుంటుం దనటంలో సందేహం లేదు

తీరాలు కెరటాలు

కె. రాజేశ్వరరావు

జరిగిన కథ

[తల్లి జానకిదగ్గర సెలవు తీసుకున్న విజయ ప్రభాకరంతో కలిసి కాలేజీ వార్షికోత్సవానికివెళ్ళింది. సభలోనీలవేణి డాన్సుచూసి మెచ్చుకున్న ప్రభాకరాన్ని ఆటపట్టించింది విజయ. కూతురు లీలని ప్రభాకరం చేతిలో పెట్టి సవతి తల్లి మరణించింది. ప్రభాకరం, విజయలతో లీల పట్నం వచ్చేసింది. ఇవ్వాల్సిన బాకీ గురించి రంగయ్యని గద్దించి అడిగాడు ఆ పల్లెలో సంపన్నుడైన వీరభద్రం పరీక్షలైపోయాయి. నీలవేణినీ, బుచ్చిబాబునీ ఇంటికి ఆహ్వానించింది విజయ ప్రభాకరంపట్ల తన ఇష్టాన్ని నీలవేణి తెలియజేసింది. గూడెం జనం ఇళ్ళను వీరభద్రం లూటీ చేయించాడు జనమంతా అతనింటిమీదకి వెళ్ళారు పరిస్థితి చెయ్యిదాటిందని గ్రహించిన వీరభద్రం వాళ్ళ ధాన్యాన్ని వాళ్ళకికొలిపించేశాడు నారాయుడ్ని హత్యచెయ్యడానికి అమావాస్య రోజుకి ముహూర్తం పెట్టాడు.

వీరభద్రం పాలేరు ఏసుకి యిప్పుడిక కట్టుబానిస విధానం రద్దయిపోయిందనీ, ధైర్యంగా నిలబడమనీ అతని మరదలు రామి హుషారు చెప్పింది—
ఇక చదవండి]

"పటాలేసేమి కళ్ళు వేసే, ఆ కాడికో పైకెత్తి లేచిన బూరెలో వాతికెక్కాయా! పూర్వపదం ఒంటరిగా కొంత ఈ యీరన్నదిరం తెలుసుకొన్నాడు ఆయనకుతోడు కరణం, కొంత జనమూనూ? యెవడు మాత్రం తప్పేం తిన్నాడని ఈ పనులు లింపేసి? అన్నీ మనవనుకోవటమే. జరగి వచ్చేదేం లేదు!" విస్పష్టంగా అన్నాడు ఏసు.

"పోనీలే మావా! ఇప్పుడెందుకయ్యా ప్పీ ఇంకేమైనా చెప్పు!" ఏసు జుట్టులోనికి వేళ్ళు పోనిచ్చి చెరుపుతూ అంది రామి.

ఏం చెప్పమంటావే! నిన్ను సూత్రం చూసే నాలా అలా ఉండిపో బుద్దేస్తుంది" రామిని ఒళ్ళోకి లాక్కున్నాడు ఏసు.

"అయ్యో! ఆ ఎదవ పనే వొద్దన్నాను. ఏంటా పొందిర వదులు" ఏసు గుండెల మీద రెండు చేతులూ వేసి వెనక్కినెడుతూ అంది రామి.

కాని ఏసు తన రెండు చేతులతో రామిని బలంగా చుట్టేసి కదలనివ్వలేదు.

"అబ్బా వదలమంటేనూ"

"విన్నాదలడానికేంటే నేనుండి"

"ప్చ్, వదులు మావా, చెప్తే వినవు అదేం ఖర్మమో గాని..." వినుగు నటిస్తూనే అతని కౌగిలిలో ఒదిగిపోయిందిరామి.

క్షణాలు గడిచిపోతున్నాయి,

వున్నట్టుండి వక్కనే పడేసిన తన కర్రందుకొని చిటాదుగారూర్చున్నాడు ఏసు

"ఏంటి మావా! అ పులికి పాటు' రామి మొహంమీద విడుతున్నట్టు వరిచేసు కలుగూ అంది,

"ష్!" అంటూ ఆమె నోటిమీద చెయ్యడ్డు పెట్టాడు ఏసు.

రామి కిక్కురుమనకుండా ఉండిపోయింది ఏదో తెలియని భయం ఉద్విగ్నత ఆమె నావహించాయి. ఏసు భుజాల మీదుగా తన రెండు చేతులూ పోనిచ్చి అతన్ని అంటుకుపోయి ఆ మసక చీకటిలో నుంచి వీధి వైపుకు చూపులు సారించింది రామి

నలుగురు వ్యక్తులు ఒకరి వెనకగా ఒకరు కొంచెం అవతలగా వెళుతుండటం కనిపించింది.

రామి ముక్కులు ఎగపీల్చింది. "హు! అబ్బా కిరసనాయిలు కంపు' అంది.

"వూ" అన్నాడు విసీ వినబడనట్లు ఏసు.

రామి మనస్సులో ఒక్కసారి మెరుపు మెరిసినట్టు అయింది. "మావా! విన్న మన వాళ్ళు ఊరన్నదిరం వోళ్ళ ఇంటిదగ్గర వేసిన గొడవకి ఏమన్నా వెయ్యత్తన్నారేమో ఉండు నారాయుడితో చెప్పొస్తా." అంటూ రామి అక్కణ్ణుంచి పరుగెత్తింది,

ఏసుకి ఏం చేయాలో అర్థం కాలేదు, రామి కిరసనాయిలు వాసన అనడంతోనే పనికి అర్థమయి పోయింది, ఇది వీరభద్రం తనే పని.

తనుకూడా వాళ్ళని అడ్డు కొట్టొచ్చు. కాని ఊరభద్రం మాట, తనమీద మండి పడతారేమో! మరి తన జనం ఇళ్ళు తగలబెట్టేస్తుంటే చూస్తూ వూరుకోటమేనా తనంత చేతగానివాడా? తనంత పౌరుషం లేదివాడా? తనంత దిగజారిపోయాడా?

ఆవేశంతో ఏసు చేయి కర్రమీద బిగుసుకుంది, రామి అక్కడికి నారాయుడు, మరో ఇద్దరు కుర్రాళ్ళతో వచ్చింది.

"ఒరేయ్ నారాయుడు? పద!' అంటూ నారాయుడు భుజంమీద చేయి తట్టాడు ఏసు.

"సువ్వు!..."

"ఊఁ, ఏసునే, తొందరగా నడూ!" అంటూ గబగబ అడుగులు ముందుకేశాడు,

దూరంగా కొంతమంది మనుషుల గుంపుని చూశాడు, వీధి లాంతరు వెలుగులో వాళ్ళ చేతుల్లో కర్రలు, కిరసనాయిలు డబ్బాలు.

నారాయుడి కళ్ళుకోపంతో ఎరుపెక్కాయి. "రేయ్ ఆగండెహే .." అంటూనే కర్రెత్తి ముందుకు పరుగెత్తాడు, ఏసు, మిగతా ఇద్దరు కుర్రాళ్ళు కూడా కర్రలు తాటి చేసుకొని ముందుకు పరుగెత్తారు,

అవతలి మనుషులకి అర్థమైపోయింది, తాము పరుగెత్తినా వాళ్ళు వదలరు. 'రేయ్ కోటీ! ఏసెయ్!" అరుస్తూ అన్నాడు సింహాద్రి,

"అన్ని తగలెయ్యడానికి కొన్నర్రా! మీ వున్నె తెగదేస్తాంరా!" అంటూ ఏసు, నారాయుడు వాళ్ళమీదకి విరుచుకు పడ్డారు.

కర్రలు వటావటా మోగుతున్నాయి, అంకా, అరుపులు. కేకలు. గందరగోళం. వీటితో ఇళ్ళలో జనం బయటికొచ్చారు, జనం బయటికి రావటంతో ఇక లాభం లేదని కోటిగాడు వెనక్కి తిరిగి "రేయ్ పదిగెత్తండిరా!" అంటూ చేలకి అడ్డం పడ్డాడు. సింహాద్రి ఇకా వాడి మనుషులూ కూడా కోటిగాణ్ణి అనుసరించారు,

"పారిపోయారు పిరిగ్గాడ్లెలు!" పళ్ళు నూరుతో అన్నాడు, నారాయుడు.

* * *

రోజులు గడుస్తున్నాయ్, ప్రభాకరానికి ఏం చేయాలో అర్థం కావటం లేదు, రిజల్టు వచ్చిందగ్గర్నుంచి ఉద్యోగ ప్రయత్నం మొదలెట్టాడు. కనీసం లోకల్ గా కూడా ఎక్కడ ముక్కుసూటిగా పోయే ప్రభాకరానికి ఉద్యోగం సంపాయించుకోవడం చాలా కష్టమే అయింది, అప్పటికి చాలా ఇంటర్వ్యూలు అయ్యాయి అవుతున్నాయి అవి తనకి రాకపోవటమూ జరిగింది.

ప్రభాకరంలో విపరీతమైన కసి ప్రారంభమైంది, ఎక్కడుండి ఈ పరిస్థితికి మూలం! తనలాగే అనేక వందలు వేలమంది. అతనికి పిచ్చెత్తిపోతుంది.

మధ్యాహ్నం రెండు గంటలయ్యేసరికి ఇంట్లోకి అడుగు పెట్టాడు.

జానకిచ్చిన మంచినీళ్లు తాగి అడిగాడు ప్రభాకరం, "లీల, విజయ ఏరీ అత్తయ్యా?" అని,

"ఆ గదిలో వున్నారుగాని, వెళ్ళిన పనేమైంది?" జానకి ప్రశ్నించింది

"ఏముంటుందత్తయ్యా! మామూలే!" నిట్టూర్చాడు ప్రభాకరం.

"ఏమిటోనయ్యా! ఈ ఉద్యోగాల సంగతి నాకేం అంతుబట్టటంలేదు, అయినా నీకీ జానకీ ఆ మెండుకయ్యా కాస్త చేపదగ్గర నెంత పొలం వుంది. దిగ్గుండి సాగు చేయించుకుంటే హాయిగా నీ కడుపు నిండొచ్చు. పల్లెటూరి కెళ్ళినా చిన్నతనం కాదులే" జానకి హితవు చెప్పింది.

"ఛ! పల్లెటూరని కాదత్తయ్యా! పొలం పనులు నాకు మరీ అంత కొత్తవి కాదు – కానీ ఎటుతిరిగీ చేసేవాళ్ళు చేస్తున్నారుగా అని' నసిగాడు ప్రభాకరం

జానకి "అయ్యో! నువ్వు భోజనం చేయలేదన్న సంగతే మరచిపోయానురా. వడ్డిస్తాను" అంది.

ప్రభాకరం భోజనానికి లేచాడు.

ఆ రోజు రాత్రి కామేశ్వరరావు వున్నప్పుడు ఈ విషయమే చర్చకు వచ్చింది.

'నువ్వు అక్కడికి వెళ్ళుండటమే మంచిదిరా కొత్త అన్ని విషయాలూ తెలిసినవాడివి పదిమందికీ చెప్పగలవాడివి, కలిసి పోగలవు ఎటుతిరిగీ నువ్వు ఉద్యోగం చేసి ఉద్ధరించేది మాత్రం ఏముంది" అన్నాడు కామేశ్వరరావు

'సరే మామయ్యా నువ్వు చెప్పిందే బాగున్నట్టుంది" అన్నాడు ప్రభాకరం వాలొ చనగా.

14

అప్పుడే ఇంట్లోకి అడుగు పెట్టిన కరణాన్ని చిరునవ్వుతో ఆహ్వానించాడు జగన్నాధరావు

మాటల్లో పడిన తర్వాత అడిగాడు కరణం "అమ్మాయి మాటేం చేశారండీ" అంటూ

"ఏం మాటయ్యా?" ఏమీ అర్థంకానట్టే అన్నాడు జగన్నాథం.

"అయ్యో! మరీ అంత అమాయకం తింటున్నారేమండి! ఎదిగిన ఆడపిల్ల ఇంట వుంది. అందునా పై చదువు చదువుకొంది. ఆస్తి, అంతస్తు అన్నింటా తగిన సంబంధం ఎందు చెయ్యద్దుటండి!" నొక్కం ఎగబీల్చి ధాటిగా అన్నాడు కరణం.

"మీకే పెళ్ళికి వేరయ్య ఉద్యోగమెప్పటిమండి కరణంగారూ" వేళాకోళంగా అంది నీలవేణి.

"అమ్మాయి హోదా బాడినా, అవహోదా బాడినా మరేం వరవాలేదు ఈచుట్టుపక్కల పదూళ్ళలో ఏ పెద్దింటి వారికయినా సంబంధ వ్యవహారాలు సజావుగా చూడవలసిన వాణ్ని. అందువల్ల అమ్మాయిగారికి ఇహం తక్కువ సంబంధం..."

'నాకు మరేం చూడనక్కర్లేదండి, నేను చూసుకోగలను" అనేసి తన గదిలోకి వెళ్ళిపోయి తలుపులు భడాల్న వేసింది.

"చిన్నపిల్ల..." వద్దువాటుగా సవ్వేశాడు జనార్దనరావు.

"వయసు పిల్లలు ఆమాత్రం వుండాలెండి"

"ఇంతకీ మీరొచ్చిన పని చెప్పారుకాదు"

"అదా...రేపు కోతలవాటికి కూలివిషయం ఏమనుకుంటున్నారు..." కరణం లౌకికం ప్రదర్శించాడు.

"అదేం అలా అడిగారు...!"

"ఏం లేదు. ప్రొద్దున్న వీరభద్రంగారింటికెళితే..రేపటి కోతలకి కూలి పెంచందే లాభం లేదంటున్నారు గూడెం జనం అని తెలిసింది అందువల్ల..."

"మీరొచ్చారు ఇంతకీ మీకా విషయంలో ఏం తొందర! వీరభద్రం అడగమన్నాడా?'

"అమ్మమ్మ – అయనెందుకడుగుతారండీ! పోయిన రెండేళ్ళనాడేగా కూలి విషయం గొడవైంది. మీకేమయినా సంగతెలుసునేమోనని...అందువల్ల..."

"మొన్న నెప్పుడో నాయుడు కలిసించి అన్నారు. కూలి పెంచాలని అడుగుదా మనుకుంటున్నామని!"

"మరి మీరేం చెప్పారు"

"వాళ్ళకేం — కోతలు వెళ్ళనివ్వండి అన్నా.."

"అయ్యా మీరలాఅంటే ఇంకా వాళ్ళాగుతారండి మళ్ళీ యింకో రగడ..."

"కరణంగారూ యీ తగదాలు వాళ్ళు తెచ్చినవి కావు – అహంకారంతో కొందరు సృష్టిస్తున్నవి..." జగన్నాథరావు మాటల్లో కించిత్కోపం తొంగి చూసింది

"చిత్తం..వస్తానండీ వసుండి" కరణం అక్కణ్ణించి తప్పుకున్నాడు.

"ఎందుకు నాన్నా మీరాయన్ని యిక్కడికి రానిస్తారు' నీలవేణి వచ్చి తండ్రి ప్రక్కన కూచుంటూ అంది.

'ఊరి కరణం వచ్చి కూచుంటే ఎలా పొమ్మంటాం తల్లీ" నవ్వుతూ అన్నాడు జగన్నాధం.

"వట్టి కక్కు మనిషి నాన్నా" అక్కడి కబురు యిక్కడికి యిక్కడి కబుర్లక్కడికి చేసేస్తుంటాడు. నీలవేణి చిరాకు చూపించింది

"ఒక్కొక్కరి స్వభావం అలాంటిది! దానికి మనం ఏం చేస్తాం"

నీలవేణి మాట్లాడలేదు.

"కరణం సంగతి కేంగాని, నీ పెళ్ళి సంగతి చెప్పమ్మా"

"ఏం చెప్పమంటావు నాన్నా!"

"అదే నీకెలాంటి వ్యక్తి వస్తేబాగో, ఎలాగుండాలో' ... ఇంకా" జగన్నాధరావుని పూర్తిగా మాట్లాడనివ్వలేదు నీలవేణి

"చాలు చాలు నాన్నా నేను మీరు తెచ్చిన వాణ్ణే చేసుకోవాలా ఏం" అల్లరిగా అంది నీలవేణి

"ఊహూ ... నీకు నచ్చిన వాణ్ణే పోనీ ఎవరయినా వుంటె చెప్పమ్మా నాకు తిరిగే శ్రమ తప్పుతుంది!"

"పో నాన్నా! మీరుమరీను" విసుక్కుంది నీలవేణి

"వంటగదిలోంచి తడిచేతులు కొంగుకి తుడుచుకుంటూ "ఏంటది మీ ముద్దుల కూతురితో ముచ్చట్లేనా – మా సంగతి చూసేదేమన్నా వుందా" అంటూ అక్కడకొచ్చింది పార్వతమ్మ.

"ఏమేవ్' కూర్చున్న చోటనుండి కదలకుండానే భార్య వేపు చూడకుండానే అన్నారు జగన్నాథంగారు.

"ఇంకేం సంగతుంటుందండీ అమ్మాయి పెళ్ళి.

"అబ్బ! మళ్ళీ మొదలు" అమ్మా! రోజూ కాకపోతేనా ఈ సంగతి మాట్లాడందే వుండలేవేం?" నీలవేణి విసుక్కుంది.

"అలా చెప్పుతల్లీ మీ అమ్మకి"వరిహాసం చేశారు జగన్నాథంగారు.

"అంటుంది ఎందుకనదూ! అంతా తండ్రిదారిమరి" పార్వతమ్మ దెప్పి పొడుపుగా అంది.

"లేకపోతే మేనమామలా రమ్మంటావా ఏం?"

"మా తమ్ముళ్ళకేం" పొగడ్చింది పార్వతమ్మ.

"పట్నంలో పేకాట క్లబ్బుల్ని అడిగితే తెలుస్తుంది" అమాటంటే పార్వతమ్మగారికి కోపం రెచ్చిపోయి మరి మాట్లాడలేదని ఆయనకి తెలుసు,

"ఇదిగోండి మళ్ళీ చెప్తున్నా మా పుట్టింటికి సంగతెత్తారంటే బావుండదు?" ముక్కుపుటాలు అదురుతుండగా విసవిసా అక్కడినుంచి వెళ్ళిపోయింది పార్వతమ్మ.

"అమ్మకి భలేకోపం నాన్నా"

తండ్రీ కూతుళ్ళిద్దరూ పకపకా నవ్వారు.

ప్రభాకరానికి ఏ పనీ లేకుండా కూర్చోవడమంటే చాలా విసుగ్గావుంది, అటుకదులూ అయిపోయింది. ఇటు వుద్యోగమూ లేదు. ఫ్రెండ్సుతో మాట్లాడుతూ ఊరికే అలా ఎన్నాళ్ళని తిరగడం! పైగా తనకి తిరగటం అంతగా అలవాటులేదు, పోనీ యింట్లో కూడా మాట్లాడేందుకెవరూ వుండరు. విజయేమో కాలేజీకి వెళిపోతుంది. లీల అత్తయ్యకి సాయపడటమో! పక్కింటిపిల్లలతో ఆడటమో చేస్తుంటుంది

'తను ఊరెళ్ళిపోతే" యీ ఆలోచన తన మనస్సుని పురుగులా తొలిచేస్తుంది. తనకు తెలుసు ఆ గ్రామం వాతావరణం అంత మంచిదికాదని! వీరభద్రం చేతుల్లో చిక్కి ఆ జనం నలిగిపోతున్నారు. జగన్నాధరావు లాంటి వాళ్ళు కొద్దిమందివున్నా అన్నిరకాల పలుకుబడ్లూ, హంగులూవున్న వీరభద్రానికి ఎవరూ అడ్డు నిలువలేకపోతున్నారు.

ప్రభాకరానికి తాను ఎస్సెల్సీ చదివే రోజుల్లో సంక్రాంతి సెలవులకి కొన్నముందు ఆ పూట వెళ్ళినప్పుడు జరిగిన సంఘటన కళ్ళముందు మెదిలింది.

* * *

"ఎవరూ చేలోకి దిగటానికి వీలులేదు! కోటిగాడి కేకకి కొడవళ్ళు పుచ్చుకొని చేలోకి దిగబోతున్న జనం ఉలిక్కి పడి ఆగారు

ఎదురుగా పాతికమంది మనుషులు — వాళ్ళ చేతుల్లో కర్రలు, కొందరి చేతుల్లో రివెలు.

"ఏం, ఎందుకని!" రామి తండ్రి వీరయ్య అడిగాడు

"ఇది మా అయ్యగారి యీరని గనక! యీ చేను మాది. పెత్తనం అయన్ది గనక తెలిసిందా" సింహాద్రి రెచ్చిపోయి అన్నాడు

'ఇదేవాడు ఆయన యీరనయింది రా కోటిగా, ఇది బంజరు-సాగుకు దిగినప్పుడే కరణంగారికి చెప్పుకున్నాం" వీరయ్య రెండడుగులు ముందుకువేసి అన్నాడు.

"అయ్యన్నీ మాకేం తెల్దు – మరేదిగా యీడ్నుంచి ఎల్లిపోండి లేకుంటే పుచ్చె లెగుర్తాయ్" అబ్బ చరిచాడు కోటిగాడు

ఓరెలా ఎదవ నాయాల వూరోళ్ళ మోచేలకింద ఎంగిలి పీక్కుంటాగే ఇక్కడి కొచ్చి మమ్మల్ని బెదిరించటం? అని దూకొండించి పుమ్మేశాడు వీరయ్య.

"రేయ్ కోటి! ఆడిలు చూసుకుని ఎగిరి పడమాక – నీ అంతోటి మొగాడు లేడని మిడిసి పోతున్నావేవో? దెబ్బకి గింకరాలు తగగాలి," మిడుమిడులాడే పడుచులో వున్న నారాయుడి గొంతు టంగు మంది.

"ఇంకా నూత్తారేంరా సన్నాసుల్లారా! ఒక్కొక్కడి దుమ్ము దులపక" దూరంగా నిలబడ్డ వెంకటాచారి గొంతు వినబడింది.

కాని వీరభద్రం మనుషులు పట్టుమని పాతికమందిలేరు – కాని గూడెం జనం. సంఖ్య పెద్దది – విశ్వాసం గొప్పది. తమది న్యాయం అనే నమ్మకం. కోటిగాణ్ని వాడితో వచ్చిన మనుషుల్ని చితకదన్ని తరిమేశారు. కోతలు ముగిశాయి.

ఈ ఘటన వీరభద్రం గుండెల్ని పెంవేస్తూనే వుంది. పోలీసులకి కబురంపి అందర్నీ బొక్కలో తోయించొచ్చు, కాని తన "కసి" తీరుతుందా?

వెంకటాచారిని పిలిచి మంతనాలు జరిపాడు. భోగి పండుగ రేపనగా, కిరాయిజనం పాపాపీరాలు వీరభద్రం లోగిలంతా నిండిపోయాయి. మరుపటిరోజు వుదయానికి గూడెంలో భోగిమంటలుకాదు వూరిజనం చూసింది: కాలుతున్న గుడిసెల్ని, కాళ్ళు విరిగిన, నెత్తురుకారే దెబ్బలుతిన్న జనాన్ని

పొద్దున్న అందరితోపాటు ఆ విషయం విని, చూసిన ప్రభాకరానికి కోపంతో గుండెలు మండిపోయాయి. అయితే ఏం చెయ్యాలి? తనేం చేయగలడు?

ఊళ్ళోవున్న కుర్రాళ్ళని, తనకు తెలిసిన వాళ్ళని కూడగట్టుకొని చందాలు పోగుచేశాడు. ఇంటింటికి తిరిగి ధాన్యం పోగు చేసి గూడెం జనాన్ని ఆదుకునేలా చేశాడు

'అప్పుడు నావల్లకే నేను పోతాను ఈనాటి రోజులు గతంలోలాగా లేవు. ఇప్పుడా బడుగు జనాన్ని తీర్చిదిద్దటానికి, వాళ్ళజీవితం ముందడుగు వేయించడానికి అవకాశాలు పెరిగాయి. వెళ్ళాలి. నావూ రెళ్ళాలి" మనసులో గట్టిగా అనుకున్నాడు ప్రభాకరం

"నీకేదో ఉత్తరం వచ్చిందన్నయ్యా" అంటూ లీల వీధిలోనే పోస్టుమన్ దగ్గర అందుకున్న ఉత్తరాన్ని అందించింది ప్రభాకరానికి

"ఎక్కణ్ణించి లీలా" ఉత్తరం అందుకుంటూ అడిగాడు.

"ఏమో నే చూళ్ళేదు".

[సశేషం]

వైద్యవిజ్ఞానం

కేన్సరు - (7)

23. అంధనాళము

సిరమ్ : దీనినుండియే పెద్దప్రేగు ప్రారంభమగును, ఇందు కాన్సరు తరుచుగ సంభవించును, చిన్నప్రేగు అంతమగు చోటు ఉండుటవలన కూడ దీనినుండి సన్నటి పేగువలె 3 4 అంగుళముల పొడవున వుండును. కనుక అంధనాళములోనికాన్సరు అస్పష్ట లక్షణముల వలనను, వైద్యుని చేతికి లోపం గడ్డవలె తగులుట చేతను రోగము ఉండుటవు దీర్ఘవ్యాధివలన కలిగినదిగా భావింతురు. ఎమిటిక్ అంధనాళము కూడ లక్షణములలో అంధనాళపు కాన్సరుమ అనుకరించును. అదేవిధముగా అంధనాళపు క్షయ జబ్బువలన కూడ అవే లక్షణములు కలుగవచ్చును ఒక్కరోజులో రోగనిర్ధారణ కాదేవని రోగి భావించరాదు శస్త్రచికిత్స వలన గాని రోగము నిర్ధారణ కావచ్చును.

24. పురీష నాళము

జీర్ణకోశపు కాన్సర్ వ్యాధిలో నూటికి డెబ్బదియైదు శాతము పురీష నాళములో బయలుదేరునవే. పొత్తికడుపులో నొప్పి ఆసనమునుండి రక్తము పోవుట తరచు విరేచనమగుచుండుట దీని లక్షణములు. పురీషనాళము పరీక్ష చేసినప్పుడు మూలకంఠ యున్నటుల కనుగొనవచ్చును కాని దాని పైభాగమున నున్న కాన్సర్ యీ మూలకంఠకు కారణమని తెలియక మూలకంఠకు చికిత్స చేయుదురు. రోగమును ముదరబెట్టుదురు ఎమినా వలన ఇప్పటికూడా ఎమి పోవును కలుగచేయవచ్చును.

బయాప్సివలన రోగనిర్ధారణ యగును ప్రాథమ్యము జరిగిన కాలేయము, అంత్రవేష్టనము మున్నగు అవయవములన్నిటిలోను యీ కాన్సరు ద్వితీయాలు ప్రవేశించును. అప్పుడు చేయగలిగిన చికిత్స యుండదు విరేచనము సన్నముగా వచ్చుచున్నదని గాని, ఒకవక్క నొక్కు పడినట్లున్నదని గాని రోగి గ్రహించిన వెంటనే పురీష నాళమును పూర్తిగా పరీక్ష చేయించుకొన వలయును.

25. మూత్ర జననేంద్రియ భాగములు

1. మూత్రపిండము మూత్రకోశములో కాన్సరు పిల్లలలో గాని, వృద్ధులలో గాని కలుగవచ్చును. పిల్లలలో కలుగు కాన్సరులలో ఇది హెచ్చుగ నుండును. పొట్ట క్రిందినలె చేతికి తగులును. మూత్రములో రక్తము హెచ్చుగ పోవచ్చును. [illegible] శస్త్ర చికిత్స చేయుటవరకు కూడ [illegible] పోవచ్చును

ముసలివారిలో మూత్రకోశ కాన్సరు లక్షణములు అస్పష్టమైనవిగా నుండును. పరీక్షలు చేయనిదే నిర్ధారణ చేయలేరు మూత్రకోశములోని రాళ్లు కూడ యీ లక్షణములనే కలిగియుండును. పిల్లలలోవలె ముదురును లలో చేతికి తగులు కంతియుండదు రోగము ముదిరిన తరువాతగాని పరీక్షలో చేతికి తగులదు. ఊపిరి తిత్తులలో యీ కాన్సరు ద్వితీయాలు ప్రవేశించును.

2. మూత్రాశయము

చికిత్సకు లొంగని మూత్రాశయపు తెగులు, మూత్రములో రక్తము పోవుట దీని లక్షణములు, మూత్రాశయ దర్శనితో చూడవచ్చును, బయాప్సి చేసినగాని రోగనిర్ధారణకాదు, షిష్టోసోమియాసిస్ హెచ్చుగ నున్న ఈజిప్టు దేశములో మూత్రాశయ కాన్సరు చాల హెచ్చు. ఈ క్రిమియే(పరాన్నజీవి) యీ కాన్సరుకు చాల వరకు కారణముగ తోచుచున్నది. సూక్ష్మాంకుర కంతి (పాపిలోమ)కూడ కాన్సరువృద్ధికి కారణము.

3. పౌరుష గ్రంథి. మూత్ర విసర్జనలో బాధ, అడ్డు కలుగుట. మూత్ర విసర్జనకు తరచు అనుమానము కలుగుట, తొందర చేయుట, చాలాసార్లు మూత్రము పోవుట మూత్ర విసర్జన నిలిచి పోవుట, మున్నగునవన్నియు పౌరుషగ్రంధి కాన్సర్ లక్షణములు పౌరుషగ్రంధి మూత్రాశయమునకు క్రిందిభాగమున పురుషులలో మూత్రము ఉండును. కాన్సరువలన నడుము నొప్పి, ఆసననాడి వెంబడి నొప్పి, (సయాటిక) కలుగవచ్చును ఆసనమున వ్రేలిని పరీక్ష చేయుదురు బయాప్సి వలన రోగ నిర్ధారణ చేయనగును, ప్రథమ దశలో శస్త్ర చికిత్స నివారణ కలుగ జేయును. అసాధ్యమయిన ఎముకలలో ద్వితీయములు బయలుదేరును.

నిర్వహణ
డా॥ బి. వి. ఎల్. ఎన్. రాజు
డా॥ జి. సోమరాజు

4 మేహనము. మేఢమణి: మేహనపు కాన్సరు మేఢమణిలోనే కలుగును. సున్తీ అపరేషను చేయించుకొనని వారిలోనే కాన్సరు బయలుదేరును. మహమ్మదీయులలో ఈ కాన్సరు లేదు. దీనికి సున్తీ కారణము. మేఢమును కప్పియుండు చర్మము చివర మూసుకొనియుండిన ఏందకరడి మేఢమును శుభ్రపరచు అవకాశము లేకుండును ఈ చర్మముక్రింద ఏర్పడు తెల్లటి (స్మెగ్మ) పదార్థము మేఢమును ఎల్లవేళల తడుపుచున్నట్లు, వరదయానట్లు చేయును బొగ్గుమసి చర్మముపై విరిగ్గము దాయి చెందిన ఆ చర్మములో కాన్సరు బయలుదేరునని తెలుసుకొంటిమి. అదేవిధముగ ఈ తెల్లటి పదార్థము (స్మెగ్మ) నిత్యము మేఢమును, దానిని కప్పుచుండు చర్మపు లోని భాగమును వరదయానట్లు చేయును. నిరంతరము యిట్లు వరదయుట కాన్సరు బయలుదేరుటకు దోహదము చేయును కనుక మేఢమణిపై కాన్సరు బయలుదేరును. పుండు బయలుదేరి చర్మము మేఢమణికి అంటుకొనును, ప్రథమదశలో ఎవిధమగునొప్పి లేకపోవుటచే రోగి దానిని అశ్రద్ధ చేయును రోగము ముదిరిన తరువాత మూత్ర విసర్జనలో మంట, మేఢమణిలో నొప్పి, (ప్రసేకము యుర్ద్రిత)నకు కాన్సరు ప్రాకుట వలన రక్తస్రావము కలుగుచుండును చాలకాలము వరకు ద్వితీయాలు లేక కాన్సరు అచ్చటనే పెరుగును. రోగ నిర్ధారణ సులువు ప్రథమ దశలో శస్త్ర చికిత్సవలన రోగనిర్మూలనము చేయవచ్చును. మన ఇన్ని ఆచారముల ప్రభావము కాన్సరు వ్యాధిపై ఎంతగనో యున్నది. చిన్నను సీ అపరేషను చేయుట వలన, భయంకరమగు కాన్సరు వ్యాధి మేఢమణిలో రాకుండ నివారింపవచ్చుననది నిత్య సత్యము. కాన్సరు నివారణోపాయములో అనుసరింప తగిన పద్ధతి ప్రధాన మయినది, అతి సులువు అయినది.

5. ముష్కాలు: ముష్కాలలో కాన్సరు అరుదయినవే, ముష్కాలలో బయలుదేరు కంతులలో 90 శాతము కాన్సరుకు సంబంధించినవే. ఇవి అన్నియు ముష్కాలను గట్టిబడి పెరుగునట్లు చేయును బాధ యుండదు. స్పర్శజ్ఞానము నశించును. ముష్కాలను నొక్కినప్పుడు స్పర్శజ్ఞానము నశించును. కనుక రోగి అశ్రద్ధ చేయును వరిబీజమని తలంచి మోసపోవును పరిసర లోషగ్రంధులలోను, ఊపిరితిత్తులలోను ద్వితీయాలు బయలుదేరిన పెదక చికిత్స అనవసరము ముష్కకోశమునకు చేరని ముష్కాలలోను, యుదర్ప్రా వృష్ఠకతో కడుపులో యుండు ముష్కాలలోను కాన్సరు బయలుదేరును. ద్వితీయాలు లేని ప్రథమదశలో శస్త్రచికిత్స రోగనిర్మూలనము చేయును.

VI స్త్రీ బీజ కోశము: బీజకోశము నందలి కాన్సరు అస్పష్టమైన లక్షణములు కలిగియుండును. పొత్తికడుపులో బాధ, స్త్రీమతము లేకుండుట, కంతి యోనినుండి స్రావాలు (తెల్లబట్ట) హెచ్చుగ నుండును. రక్తస్రావము కూడ యుండును జలోదరము బయలుదేరును ప్రథమ దశలో నిర్ధారణ కావలయును శస్త్రచికిత్సలో గాని తెలియకపోవచ్చును శస్త్రచికిత్స ప్రథమ దశలో చేసిన రోగనిర్మూలన జరుగును.

పరిచయం

అసమాన బలాఢ్యుడు
శ్యామకాంత బెనర్జీ

18 వ శతాబ్దం రెండవ భాగంలోనూ 19వ శతాబ్దం ప్రారంభ భాగంలోను భారత దేశంలో తిరుగులేని బలవంతులు, వస్తాదులు వున్నారు. యితర దేశాల వాళ్ళు ఈర్ష్యపడి, గోల పెట్టాడు ఒక్క ఇండియాలో ఇంతమంది ఒకరి తరువాత ఒకరు ఎలా తయారవుతున్నారా అని ఆశ్చర్య పోయారు

అటువంటి బలవంతులలో శ్యామకాంత బెనర్జీ ఒకడు పులినోట్లో తలదూర్చే ఫీట్, యిటువంటి సాహస కార్యం ఈ భూప్రపంచంలో మొదట చేసిన వ్యక్తియితడే, బెంగాల్ లో యిప్పటికీ యితని గురించి చెప్పుకుంటూ వుంటారు, అన్నసరం ధాగా, ధూర్చ్చ బెంగాల్ అప్పటి రోజులలో ఒకరినిమించిన వారొకరున్నారు, బెంగాలీలో ఇతడు పెద్ద పులులను పెంచటంలో అందెవేసిన చేయి, బెంగాల్ లో పులులను పెంచిన మొదటివాడు.

బాట్నారో వట్టి చేతులతో ఒక పులిని పట్టుకుని ఆపాదు. రెండు బల్లల మీద ఒక దానిమీద తల, రెండవ దానిమీద కాళ్ళు పెట్టి వెల్లకిలా పడుకుండేవాడు. శరీర మధ్య అంతా ఏ ఆధారం లేకుండగా వుండేవాడు. అంతేగాక బరువు కూడా పెట్టేవాడు. దాని మీద పెద్ద పెద్ద రాళ్ళు పెట్టి పగులగొట్టే వాడు. దీనిని రామమూర్తి ప్రదర్శనలు చేశారు.

పులి వున్న బోనులోకెళ్ళి దగ్గరకు పిలిచి దాని కాళ్ళు తన భుజాలమీద పెట్టించి నోరు తెరిచి తలంతా దానినోట్లోకి పెట్టి తరువాత తీసేవాడు యిలా చేసేటప్పుడు ఏవిధమైన రక్షణా వుండేది కాదు

ఏ రక్షణా లేకుండగానే రెండు పులులు ఒక చిరుతపులి వున్న బోనులో కూర్చుండే వాడు అందులో ఒకటి అంతకు ముందు మనుష్యులను తినేపులి.

బెనర్జీ 1918 లో మరణించారు

— వెంపటి ఉమామహేశ్వరం

వింతలు – విశేషాలు

ఒకే దెబ్బకి రెండుపిట్టలు

జపాన్ లోని ఓసాకా నగరంలో వున్నట్టుండి దొంగతనాలు ఎక్కువై పోయాయి దాంతో "బర్గ్లర్ అలారమ్స్"కి డిమాండ్ బాగా పెరిగిపోయిందట. అలారమ్స్ బాగా అమ్ముడవుతున్నాయి, దొంగతనాలూ పెరుగుతున్నాయి. చిట్ట చివరకి పోలీసులు ఎలాగైతేనేం దొంగని అరెస్టు చేశారు ఇంతకీ ఆ దొంగ ఎవరో కాదు, అలారాలు అమ్మే వ్యాపారి "ఒక పక్క అలారాలు అమ్ముతూ మరోపక్క దొంగతనాలు చేయడం తేలిక, ఒకే దెబ్బకి రెండుపిట్టలు అని ఆ దొంగ ఒప్పేసుకున్నాట్ట.

దోపిడీల నివారణకు కొత్త పరికరం

అమెరికాలో అంతకంతకూ ఎక్కువవుతున్న బ్యాంకు దొంగతనాల్ని అరికట్టడానికి అమెరికా రక్షణ సంస్థ ఒక కొత్త సాధనాన్ని రూపొందించింది. అదొక చిన్న ఎలక్ట్రానిక్ పరికరం. చూడటానికి కరెన్సీ నోట్ల కట్టలా వుంది. దొంగాడు దాన్ని ముట్టుకుంటే వెంటనే దానిలోంచి పొగ, బాష్పవాయువు, ఒక జిగురులాంటి పదార్థాన్ని దొంగ ముఖంమీద వెదజల్లుతుంది.

'న్యూ టైమ్స్'

సుఖవ్యాధులకు ఉత్తమమైన వైద్యం!



హస్తప్రయోగం,అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి,.శుక్లనష్టము, నపుంసకత్వము,హెర్నియా, చర్మవ్యాధులు,పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును. వరిబీజము(బుడ్డ),మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ.రండి.

డా॥ దేవర, పోస్ట్ 551,
[illegible] తెనాలి.
[illegible] మద్రాసు-17.

కొనుగోలుదారుల భద్రతే మా లక్ష్యం!

లక్ష్మీ జనరల్ స్టోర్స్
[illegible] విజయవాడ-2.

నవ్యత, నాణ్యత, గ్యారంటీ!
వెండిజరీ పట్టుచీరెల
సప్లయి మా ప్రత్యేకత!

ఇంటిపని వల్ల మీరు అలిసిపోయినప్పుడు...

గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

గ్లాక్సోస్-డితో నిముషాల్లో తాజాగా తయారు అవండి. రుచికరమైన చల్లని నీటిలో, టీలో, కాఫీలో, పళ్ళ రసంలో, లేదా దానంతట దానినే తీసుకోవచ్చును మీరు రోజంతా సతమతమయ్యే యింటి పనులను తట్టుకోవటానికి యిది మీకు సహాయపడుతుంది. దీన్ని మీరు పొద్దున్నా, మధ్యాహ్నం మర్చి తీసుకోండి.

శరీరాన్ని నిముషాల్లో శక్తివంతం చేస్తుంది

గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

dCP/GL/33/Tel

Latest Books in Mathematics

S. No.	Author	Title	Price Rs ps.
1.	Ya. B. Zeldovich	Higher Mathematics for Beginners	8-00
2.	V. Lidsky	Problems in Elementary Mathematics	8-75
3.	G. Dorofeev	Elementary Mathematics	10-00
4.	P. P. Korovkin	Inequalities	1-30
5.	I. M. Sobol	The Monte Carlo Method	1-00
6.	N. M. Beskin	Dividing A segment in a Given Ration	1-25
7.	M. Vygodsky	Elementary Mathematics	9-50
8.	M. Vygodsky	Higher Mathematics	12-00
9.	V. P. Monorksy	Problems in Higher Mathematics	8-25
10.	N. Antonov	Problems in Elementary Mathematics for Home Study	6-50
11.	P. Andreev	Geometry	3-80
12.	A. Kutepov	Problems in Geometry	5-50
13.	A. T. Chahiy	Descriptive Geometry	5-00
14.	D. Dletenik	Problems in Analytic Geometry	3-90
15.	V. Z. Krechmar	A Problem book in Algebra	10-00
16.	A. Kurosh	Higher Algebra	9-00
17.	N. V. Efimov B. R. Rozendorn	Linear Algebra and Multi - Dimensional Geometry	12-00
18.	N.V. Kopchenova	Computational Mathematics	9-25
19.	N. Vilenkin	Combinatorial Mathematics	7-40
20.	N. Piskunov	Differential and Integral Calculus Vol -I & II	10-40
21.	A. F. Bermant	Mathematical Analysis	19-50
22.		Problems in Mathematical Analysis	10-00
23.	M. Krasnov	Problems and Exercises in Integral Equations	5-00
24.	B. Z. Vulikh	A Brief Course in the Theory of Functions of a Real Variable	6-75
25.	I. A. Maron	Problems in Calculus of One Variable	8-75
26.	A Gelfond	Residues and their Applications	2-00
27.	I.G. Petrovsky	Lectures on the Theory of Integral Equations	2-00
28.	B. M. Budak	Multiple Integrals, Field Theory and Series	10-50
29.	L. Elsgolts	Differential Equations and the Calculus of Variations	8-00
30.	M.I. Krasnov	Problems and Exercises in the Calculus of Variations	4-00

POSTAGE EXTRA

Available with all Leading Book-sellers
PLEASE CONTACT FOR FURTHER PARTICULARS
VISALAANDHRA PUBLISHING HOUSE,
Chandram Buildings :: Vijayawada-4
VISALAANDHRA BOOK HOUSE,
Vijayawada, Hyderabad, Visakhapatnam, Anantapur & Tirupathi

దినదినాభివృద్ధి చెందుతున్న కోడిగుడ్ల పరిశ్రమ

[మేలుజాతి కోళ్ళపెంపకం కేంద్రాలు విజయవాడలో గత దశాబ్దంలో 50 రెట్లు పెరిగాయి. పెరుగుతున్న సమస్యల పరిశీలనకు ఉత్పత్తిదారులు నేడు సమావేశమవుతున్నారు]



గ్రామసీమల్లో ఇళ్ళవద్ద నాటు రకం కోళ్ళను కొద్దిసంఖ్యలో పెంచటం ఒకప్పటి అలవాటు గ్రామాలనుండి బుట్టలతో, తట్టలతో కోడి గుడ్లు పట్టణాలకు వచ్చేవి ప్రజల ఆహార అలవాట్లలో మార్పులొచ్చాయి, కోడి గుడ్ల వినియోగం క్రమంగా పెరుగుతూంది పట్టణాలలోనే కోళ్ళ పెంపకంప్రారంభమయింది. మేలుజాతి కోళ్ళ పెంపకం వ్యాపార సరళిని సంతరించు కొన్నది. కోళ్ళ పెంపకం కేంద్రాలు క్రమంగా స్థాపించబడ్డాయి.

గత కొద్ది సంవత్సరాలుగా వీటి సంఖ్య విపరీతంగా పెరుగుతూ వచ్చింది. 1964 లో విజయవాడలాంటి పట్టణంలో ఒకే ఒక పెంపకం కేంద్రం వుండేది. ప్రథమంలో శ్రీ కె. మాధవ రావు నేడు విజయవాడలో దాదాపు 50 పెంపకం కేంద్రాలున్నాయి.

కృష్ణాజిల్లా కోళ్ళ పెంపకంలో భారత దేశంలోనే విశిష్ట స్థానాన్ని పొందింది. పెంపకం కేంద్రాలు పెరగటంతో పాటుగా వివిధ సమస్యలు ఉత్పన్నమై క్రమంగా పెరుగుతున్నాయి.

ఒక్క రోజునుండి

కోళ్ళ పెంపకం దారులు ఒక్క రోజు కోడి పిల్లలను కొనుగోలు చేస్తారు విజయవాడలో వీరు ప్రధానంగా హైదరాబాద్ నుండి ఒక్క రోజు వయస్సుగల కోడిపిల్లలను దిగుమతి చేసుకుంటారు. బాబ్‌కాక్, పూనా పెరల్స్ హైలైన్స్ రాణీషవర్స్ కోబ్రోన్స్. శావర్స్ వీటిలో ప్రధానమైన రకాలు. వీటిలో బాబ్‌కాక్, హైలైన్స్, పూనా పెరల్స్‌కు యిప్పుడు మంచి గిరాకీ వుంది.

ఒక్కరోజు పిల్లలను తీసుకువచ్చి వాటిని చంటిపిల్లలను సాకినట్లు సాకుతారు పిల్లలను తీసుకురావటానికి చాలాకాలం ముందుగా కోళ్ళను వుంచే షెడ్లను పరిశుభ్రంగా వుంచుతారు ఒక్కొక్క కోడిపిల్లకు ఒక్కొక్క ఓల్టు విద్యుత్ అందేలా బల్బులను అమరుస్తారు. నాలుగురోజులు గడవగానే వాక్సిన్ యిస్తారు. వాక్సిన్‌ను నాలుగు నెలలవరకు చాలా జాగ్రత్తగా యివ్వవలసి వుంటుంది 20 రోజులు గడవగానే కోడిపిల్లల ముక్కులు కత్తిరిస్తారు ముక్కులు కత్తిరించకపోతే వాడైన ముక్కులతో ఒక దాని నొకటి పొడుచుకుంటాయి ఒకొసారి కోడి పిల్లలు దీనివలన చచ్చిపోవచ్చు కూడా. నాలుగు నెలల పది రోజుల నుండి కోళ్ళు గుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి. 15 నెలల వయస్సు వరకు పెడతాయి. ఒక్కొక్క కోడి దాదాపుగా 240 గ్రుడ్లు పెడుతుంది.

లాభదాయకంగా

కోళ్ళ పెంపకం నేడు లాభదాయకంగా వుంది. విద్యావంతులు కూడ ఆకర్షితులు అవుతున్నారు. ఉదాహరణకు ఒక ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ విజయవాడలో మూడు వేల కోళ్ళను పెంచుతున్నారు. పట్టణంలో నేడు దాదాపు 50 వేల కోళ్ళు పెంచబడుతున్నాయి. వేయి కోళ్ళను పెంచితే నెలకు వేయి రూపాయల నికర ఆదాయం రాగలదన్నది ఒక అంచనా. కోళ్ళ పెంపకానికి ప్రస్తుతం పెట్టుబడికూడ అధికమయింది. ఒక్కరోజు కోడి పిల్ల ఖరీదు నాలుగు రూపాయలు విజయవాడ లాంటి పట్టణంలో స్థలం అద్దె షెడ్డు నిర్మాణం తక్కువ వ్యయం తో కూడు కున్నది కాదు

కోళ్ళ పెంపకం దార్లు ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రారంభించకుండా కొద్ది సంఖ్యలో ప్రారంభిస్తారు. ప్రతి నెలకు పిల్లలను తీసుకువస్తుంటారు దీని వలన సంవత్సరం పొడవునా ఆదాయం లభిస్తుంది కోళ్ళ పెంపకం వలన కేవలం గ్రుడ్లు మాత్రమే ఆదాయాన్ని యివ్వవు. కోళ్ళ ఎరువుకు యిప్పుడు మంచి గిరాకీ వుంది 15 నెలల తర్వాత కోళ్ళను మాంసంకై అమ్మివేస్తారు.



కమిషన్ ఏజెంట్లకై ఎదురుచూస్తున్న కోడిగుడ్లు

కోళ్ళ మార్కెటింగ్ కేంద్రం

వెటర్నరీ శాఖకు చెందిన కోళ్ళ మార్కెటింగ్ కేంద్రం విజయవాడలో 1964 నుండి కోళ్ళ పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నది. 1964 లో ప్రయోగాత్మకంగా గుడ్లవల్లేరు, ప్రొద్దుటూరు లలో రైతులను ప్రోత్సహించి పెంపక కేంద్రాలను ఏర్పాటు చేయించింది. గుడ్లవల్లేరులో శ్రీ వల్లభనేని శతాజీరావు, శ్రీ బోలవరపు రాజేశ్వర రావు, ప్రొద్దుటూరులో శ్రీస్వామిరెడ్డి పెంపకం కేంద్రాలను ప్రారంభించారు. నేడు ఒక్క గుడ్లవల్లేరులోనే దాదాపు లక్ష కోళ్ళు వున్నాయి.

ఈ మార్కెటింగ్ కేంద్రం పెంపకం దార్లకు సాంకేతికంగా విశేషంగా సహాయపడుతుంది. ఉచితంగా వాక్సిన్ చేస్తుంది ఏదయినా జబ్బువస్తే వెంటనే వెళ్ళి తగు సలహాలిస్తారు

కోడి పోస్టుమార్టమ్

అధికారులు జబ్బుపడిన కోడిని కేంద్రంలో పోస్టుమార్టమ్ చేస్తారు. ఇతర కోళ్ళకు జబ్బు వ్యాపించకుండా తగు వైద్య సహాలిస్తారు ఒకప్పుడు అంటు వ్యాధులకు భయపడి కోళ్ళ పెంపకం కేంద్రాలను ప్రారంభించటానికి చాల మంది భయపడేవారు నేడు అంత భయం లేదు జబ్బుల కారణంగా మరణించే వాటి శాతం పది వరకు వుండవచ్చు షెడ్లను పరిశుభ్రంగా వుంచితే రెండు శాతానికి మించదని అధికారులు అంటారు. పెంపకం దార్లు వ్యాపారపరంగా ఉత్సాహవంతులైనవారు వైద్యపరంగా చాల తక్కువ మందికి తెలుసు ఏదైనా జబ్బువస్తే ఈ కేంద్రం మీద ఆధారపడ వలసిందే.

ఎదుగూ బొదుగు లేని కేంద్రం

1964లో ప్రారంభింపబడిన యీ కేంద్రం ఎదుగూ బొదుగు లేకుండా నిలచి పోయింది.

కృష్ణాజిల్లాలో 1964 లో 500 మేలు జాతి కోళ్ళు వుంటే నేడు దాదాపు ఐదు లక్షలు వున్నాయి.

1964 లో వున్న సిబ్బందే యిప్పుడు వుంది ఇద్దరు డాక్టర్లు, యిద్దరు కాంపౌండర్లు జిల్లాలో ప్రతి మేలుజాతి కోడికి వీరు వాక్సిన్ యివ్వాలి. ఆచరణలో యిది సాధ్యంగాక పోవటంతో, అటు సిబ్బంది, యిటు పెంపకందార్లు యిబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం యిక్కడి డాక్టర్ డి. కృష్ణారెడ్డి.

ప్రజలలో కోడిగుడ్ల వాడకం అలవాటును పెంచాలని, కోళ్ళ పెంపకం కేంద్రాలను స్థాపించాలన్న లక్ష్యంతో యీ కేంద్రం ఏర్పడింది ఆ లక్ష్యం దాదాపుగా నెరవేరినట్టే ఈ కేంద్రాన్ని నేటి అవసరాలకనుగుణంగా నూతన లక్ష్యాల సాధన కనుగుణంగా అదనపు సిబ్బందితో అభివృద్ధి చేయవలసిన అవశ్యకత ఎంతైనా వుంది



పూర్తిస్థాయి పరిశోధనా కేంద్రం

కోళ్ళ ఆరోగ్యాన్ని, పెరుగుదలను పరిశీలించటానికి కృష్ణాజిల్లాలో ఒక పూర్తి స్థాయి పరిశోధనా కేంద్రాన్ని స్థాపించాలి. వాస్తవం చెప్పాలంటే ప్రస్తుతం వెటర్నరీ డాక్టర్లు కోళ్ళఆరోగ్యాన్ని చూస్తున్నారు

లాబరేటరీ సౌకర్యాలను కలిగించాలి. ఇది పెంపకందార్లలో విశ్వాసాన్ని కలిగిస్తుంది. ఎలాంటి అంటు వ్యాధులు వచ్చినా అరికట్టవచ్చు.

కోళ్ళ ఆహార సమస్య

కోళ్ళ పెంపకందార్లు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య ఆహార సమస్య, కోళ్ళ ఆహారంపై చేసే వ్యయం మొత్తం కోళ్ళ పెంపకంలో 85 శాతం వుంటుంది కోళ్ళ ఆహారం నేడు సమీకృత ఆహారం జొన్న, మొక్కజొన్న, నూకలు, ఎండు చేపలు, మొ॥ కొన్నింటిని శాస్త్రీయంగా కలుపుతారు.

ఈ ఆహారాన్ని పెంపకందార్లు స్వయంగా తయారుచేసు కోలేరు.

మార్కెట్ ధరల పెరుగుదల ప్రభావం సహజంగానే కోళ్లఆహారంపై కూడా వుంది. 1974 లో క్వింటాల్ ధర రు.150 కాగా అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం రు. 75 కు తగ్గింది. ప్రస్తుతం రు. 110 వుంది.

గుత్త సంస్థలు

గుత్త సంస్థలు కోళ్ళ ఆహారంపై కూడ తమ దృష్టిని కేంద్రీకరించారు. గోదెజ్, హిందుస్తాన్ లివర్ సంస్థలు కోళ్ళ ఆహార తయారీ సంస్థలలో ప్రధానమైనవి. పెద్దవి.

విజయవాడలో రెండు ఆహార తయారీ సంస్థ లున్నాయి. ఇవి పెంపకందార్లు కోరినవిధంగా ఆహారాన్ని తయారు చేసి యిస్తాయి. ప్రభుత్వానికి చెందిన కోళ్ళ మార్కెటింగ్ కేంద్రంలో కూడ ఆహారాన్ని తయారు చేస్తున్నారు ఇక్కడ నెలకు 90 టన్నులు ఉత్పత్తి అవుతున్నది. దీని బాధ్యులు డాక్టర్ యస్. నాగేశ్వరరావు ఇది పెంపకం దార్ల అవసరాలను ఏమాత్రం తీర్చలేక పోతున్నది దీనిశక్తిని పెంచవలసిన అవసరం వున్నది. ఆహారం ప్రామాణికంగా వుండేలా చూడాలి.

25 వేల గుడ్ల దళారీ మార్కెట్

కోడి గుడ్ల వ్యాపారం ప్రధానంగా కమిషన్ వర్తకుల చేతిలో వుంది. కమిషన్ వర్తకులు ప్రతి కోళ్ళ పెంపకం కేంద్రానికి వెళ్ళి గ్రుడ్లను సేకరిస్తారు. డబ్బు చెల్లిస్తారు. పెంపకందార్లకు మంచిరకం కోడిగ్రుడ్డుకు సగటున 32 పైసలు లభిస్తున్నది. ధర నిలకడగా లేదు. సీజను వారీగా ఇతర ప్రాంతాల పరిస్థితిపై ఆధారపడివుంది.

విజయవాడలో ప్రతిరోజూ దాదాపు 25 వేల కోడి గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి వీటిలో ప్రభుత్వ మార్కెటింగ్ కేంద్రం 5 వేల గ్రుడ్లను కొనుగోలు చేస్తున్నది. ఈ కేంద్రంయింతకు మించి కొనుగోలు చేయలేదు. మిగతా వాటికి కమిషన్ ఏజెంట్లే శరణ్యం.

ఉత్పత్తి అవుతున్న గుడ్లలో 75 శాతం మద్రాసుకు ఎగుమతి అవుతున్నాయి. ఆ తర్వాత స్థానం భోపాల్, కటక్ లది.



నాల్గు రోజుల వయస్సుగల కోడిపిల్ల

పెంపక కేంద్రాలు

పెంపకం కేంద్రాల ఏర్పాటుపై ప్రస్తుతం మున్సిపాలిటీ కొన్ని నిబంధనలను రూపొందింది. వీటి ప్రకారం మున్సిపల్ పరిధుల్లో ఒక్కొక్క కేంద్రంలో 200 కోళ్ళకు మించి ఉంచ కూడదు కోళ్ళసంఖ్య పెరిగినా, తగ్గినా వాటిగొడవ ఒకేవిధంగా వుంటుందన్నది పెంపకందార్ల అభిప్రాయం

500 వరకు పెంచటానికి అనుమతి యివ్వాలన్నది వీరి అభ్యర్థన

ఆటోనగర్ ప్రాతిపదికపై కోళ్ళ పెంపకందార్లకు కూడా పట్టణంవెలుపల స్థలాన్ని సేకరించి కేటాయిస్తే యీ సమస్య కొంత వరకు పరిష్కారం కాగలదు.

కోళ్ళ పెంపకందార్లు యింకాపెక్కు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇంత వరకు ఒక అసోసియేషన్ లేదు. అసోసియేషన్ ఏర్పాటుకు విజయవాడలో కృషి చేస్తున్నారు.

కార్పొరేషన్

కోడి గుడ్ల పరిశ్రమ నానాటికి అభివృద్ధి చెందుతున్నందున ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకొనవలసివున్నది. తమిళనాడుమాదిరి ఒకకార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించింది. దీనిని సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది.

పెంపకం దార్లకు గ్రుడ్ల మార్కెటింగ్, సరసమైన ధరకు ప్రజలకు లభించేలా క్రమబద్ధం చేయవలసి వుంది.

ఫోటోలు: అహోబిలరావు (వాంబే స్టూడియో)

— నళినీరంజన్

60 శాతం పెరిగిన కోడిగుడ్డు ధర

గత 5, 6 సంవత్సరాలలో కోడి గుడ్డు ధర 23 పైసల నుండి 40 పైసలకు అంటే దాదాపు 60 శాతం పెరిగింది.

"రోజూ ఒక గుడ్డు డాక్టరును దూరంగా వుంచుతుంది" అన్న నినాదంతో గుడ్ల వాడకాన్ని ప్రోత్సహించిన ప్రభుత్వము యిప్పుడు. గుడ్ల ధరను అదుపులో పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వ మార్కెటింగ్ కేంద్రం విజయవాడలో ఐదు అమ్మకం కేంద్రాలను ఏర్పాటు చేసింది. అక్కడ కోడిగుడ్డు ధర 35 పైసలు. అయితే అందరికీ అందుబాటులో వుండేలా పట్టణంలోని నాలుగు చెరగులా అమ్మకంకేంద్రాలను ఏర్పాటు చేయవలసి వుంది. విడిగా షాపులలో ధర 40 పైసలు.

పెంపకం దార్లకు ఒక్కొక్క కోడిగ్రుడ్డు వలన నికర లాభం దాదాపు మూడు పైసలు లభిస్తుంటే కమిషన్ ఏజెంట్లకు 6 పైసలు లభిస్తున్నది.

బింగ్-బాంగ్, వేటగాడు

ఆపదలో ఆదుకోవడమన్నది మైత్రికి నిజమైన పరీక్ష ఎక్కడైనా ఇదే సత్యం. ఒకరోజున నేను జబ్బున పడితే నా పొరుగింటి మిత్రుడు బింగ్ బాంగ్ నన్ను చూడటానికి వచ్చాడు బింగ్ బాంగ్ వేటకాడు తాడు సహాయంతో బాతుల్ని పట్టడంగూర్చి నాకు బోధించింది ఈతడే

అతన్ని చూడటంతో నాకు చాలా సంతోషం కలిగింది

"కొన్ని కథలు చెబుతానువింటావా?" అని బింగ్-బాంగ్ ప్రశ్నించాడు తుక్కు ఫోడి విగ్రహంలాంటి పంది, మాంసాహార లేడి, శాఖాహార తోడేలు కథలు చెబుతాను"

మిత్రమా: బింగ్-బాంగ్: వేటగాని గాథలు జబ్బునపడ వేటగానికి దివ్యౌషధ మని నీకెలా తెలుసు:

'ఇంకా కావాలంటే, సింహాల చిరుత పులులన్నీ నన్ను మింగి వదిలేకుండా నేనెలా రక్షించిందీ కూడా చెబుతాను" అని చెప్పుక పోవడం ప్రారంభించాడు

ఏకాగ్రతతో వినడం ఆరంభించాను. అప్పుడే నా పరిస్థితి కొంత మెరుగైంది.

జాగిలపు మన్నన

"ఇది చాలాకాలం క్రితం జరిగింది" అంటూ బింగ్-బాంగ్ మొదలెట్టాడు. 'అప్పటికి నేనింకా బింగ్ బాంగ్‌ను కాదు బింగ్‌గా పిలువబడుతున్న చిన్న కుర్రవాడిని మా నాన్నగారివద్ద ఒక వేట కుక్క వుండేది. చాలా మంచి కుక్క, దాన్ని ముద్దుగా దియానా అని పిలిచేవారు. అది ఒకసారి మూడు పగళ్ళూ మూడు రాత్రులూ ఒక ఎనిమిది కాళ్ళ కుందేలును వెన్నంటి తరిమి. చివరకు సొమ్మసిల్లి పడిపోయి ప్రాణాలు విడిచింది దాన్ని మరిచిపోలేకుండా వుండేందుకు ఆయన దాని చర్మంతో వేటకోటు కుట్టించుకున్నారు. అది ఆయన్ని నేరుగా ఎక్కడ వేటాడ వలసిన జంతువుందేదో అక్కడికి తీసుకెళ్ళేది, దాన్ని బ్రిటన్‌లో అజ్ఞాన్ని పరితప్పకుండా కొట్టేది ఆ రోజుల్లో ఆయన అడవికి వెళుతూ తుపాకీని తీసుకువెళ్ళేవాడు కాదు, అయినా సంచుల్ని పుష్కలంగా నింపుకొని ఇంటి కొచ్చేవాడు'

"ఆగండాగండి వేటలాంటి కథ ఎక్కడో చదివినట్లుంది' అని నేను సంకోచం వ్యక్తంచేశాను.

"బహుశా మీరు చదివే వుండవచ్చు" అని బింగ్-బాంగ్ నా ప్రశ్నను అలా ప్రక్కకు నెట్టేసి "కథ సాంతం వినండి" అన్నమాటకి "ఇక్కలో మీరూ అవుకదా" అని చెప్పుకు పోసాగాడు. నాన్నగారి కోటు బటన్లన్నీ పోయాయి. కుట్లన్నీ పిగిలి పోయాయి. దాగా మట్టికొట్టుకుంది ఆయన ఆ మట్టినంతా ఒక పెట్టెలో పోసి దాచి యిచ్చాడు. అప్పట్లో సమయసంయోగిస్తున్న వేటకుక్కలు దియానా మునిమనుమలు, అవి చాలా బద్ధకిష్టులు. సుసుగా భోంచేయడం, బజ్జోవడం తప్ప దియానాతో ఏ కోశానా సరిపోలవు అడవిలో కెళితే, వేటగాని భాషలో చెప్పాలంటే, "నాకళ్ళు నాకుతుంటాయి". మరో మాటలో చెప్పాలంటే నా అడుగులో అడుగు వేస్తుంటాయి ఈ భూమిపై గల ఏ శక్తి వాటిని కుందేలును వేటాడటానికి పురికొల్పేట్లు లేదు

"ఇంకేం చేస్తాం, ప్రతిసారీ వేటకు ముందుగా దియానా పొడి కొద్ది కొద్దిగా వాటి ఆహారంలో కలప సాగాను. అది నిజంగా వాటిపై ఎలా పనిచేసిందో మీకు మీరే చూడాల్సిందే: వేటకు వెళితే చకచకా పరుగెత్తుతూ నన్ను లాక్కెళ్ళుతున్నాయి. వదిలిపెట్టిన మరుక్షణంలో కుందేలు వెంటపడి దొరికిందాకా తరిమి తరిమి కొట్టి చెవులు పట్టి నావద్దకు తెచ్చి పడేసేవి.

జిత్తులమారి కుందేళ్ళు కూడా నా వేట కుక్కల కనుగప్పి గలిగేం కావు మాయాగిలిగినంత పరంగా మాతో ఇల్లు చేరుకునేవాటి

'పాపం దియానా: సమాధిలో కూడా ఆమెకు విశ్రాంతి లేదు. మరి ఆ పిడ పొడే కదా మునిమనుమలపై పని చేసింది

జాగిలాల శక్తిని యాంత్రికంగా పెంపొందింప వచ్చా: వచ్చే వారం

వందేమాతరం

[4వ పేజీ తరువాయి]

మంది భారతీయుల సమర శంఖారావమై భావించింది

కార్లైల్ సర్క్యులర్

విద్యార్థుల, యువకుల ధిక్కారం

1905 లో, విద్యా సంస్థల్లో వందేమాతరం గేయాలాపనను నిషేధిస్తూ బ్రిటిషు ప్రభుత్వం కార్లయిల్ సర్క్యులర్ పేర ఒక సర్క్యులర్‌ని జారీ చేసింది విద్యార్థులు ఈ ఆజ్ఞను ధిక్కరించారు. 1905 ఆగస్టు 7 న వేలాదిమంది హిందూ-ముస్లిం విద్యార్థులు "వందేమాతరం" అంటూ నినాదాలిస్తూ కలకత్తా పుర మందిరం వంకకు సాగిపోయారు. ఆ సమావేశంలోనే విదేశీ వస్తువులను బహిష్కరించాలని, స్వదేశీ ప్రణం పూనాలని తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

స్వదేశీ ఉద్యమ నాయకులను రావల్పిండిలో నిర్బంధించటానికి నిరసనగా 1907 మేలో లాహోరులో యువజనులు నిర్బంధ ఆజ్ఞలను ధిక్కరించి ఒక పెద్ద ఊరేగింపు లేవదీశారు. పోలీసుల పాశవికమయిన దమనకాండను ఎదుర్కొన్నారు.

అది 1908 ఫిబ్రవరి 27 వ తేదీ. ట్యూటికొరిన్‌లోని కోరల్ మిల్లు కార్మికులు ఒక వెయ్యిమంది స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీ పట్ల బ్రిటిషు షిప్పింగ్ కంపెనీ చూపే వివక్షకూ, అధికారుల దమనకాండకూ నిరసనగా, 'వందేమాతరం' నినాదాలిస్తూ రాత్రంతా ఊరేగింపు జరిపారు.

తిరునల్వేలిలో బ్రిటిష్ రెసిడెంట్ ఇంటిని గుంపులు చుట్టుముట్టి వందేమాతరం అన్న నినాదమిచ్చాకగాని కదల్లేదు.

అది 1908 జూన్ మాసం. లోకమాన్య బాలగంగాధర తిలక్‌పై బొంబాయి హైకోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో వేలాది జనం కోర్టు చుట్టూ మూగి వందేమాతరం ఆలాపించారు

అది 1909 జూలై. మదన్‌లాల్ ధింగ్రా అనే భారత యువకుడు, భారతీయులపై బ్రిటిష్ సామ్రాజ్యవాదులు జరిపిన, జరుపుతున్న అమానుష హింసాకాండకు ప్రతీకారంగా ఒక బ్రిటిష్‌వాడిని కాల్చివేశాడు. ఆ నేరంపై ధింగ్రా ఇంగ్లండులో ఉరి తియ్యబడ్డాడు. ఉరికంబం పైకెక్కేముందు ధింగ్రా ఉద్వేగంతో వందేమాతరం అంటూ నినాదాలిచ్చాడు.

1909 లో పారిస్‌లోవున్న భారతీయ దేశభక్తులు జెనీవానుండి వందేమాతరం అన్న పత్రికను ప్రచురించ నారంభించారు. దాని మొదటి సంచికలో "విదేశీ పీడనకు వ్యతిరేకంగా బెంగాల్లోని [illegible], సాహసికులూ అయిన నాయకులు వందేమాతరం ద్వారా ప్రారంభించిన ఉద్యమానినే మేమిక్కడ అంతకు తీసికొని వచ్చి కొనసాగించ దీక్షవహిస్తున్నాం" అని పేర్కొన్నారు.

అది 1912, అక్టోబరు 22 వ తేదీ గోపాలకృష్ణ గోఖలే దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్ చేరుకున్నాడు అక్కడున్న భారతీయులు ఒక బ్రహ్మాండమయిన ఊరేగింపుతో వచ్చి 'వందేమాతరం' అంటూ ఆయనకు స్వాగతమిచ్చారు.

అది 1914 జూన్ 20 వ తేదీ మాండలేలో ఆరేళ్ళ నిర్బంధం అనంతరంవిడుదల చెయ్యబడిన లోకమాన్యతిలక్‌కు పూనాలో "వందేమాతరం" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలిస్తూ ప్రజలు స్వాగతం చెప్పారు.

ప్రముఖుల అభిప్రాయాలు

రాజ్యాంగ నిర్మాణ సభ అధ్యక్షుడైన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24న "జాతీయ స్వాతంత్ర్య సమరంలో చారిత్రక పాత్ర వహించిన వందేమాతరం, జనగణమనతో బాటు సమాన హోదా కలిగి, సమానంగా గౌరవింప బడుతుంది"అన్నారు.

1939 జూలై 1 వ తేదీన హరిజన్‌లో మహాత్మాగాంధీ వందేమాతరం గేయం గురించి అన్న ఈ మాటలు గమనార్హాలు:

"...దాని మూలమేమిటి, అదెలా ఎప్పుడు రచింపబడిందన్న విషయాలు పక్కన పెడదాం. బెంగాల్ విభజనోద్యమ కాలంలో హిందువులకూ ముస్లిములకు అదొక అత్యంత శక్తివంతమైన సమర నినాదమైంది. సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదమది.

నా చిన్నతనంలో, "ఆనందమఠం" నవలగురించిగాని, దాని అమర రచయిత బంకిమ్‌ని గురించిగాని నాకేమీ తెలియని రోజుల్లో, వందేమాతరం గేయం నన్ను ఉత్తేజపరచింది, ఉర్రూతలూపింది. అత్యంత స్వచ్ఛమైన జాతీయ భావమే నాకు అందులో కనిపించింది. అదొక హిందూ గీతమనిగాని, అదొక్క హిందువులకే చెందుతుందనిగాని నాకు ఎన్నడూ అనిపించలేదు.

దురదృష్ట వశాత్తూ యీనాడీ విషయంలో కొన్ని వాదోపవాదాలు చెలరేగుతున్నాయి. పదారు వన్నెల బంగారాన్ని సానికిమాలిన ఇత్తడిగా నిరసించే ప్రయత్నం జరగడం విచారకర విషయం. ...కోట్లాది ప్రజల హృదయాల్లో దానికి సమున్నత స్థానం ముంది బెంగాల్లో, శేష భారతంలో కోట్లాది ప్రజల హృదయాల్లో అది దేశభక్తిని రేకెత్తిస్తూనే ఉంటుంది. ఎంపిక చెయ్యబడిన వందేమాతరం చరణాలు భారత జాతికి బెంగాల్ సమర్పించిన పిలుపైన కాన్కల్లో ఒకటి".

* * *

1937లో కాంగ్రెస్ కార్యవర్గం అబుల్ కలాం ఆజాద్, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్, ఆచార్య నరేంద్రదేవ్ లతో ఒక ఉప సంఘాన్ని ఏర్పాటుచేసి, రవీంద్రనాథ్ టాగూరుతో సంప్రతించిన మీదట 'వందేమాతర" గేయాన్ని జాతీయ గేయంగా ఆమోదించే విషయమై ఒక నిర్ణయం చెయ్యవలసిందిగా తీర్మానించింది కార్యవర్గం అంతకుముందే తీర్మానం చేసింది.

"జాతీయ స్థాయి సమావేశాల్లో 'వందేమాతరం' ఆలపించబడేటప్పుడు మొట్ట మొదటి రెండు చరణాలు మాత్రమే గానం చెయ్యబడాలి. దీనికి తోడు, దీని స్థానంలో అనభ్యంతరకరమైన మరే గేయమైనాపాడు కొనే స్వేచ్ఛ ఆర్గనైజర్లకు వుండాలి..."

* * *

1948 ఆగస్టులో పండిట్ జవహర్లాల్ నెహ్రూ వందేమాతరం'గురించి చేసిన యీ క్రిందిప్రకటన గమనార్హం "వందేమాతరం భారతదేశ జాతీయ గేయాలన్నిటిలోనూ ప్రముఖమైనది ఇది నిస్సందేహమైన, తిరుగులేని వాస్తవం. దీనికి మహత్తరమైన చారిత్రక వారసత్వంఉంది. ఆ హోదాను అది నిలుపుకొని తీరుతుంది మరే గేయమూ దాని యీ స్థానాన్ని ఆక్రమించలేదు"

* * *

1905-1947 ల మధ్య ముమ్మరంగా జరిగిన జాతీయ పోరాట క్రమంలో కోట్లాది ప్రజలు అపూర్వమైన త్యాగాలు చేశారు లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లలో మగ్గారు తుపాకులకూ, మర ఫిరంగులకూ రొమ్ములు ఎదురొడ్డినేల కొరిగారు. ఉరికంబాలెక్కారు

అటువంటి ప్రతిఒక్క సందర్భంలోనూ ప్రతిఒక్క దేశభక్తుని ఆస్యంపై నాట్యం చేసిన నినాదం 'వందేమాతరం'. నిద్రాణమై ఉన్న జాతిజాతినే జాగృతంచేసి, ఉత్తేజితం చేసి, కార్యోన్ముఖులనుచేసి, కదన రంగంలోకి ఉరికించిన గేయం, కదన సమర శంఖారావం 'వందేమాతరం:'

ఇదీ భారతజాతి చరిత్రను మలుపుతిప్పి తనకొక చరిత్రనుసృష్టించుకొని కర్త బంకిం చంద్రకు అమరత్వాన్ని చేకూర్చిన వందేమాతర' గేయ మహామాన్విత చరిత్ర: వందేమాతర సుసంప్రదాయం.

చూద్దాం.

గత వారం గూర్చి

కరోలినలోని యాప్ దీవిలో ప్రతి ఇంటి వెలుపల మైలు రాళ్ళలా పెద్ద బండరాళ్లు నిలిచి వుంటాయి అవి వాస్తవానికి మైలురాళ్ళుకాదు అవే వారి ధనం. ఈ నాణాలతో కొన్ని ఎనిమిది అడుగుల వ్యాసార్ధం కలిగి దాదాపు టన్ను బరువు వుంటాయి అవసరమైనప్పుడు గట్టి వెదురుకర్ర సహాయంతో దొర్లించుక పోతుంటారు.

ఈ రాతి డబ్బును మహిళలే వినియోగిస్తారు. ఈ దీవిలోని స్త్రీలకు వెదురు చాపలు, ముత్యపు గవ్వలు యూఎంల్ వారి స్వంత డబ్బు వారికుంది.

1725లో రష్యాలో రాగి నాణెములను పలక ఆకృతిలో జారీ చేశారు. ఒక రూబుల విలువగల నాణెం మూడున్నర పౌండ్ల బరువు, ఏబది కోపెక్కుల నాణెం ఒకటి ముప్పాతిక పౌండ్, పదికోపెక్కుల నాణెం దాదాపు పౌండులో మూడవవంతు బరువుండేవి. ఈనాణాలు చాలా బరువు ఎటు తీసుకెళ్ళాలన్నా ఇబ్బందికరంగా వుండేవి. దానితో రెండేళ్ళ అనంతరం తక్కువ పరిమాణం, బరువుతో గుండ్రని నాణేలు జారీచేశారు కొత్త ఐదు కోపెక్కుల నాణెం బరువు ఐదు ఔన్సులు మాత్రమే

—రావ్.

నవ్వు - చిరునవ్వు

నవ్వుల్లోచాలా రకాలున్నాయి ముఖ్యంగా చెప్పుకోదగినవి రెండు (1) నవ్వు (2) చిరునవ్వు. నవ్వుని ఇంగ్లీషులో "లాఫ్టర్" అంటారు. సంస్కృతములో నిఅతి హసితము అవహసితము రెండు రకములూ సాధారణంగా తెలుగులో నవ్వు అనే దానిక్రిందకే వస్తవి. చిరునవ్వును ఇంగ్లీషులో "స్మైల్" అని, సంస్కృతములో "స్మితము" అని అంటారు.

ముఖం కొద్దిగా వికసింపజేసి, పెదవులు తెరవకుండానే చేసేది చిరునవ్వు. పెదవులు తెరచి కళ్ళు మూసుకొని, పొట్ట కదిలిస్తూ, భుజాలెగరేస్తూ పెద్దగా శబ్దంచేస్తూ తరగలు తరగలుగా నవ్వడాన్ని నవ్వు అనవచ్చు. ఈ విషయాన్ని మన పూర్వులు కూడా చెప్పారు. అయితే వారు చిరునవ్వు ఉత్తముల లక్షణమని, నవ్వు నీచుల లక్షణమని చెప్పారు. దానికి వ్యతిరేకంగా నవీనులు కొందరు నవ్వే ఉత్తమమని చిరునవ్వు ఉత్తమమైంది కాదనిన్నీ చెప్పారు. ఏది ఉత్తమం అన విషయంపై చాలా వాదన జరిగింది.

నవ్వును బట్టి ఉత్తమ నీచత్వాలు నిర్ణయించడం సరియైన పద్ధతి కాదు. ఎందుకంటే నవ్వూ చిరునవ్వూ రెండూ రెండు విభిన్న విషయాలు

ఒకటి ఒక అనుభూతికి ప్రతిబింబమైతే, మరొకటి మరో అనుభూతికి ఛాయ. అసలు ఉత్తమత్వ నీచత్వాలు నిర్ణయించేముందు వాటి అంతర్గత లక్షణాలు తెలుసుకోవడం ఎంతో అవసరం.

నవ్వు సంతోషానికి బాహ్య రూపం. చిరునవ్వు అన్ని వయసుల వారిలో వుంటుంది.

కాని నవ్వు శిశువు అందు కనిపించదు శిశువులో మూడు మాసాలవయసునుండియే

శ్రీ ఎన్. సాయిప్రసాద్

చిరునవ్వు కనిపిస్తుంది ఆ చిరునవ్వు శిశువుల్లో సంతృప్తికి బాహ్య చిహ్నంగా శాస్త్రజ్ఞులు నిరూపించారు. అలానే పెద్దవారిలో కూడా చిరునవ్వు సంతృప్తికే ప్రతిబింబంగా వుంటుంది

ఒక మనిషి త్రోవన పోతూ ఉన్నాడు. మధ్యలో స్నేహితుడు కల్పించాడు. పలుకరించుకొనే వ్యవధిలేదు. అప్పుడు వారిద్దరేం చేస్తారు? ఒక చిరునవ్వు నవ్వి ఒకరికొకరు అభినందనలు తెలుపుకుంటారు. ఇక్కడ చిరునవ్వుకు మీరు క్షేమముగానే ఉన్నారుగదా అనే సంతృప్తికి కారణమయింది.

ఒక సమస్య గురించి దీర్ఘకాలంగా ఆలోచిస్తున్నాడొకడు. హఠాత్తుగా ఆ సమస్యకు సమాధానం లభించింది అప్పుడతడుచిరునవ్వే నవ్వుతాడు అంటే తన సమస్యకు సమాధానం దొరికిందనే సంతృప్తి పొందుతాడన్నమాట. అంతేకాక అసలు ఒంటరి తనంలో నవ్వు వుండదు అనేది సిద్ధాంతం.

పై విధంగా చిరునవ్వు ఏ సన్నివేశంలో నైనా సంతృప్తికే ప్రతిబింబమవుతుంది. కాని నవ్వో ఇది సంతోషానికి ప్రతిబింబం. నవ్వనేది ఏదైనా వంకరతనాన్ని చూస్తేనే వస్తుంది. చిరు నవ్వుకు వంకర తనంతో పనిలేదు. కాదు, ఉన్నదంటే మరి శిశువు ఏ వంకరతనాన్ని చూసి చిరునవ్వు నవ్వుతుందో చెప్పాల్సిఉంటుంది అసలు శిశువుకు ఇది వంకర తనం అని అర్థం చేసుకొనే జ్ఞానం ఉంటుందా?

ఈ ప్రశ్న లిలా ఉండగా ఒక వ్యక్తిలోనే ఒక రోజులోనె సంతృప్తి ఒకసారి సంతోషం ఒకసారి కలుగవచ్చు. అప్పుడు చిరునవ్వు ఒకసారి, నవ్వు ఒకసారి చేయవచ్చు. అందుకని కొంతసేపు అదే వ్యక్తి ఉత్తముడని, మరి కొంతసేపు నీచుడని అందామా? ఒక వ్యక్తిలో ఉత్తమత్వ నీచత్వాలు ఎలా ఉంటవో అర్థంకావటం లేదు. కాబట్టి నవ్వు చిరునవ్వులను ఆధారంగా చేసుకొని ఉత్తమత్వ నీచత్వాలు నిర్ణయించడం తప్పు దేని త్రోవదానిదే, దేని ప్రాముఖ్యందానిదే.

ఆధునిక సౌకర్యాలతో రామగుండంలో హాస్పటల్

సింగరేణి కాలరీస్ కంపెనీచే త్వరలో నిర్మాణం

కొత్తగూడెం, అక్టోబరు 9

ఆధునిక సౌకర్యాలతో త్వరలో రామగుండంలో ఒక హాస్పటల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ హాస్పటల్ ఔట్ పేషంట్ బ్లాకుకు ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ కాలరీస్ చైర్మన్ శ్రీ బి ఎన్ రామన్ తెలియ చేశారు.

హాస్పటల్‌బ్లాక్‌ను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం జరిపారు. చీఫ్ మెడికల్ ఆఫీసరు ఆహ్వానం చెప్పారు

అంతకు ముందు ముఖ్యమంత్రి హేమచంద్రపురంలో కుష్టు రోగులకు బట్టలను పంపిణీ చేశారు.

శ్రీ రామన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కుటుంబ నియంత్రణ ఆపరేషనులు చేయించుకొన్న కార్మికులకు దసరా పండుగకు ఇచ్చిన అడ్వాన్సు రు 200 రద్దు చేయడం జరుగుతుందని ప్రకటించారు

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ జిల్లాకలెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ కుటుంబనియంత్రణ కార్యక్రమం జయప్రదం చేయుటకై కృషి సల్పాలని కోరారు

జనరల్ మేనేజర్ శ్రీ బి ఎల్. కరంకాదే వందన సమర్పణ చేశారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి సింగరేణి కాలరీస్ మహిళా పునరావాస కేంద్రాన్ని సందర్శించి దుస్తులను పంచిపెట్టారు.

శ్రీమతి లీలా రామన్ స్వాగతం చెప్పారు, శ్రీమతి కుసుమ కుమారి నివేదికను చదవగా, కుమారి జయంతివందన సమర్పణ చేశారు

ఆ తర్వాత ముఖ్యమంత్రి గిరిజన బాలికల హాస్టల్‌కు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా కేంద్ర సహకార బ్యాంకు, వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు తదితర బ్యాంకులు మంజూరు చేసిన దాదాపు రు 12 లక్షల రుణాలను బలహీన వర్గాల వారికి పంపిణీ చేశారు.

కళాశాల భవనాలకు ప్రారంభోత్సవం

దాదాపు రు. 14 లక్షల వ్యయంతో నిర్మించబడిన సింగరేణి కాలరీస్ మహిళా కళాశాల భవనాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు

ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. టి అష్టీషా స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ పి. జగన్మోహనరెడ్డి, కాకతీయ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ వెంకట్రామయ్య, పార్లమెంటు సభ్యులు శ్రీమతి రాధాబాయి ఆనందరావు, శాసనమండలి సభ్యులు తోటకూర వెంకటప్పయ్య, ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ కొమురయ్య, శ్రీ నాగయ్య ప్రభృతులు ప్రసంగించారు,

సభకు సింగరేణి కాలరీస్ ఛైర్మన్ శ్రీ రామన్ అధ్యక్షత వహించారు

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ యు. జి. సి వేతనాలను అమలు చేయడంలో దక్షిణాది రాష్ట్రాల్లో మన రాష్ట్రమే మొదటిదని తెలిపారు.

మహిళల విద్యలో కొత్తగూడెం ప్రముఖ స్థానం వహించగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు శ్రీ రామన్, శ్రీ ఎస్ కె నర్గుందేకర్ తీసుకొన్న శ్రద్ధను అభినందించారు.

బస్‌స్టాండ్‌కు ప్రారంభోత్సవం

రు 8.50 లక్షల వ్యయంతో నిర్మించబడిన బస్‌స్టాండ్‌కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ఆర్ టి సి ఛైర్మన్ శ్రీ నరసింగరావు అధ్యక్షత వహించారు.

సభలో రవాణాశాఖమంత్రి శ్రీ చేబోలు హనుమయ్య ప్రసంగిస్తూ ప్రయాణీకుల సౌకర్యాలకొరకు ఆర్. టి సి రు 8 కోట్లు వ్యయపరచ నున్నదని తెలిపారు.

ఆర్. టి సి జనరల్ మేనేజరు శ్రీ ఆర్. ప్రభాకరరావు స్వాగతం చెప్పారు.

జిల్లాకలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె ప్రసాద్ మాట్లాడుతూ 20 అంశాల కార్యక్రమం క్రింద చేబట్టిన కార్యక్రమాలను వివరించారు.

ఆర్. టి సి డిప్యూటి జనరల్ మేనేజరు శ్రీ పి ఏ. అనంతం వందన సమర్పణ చేశారు.

మద్రాసులో దగాకోరు అరెస్టు

మద్రాసు అక్టోబరు 8

220 మంది దగ్గర దాదాపు 16 లక్షలు మోసం చేసిన దగాకోరును అరెస్టు చేశామని మద్రాసు పోలీస్ కమిషనర్ శ్రీ చింతామ జాయ్ నేడిక్కడ వెల్లడించారు.

ఎక్కువ వడ్డీ ఇస్తానంటూ ఆ దగాకోరు దాదాపు రు. 16 లక్షలు వివిధ వ్యక్తుల నుంచి సేకరించాడు. అరెస్టు చేసిన అనంతరం ఆయనను బెయిల్‌పై విడుదల చేశారు.

ఖమ్మంలో రు.8.51 లక్షల రుణాల పంపిణీ

మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌చే

ఖమ్మం, అక్టోబరు 8

పాడిపశువులు, ఎడ్లబండ్లు, ఇంజన్లు, నూతన బావుల తవ్వకానికి, పాతబావుల మరమ్మత్తులకుగాను సన్నకారు, మధ్యతరగతి రైతులకు, హరిజనులకు, యితర బలహీన వర్గాలకు చెందిన వారికి వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ వైశ్య బ్యాంకులు మంజూరు చేసిన రు 8.51 లక్షల రుణాలను రాష్ట్ర హరిజన సంక్షేమ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఈ నెల 7 వ తేదీన యిక్కడ వి. వెంకటాయపాలెంలోనూ పంపిణీ చేశారు

సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీ, షెడ్యూలు కులాల ఆర్థిక కార్పొరేషన్‌లు ఈ రుణాల పంపిణీని నిర్వహించాయి.

ఖమ్మం వ్యవసాయాభివృద్ధి బ్యాంకులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ జిల్లాలో బలహీన వర్గాలవారికి అనేకపథకాలు చేపట్టిన జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. సభకు గ్రామీణబ్యాంక్ డైరెక్టర్ శ్రీ జె కొండలరావు అధ్యక్షతవహించారు. వివిధ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ శ్రీ పి వి ఆర్. కె ప్రసాద్ వివరించారు. వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ ఎన్ లక్ష్మీనరసయ్య స్వాగతం చెప్పారు జిల్లాలో సన్నకారు రైతుల అభివృద్ధి ఏజన్సీ కార్యక్రమాలను ఏజన్సీ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ డి. మురళీకృష్ణ వివరించారు బ్యాంక్ కార్యదర్శి శ్రీ వి. సత్యవర్ధనరావు నివేదిక చదివారు బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ బి నరసింహారావు వందన సమర్పణ చేశారు. అంతకు ముందు మంత్రి పట్టణంలోని హరిజనవాడలను పరిదర్శించారు.

ప్రసూతి, సివిల్ ఆస్పత్రి భవనాలకు మంత్రిచే శంకుస్థాపన

జమ్మికుంటలో

జమ్మికుంట అక్టోబరు 8

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా జమ్మికుంటలో గత నెల 27 న ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లు ప్రసూతి, సివిల్ ఆస్పత్రి భవనాలకు శంకుస్థాపన చేశారు.

గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ శ్రీ కృష్ణంరాజు, కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పి. జనార్దన్‌రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీ పరమేశ్వరదాసుజైన్, ప్రజలనుండి విరాళాలుగా సేకరించిన రు 50 వేలకు చెక్కును మంత్రికి సమర్పించారు పార్లమెంటు సభ్యులు శ్రీ యం సత్యనారాయణకూడా యీకార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆరోజు సాయంత్రం తాత్కాలిక ఆస్పత్రి భవనానికి కూడా ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి శ్రీ రాజమల్లు, శాసనసభ్యులు శ్రీ జనార్దన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలలో ప్రజల తోడ్పాటును కోరుతూ మాట్లాడారు

డా॥ యం నరసింహరావు వందన సమర్పణ చేశారు (వి వి)

త్వరలో నాంబియా భవిష్యత్తుపై మహాసభ

జెనావ, అక్టోబరు 9

నాంబియా భవిష్యత్తుపై త్వరలో ఒక మహాసభ జరపబడుతుందని ఆ ప్రాంత స్వాతంత్ర్యానికి ఒక నిర్దిష్టమైన తేదీని నిర్ణయించడం జరుగగలదని తాను ఆశిస్తున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ నిన్న చెప్పారు,

జెనావ భద్రతా సంఘంలో నాంబియాపై చర్చ బుధవారం వరకూ వాయిదా పడిన అనంతరం జెనావ ప్రధాన కార్యదర్శి, వాల్డ్‌హీమ్‌ను కలుసుకున్న అనంతరం కిసింగర్ పై విషయం తెలిపారు.

నాంబియా సమస్య పరిష్కారానికి వత్తిడి చేసేందుకుగాను దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించవలసిందిగా భద్రతా సంఘంలో తృతీయ ప్రపంచ దేశాలు డిమాండు చేసిన విషయం పాఠకులకు విదితమే

నాంబియాపై దౌత్యపరమైన కృషి జరపడానికి వీలుగా భద్రతా సంఘంలో తీర్మానాన్ని ఓటుకై పట్టుపట్టవద్దని ఆఫ్రికా దేశాలను కిసింగర్ అనధికారికంగా విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

గత 9 మాసాల్లో విశాఖ రేవులో 125 ప్రమాదాలు

విశాఖపట్నం, అక్టోబరు 9

గత 9 నెలల్లో విశాఖపట్నం రేవులో 125 ప్రమాదాలు జరిగాయి ప్రమాదాల నివారణకు అధికారులు నిర్దిష్టమైన చర్యలు తీసుకొన్నారు.

ఇందులో 91 ప్రమాదాలు నౌకలు పట్టాలు, దుక్కాణము వగైరాలు రవాణా చేస్తున్నప్పుడు జరిగాయని అధికారవర్గాలు సమాచార్ ఏజెన్సీకి తెల్పాయి.

గత ఆరు సంవత్సరాల్లో ప్రమాదాల తగ్గుదలకు చర్యలు తీసుకొన్నందువల్ల వరుసగా రెండు సంవత్సరాలు విశాఖపట్నం రేవుకు జాతీయ భద్రతా అవార్డు లభించింది.

దేశ పునర్నిర్మాణంలో ప్రజల పాత్ర

శ్రీ బారువా వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 9

దేశ పునర్నిర్మాణ కర్తవ్యంలో ప్రజలు పాల్గొనేటట్లు పటిష్టమైనసాధనంగా కాంగ్రెస్ పని చేయాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి కె బారువా నిన్న కోరారు.

ఎ ఐ సి సి ఆధ్వర్యాన జరిగిన రాజకీయ శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ దేశంలో పెద్ద రాజకీయ సంస్థగా కాంగ్రెసు మనుగడకు ప్రజలు భాగస్వాములు కావడం అవసరమని అన్నారు.

అయితే దీని అర్థం నిపుణుల అవసరం లేదని కాదు తాను తన పాత్ర నిర్వహించుటకు పూర్తి అవకాశాలు కల్పించాల్సిఉందని అన్నారు

భవిష్యత్‌లో తాను గొప్ప సవాళ్ళను ఎదుర్కోవాల్సి వుందని. వాటిని ఎదుర్కొనగలదని విశ్వాసం తనకు ఉన్నదని అన్నారు.

ఎ. ఐ సి. సి, రాజకీయ విభాగం ఏర్పాటుచేసిన ఈ రాజకీయ శిక్షణాశిబిరానికి 196 మంది కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొన్నారు. వారిలో దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ లెజిస్లేటర్లు ఇతరులు వున్నారు

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి బి. రాజు రాజకీయ శిక్షణా శిబిరానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు.

శిబిరంలో పాల్గొన్న కార్యకర్తలు ఒక్కొక్క గ్రామాన్ని దత్తత తీసుకొని జీవితమంతా ఆ ప్రాంత అభివృద్ధికి కృషి సల్పాలని అన్నారు.

సత్తుపల్లి తాలూకా వ్యవసాయాభివృద్ధి బ్యాంకు పాలకవర్గం రాజీనామా

ఖమ్మం, అక్టోబర్ 9

ఖమ్మంజిల్లా, సత్తుపల్లి తాలూకా వ్యవసాయాభివృద్ధి బ్యాంకు పాలకవర్గం గత నెల 28 న బ్యాంకు చైర్మన్ శ్రీ వగ్గు చిన అబ్బిరెడ్డి అధ్యక్షతన బ్యాంకు ఆవరణలో సమావేశమై బ్యాంకు పాలకవర్గానికి రాజీనామా చేస్తున్నట్లు తీర్మానించారు

బ్యాంకు కార్యకలాపాలలో పలుకుబడి కలిగిన రాజకీయవ్యక్తుల అనవసర జోక్యం వలన బ్యాంకు ప్రతిష్ఠకు భంగం వాటిల్లినందున నిరసనగా తాము రాజీనామా చేస్తున్నట్లుగా ఆ తీర్మానంలో పేర్కొన్నారు

ఆ తీర్మానం ప్రతులను కేంద్ర వ్యవసాయాభివృద్ధిబ్యాంకు రిజిష్ట్రార్‌కు పంపారు

రాజీనామా యిచ్చిన వారిలో బ్యాంకు చైర్మన్ శ్రీ వగ్గు చిన అబ్బిరెడ్డి కోశాధికారి శ్రీ తులారి రామనాథం, పాలకవర్గ సభ్యులు శ్రీయుతులు ఉడతనేని సర్వం, తుంబూరు రంగారెడ్డి, తుంబూరు రామారావు యం. లక్ష్మీనరసింహారావు, జెట్టి వెంకటేశ్వరరావులు వున్నారు.

సభలు-సమావేశాలు

దివితాలూకా కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యాన కూచిపూడి సినిమాహాలులో ఈనెల 11 వ తేదీ 2 గంటలకు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ఆచరణ సభ జరుగును. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణ రావు [illegible] పాల్గొంటారు.

భారీస్థాయి నిరుద్యోగంతో కూడిన పరిశ్రమల అభివృద్ధి అర్థరహితం

కేంద్ర మంత్రి గోఖలే స్పష్టీకరణ

బొంబాయి, అక్టోబరు 8

భారీ స్థాయి నిరుద్యోగం, సాంప్రదాయ పరిశ్రమల నాశనం, అధిక జనాభా వగైరా సమస్యలతో కూడుకొన్న పారిశ్రామికాభివృద్ధి అర్థరహితమని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్. గోఖలే నిన్న ఇక్కడ స్పష్టీకరించారు

మహారాష్ట్ర వాణిజ్య మండలి రజతోత్సవాలను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

భారతదేశంలో జరుగుతున్న పెరుగుదల రేటు పట్ల అతి ఉత్సాహం ప్రదర్శించిన అవసరం లేదని ఆయన అన్నారు.

అత్యధిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంపట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.

గత సంవత్సరంగా వాణిజ్య మండలి నిర్మాణాత్మకమైన పాత్ర నిర్వర్తించిందని శ్రీ గోఖలే అన్నారు.

1985 నాటికి 35 దేశాలకు అణుప్రేలుడుల ఉత్పత్తి స్థాయి

స్టాక్‌హోం అంతర్జాతీయ శాంతి సంస్థ వెల్లడి

స్టాక్‌హోమ్, అక్టోబరు 9

1985 నాటికి దాదాపు 35 దేశాలు శాంతియుత ప్రయోజనాలకు అణుప్రేలుడు పదార్థాలను వినియోగించుకొనే స్థాయిని పొందగలవని స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి పరిశోధనాసంస్థ ప్రచురించిన పుస్తకంలో వుంది.

ప్రస్తుతం ప్రపంచంలో వున్న అణుశక్తి 60,000 మెగాటన్నుల ప్రేలుడుశక్తి కలిగి వున్నదనీ, ప్రపంచ వ్యాపితంగా ఇది తలసరి 15 టన్నులు టి ఎన్. టి శక్తికలదై వుంటుందని తెలిపింది.

"అణుయుగంలో సాయుధం, నిరాయుధం" అనే ఈ పుస్తకాన్ని ఈ సంస్థ పదవ వార్షికోత్సవం సందర్భంగా ప్రచురించారు.

ఆరు దేశాలు యిదివరకే 'అణ్వాయుధాలను ప్రేల్చాయని పుస్తకంలో పేర్కొనబడింది

అణ్వాయుధాన్ని "ఆ సంగతమైన అంతము" అని ఈ పుస్తకం వివరించింది తీరాయుధాలే కాకుండా అణుబాంబు నిల్వలు 70 కోట్ల టన్నుల టి ఎన్. టి. శక్తికి లేదా హిరోషిమాపై వేసినబాంబుకు 60 వెల రెట్లు ఎక్కువ శక్తివంతమైనవి సోవియట్, అమెరికాలవద్ద వున్నవని తెలిపింది

ఈ నిల్వలలోని చాలా కొద్ది పరిమాణం మొత్తం యూరప్‌లోని నగరాల జనాభాను సునాయాసంగా తుడిచి పెట్టగలదు దీనినుండి వెలువడే అణుధూళి వల్లకలిగే చావులను అంచనావేయలేమని తెలిపింది,

ప్రస్తుత ధరల ప్రకారం చూచినచో 1975లో ప్రపంచ సైనిక వ్యయం 2800 కోట్ల డాలర్లు అయింది రెండవ ప్రపంచ యుద్ధకాలం నుండి యింతవరకు అయిన మొత్తం సైనిక ఖర్చు 70000 కోట్లడాలర్లు

ప్రపంచ ఉత్పత్తులలో 7 నుండి 8 శాతం సైనిక ఖర్చులకు వెళుతున్నది.

బంగ్లాదేశ్‌కు అధ్యక్ష పదవి

అంతర్ ప్రభుత్వ సంప్రదింపుల మహాసభకు

ఢాకా, అక్టోబరు 9

నిన్న యిక్కడ ప్రారంభమైన మూడు రోజుల అంతర్ ప్రభుత్వ సంప్రదింపుల మహాసభకు అధ్యక్ష పదవి బంగ్లాదేశ్‌కు లభించింది.

ఉపాధ్యక్షులుగా భారత్, నేపాల్‌లు ఎన్నికయ్యాయి.

అధ్యక్ష పదవికి బంగ్లాదేశ్ పేరును నేపాల్ ప్రతిపాదించగా భారత్ బలపరిచింది

ఈ మహాసభను ఎస్కాప్, అంక్టాడ్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

బంగ్లాదేశ్ ప్రతినిధివర్గ నాయకులు, వాణిజ్య శాఖ కార్యదర్శి మతియూర్ రహమాన్ మహాసభకు అధ్యక్షత వహించారు. సైన్యాధ్యక్షుడు మేజర్ జనరల్ జియావుర్ రహమాన్ మహాసభను ప్రారంభించారు.

యూరప్ దేశాల్లోనూ, జపాన్‌లోనూ జనుము నూలును కృత్రిమ నార తీవ్రంగా ఆక్రమిస్తున్నందువల్ల సహజ సిద్ధమైన జనుము పంటకు ఏర్పడ్డ ప్రమాదాన్ని తొలగించేందుకు అంతర్జాతీయంగా చర్యలు తీసుకోవాల్సి వుందని జనరల్ జియావుర్ రహ్మాన్ ఆందోళన వ్యక్తం చేశారు.

అమీన్‌కు రాష్ట్రపతి సందేశం

ఉగాండా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉగాండా అధ్యక్షుడు ఇది అమీన్‌కు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ శుభాకాంక్షల సందేశాన్ని పంపారు.

హరిజన బాలికపై అత్యాచారం

బందరులో

బందరు, అక్టోబరు 9

మచిలీపట్నం మున్సిపల్ బాలికల హైస్కూల్‌లో 10 వ తరగతి చదువుకున్న సుల్తాన్ నగరం గొల్లపాలెంకు చెందిన మలిగర జయపాల్ కుమార్తె (హరిజన)ను ఈ నెల 6 వ తేదీన యిరువురు వ్యక్తులు దారుణంగా మానభంగం చేసిన ఘటన తెలియవచ్చింది. ఈ బాలిక వయస్సు 15 సంవత్సరాలు.

తన వూరినుండి బందరు స్కూల్‌కు వస్తుండగా రాజుపేటవద్ద రిక్షాకొట్టు యజమాని, రౌడీగా పేరు పొందిన వేముల నాంచారయ్య (25) తన యింటిలోకి పిలుచుకొని వెళ్ళాడని, అక్కడ నాంచారయ్య ఇంటిలో వున్న ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థి, మంగారావు 20,. నాంచారయ్య ఇరువురూ ఈ బాలికను మానభంగం చేశారని తెలిసింది,

చికిత్స నిమిత్తం ఈ బాలికను ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. నాంచారయ్య, మంగరావును ఇనకుదురు పేట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జె శివప్రసాద్ అరెస్టు చేశారు.

(వి. వి.)

సెనెగల్ అధ్యక్షునికి ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ అక్టోబర్ 9

సెనెగల్ అధ్యక్షుడు లెపోల్డుసెడెర్ సెంఘార్ 70వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశం పంపారు.

రెండు దేశాల సంబంధాల అభివృద్ధికి దోహదం చేసిన ఆయన భారత పర్యటనను ప్రస్తావిస్తూ రెండు దేశాలకు సహాయం కలిగేందుకు మన రెండుదేశాల మధ్య సహకారం మరింత ఎక్కువగా కొనసాగాలని కాంక్షిస్తున్నాం అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ - పాక్‌ల ఒప్పందాలు

ఢాకా, అక్టోబరు 9

ప్రస్తుతమున్న పోస్టల్, టెలికమ్యూనికేషన్ సర్వీసులను విస్తృతపరిచి మెరుగు పరచుకోవాలని బంగ్లాదేశ్, పాక్‌లు నిన్న ఒప్పందం చేసుకున్నాయి

నేరుగా షిప్పింగ్ సర్వీసు

బంగ్లాదేశ్, పాక్‌ల మధ్య ఈనెల చివరినాటికల్లా నేరుగా షిప్పింగ్ సర్వీసు ప్రారంభమౌతుందని నిన్న ఇక్కడ పత్రికలవారికి పాక్‌లోని బంగ్లాదేశ్ రాయబారి చెప్పారు.

పాక్‌లోని వరద బాధితుల సహాయార్థం 22,727 కిలోల టీ అందచేస్తూ నవంబరులో తమ వాణిజ్య ప్రతినిధివర్గం. పాకిస్తాన్‌లో పర్యటిస్తుందని అన్నారు.

బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ 1975 అక్టోబరు 3 న గుర్తింపు యిచ్చింది. గత ఏప్రిల్ 30 న వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

విద్రోహ చర్యవల్ల క్యూబా విమాన ప్రమాదం

బార్బడోస్ (బ్రిడ్జిటౌన్) అక్టోబరు 8

బార్బడోస్‌కు సమీపంలోని సముద్రంలో నిన్న కూలిపోయిన విమాన ప్రమాదం బాంబు ప్రేలుడువల్లనే జరిగిందని క్యూబా దౌత్య ప్రతినిధి నేడిక్కడ తెలిపారు.

బార్బడోస్‌లోని క్యూబా దౌత్యప్రతినిధి నిన్న తెలిపిన సమాచారం ప్రకారం లభించిన ఆధారాలనుబట్టి యిది విద్రోహచర్య ఇది మా అధికార పూర్వకమైన అభిప్రాయమని చెప్పారు.

విమానం ప్రయాణంచేసే సమయంలో ఏదో ఒకచోట ఆగినప్పుడు విమానంలో బాంబు పెట్టారు ఎక్కడ ఆ పని చేసింది మాకు తెలియదు అని దౌత్య ప్రతినిధి చెప్పారు

ఇది విద్రోహచర్య అనడానికి అవకాశం ఉందా అన్న విషయమై బార్బడోస్ సివిల్ ఏవియేషన్ అధికార్లు తిరస్కరించారు.

ఈ విమానం గుయానా నుండి బార్బడోస్, జమైకాలలో ఆగుతూ హవానా వెళుతున్నది

ఈ విద్రోహ చర్యపై క్యూబా అధికార్లు తీవ్రస్థాయిలో విచారణ జరపడానికి నిర్ణయించారా అని ప్రశ్నించగా సివిల్ ఏవియేషన్ శాశ్వత కార్యదర్శి, అన్ని విధాలైన అవకాశాలను పరిశీలిస్తాం అని చెప్పారు.

గీత కార్మికుల విజ్ఞప్తి

మైలవరం, అక్టోబర్ 8

గీత కార్మికులకు ఒక్కొక్కరికి కోఆపరేటివ్ బ్యాంకులనుండి రు 5 వందల రుణం యివ్వాలని, చెట్టుపైనుండి ప్రమాదవశాత్తు పడిపోతే కార్మికుని కుటుంబానికి రు. 2600 నష్టపరిహారం యివ్వాలని విజయవాడ తాలూకా మైలవరం సమితిలో జి. కొండూరు గీత కార్మిక సమావేశం కోరింది.

చెట్టు పన్ను పూర్తిగా తీసివేయాలని కూడా సమావేశం విజ్ఞప్తి చేసింది,

మహాబలరావు నియామకం

కొచ్చిన్, అక్టోబర్ 8

శ్రీ యు మహాబలరావును కొచ్చిన్ పోర్టు ట్రస్టు చైర్మన్‌గా నియమించారు.

రు. 30 వేల పార్టీ నిధి వసూలుకు నిర్ణయం

మెదక్ జిల్లా కమ్యూనిస్టు సమితిచే

సిద్దిపేట, అక్టోబరు 8

వచ్చే జనవరి చివరి నాటికల్లా జిల్లాలో 30 వేల రూపాయల పార్టీ నిధిని వసూలు చేయాలని మెదక్ జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది.

ఈనెల 4 5 తేదీలలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ యన్ ప్రద్యుమ్నరెడ్డి అధ్యక్షతన నరసాపూర్ తాలూకా సమితి కార్యాలయంలో జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశమై పై నిర్ణయం చేసింది

ఈ సమావేశంలో లక్ష్మీ నరసయ్య, గోవిందరెడ్డిల మృతికి సంతాప తీర్మానాలను శ్రీ కిశోర్ కుమార్ ప్రవేశ పెట్టారు.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ యం. కె మొయినుద్దీన్‌హాక్ జిల్లాలో పార్టీ కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు సమితి ఈ నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించింది

జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ పి విఠల్ రెడ్డి ప్రదేశ్ మహాసభ, పార్టీ నిర్మాణం, తదితర విషయాలను వివరించారు.

జిల్లా కార్యదర్శి మెదక్‌జిల్లా రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై నివేదిక సమర్పించారు. నివేదికను చర్చించిన అనంతరం సమితి ఏకగ్రీవంగా ఆమోదించింది.

తాలూకా సమితుల్లో వాటి అవసరాల కనుగుణంగా హోల్‌టైమర్లను నియమించాలని సమావేశం నిర్ణయించింది.

కొత్తపాట 248, కమ్యూనిజం 240, న్యూఏజ్ 50, హాయత్ 60, విశాలాంధ్ర 50 పత్రికలకు చందాలను చేర్పించాలని కూడా నిర్ణయించింది.

జిల్లాలో పార్టీ 3200 సభ్యత్వాన్ని, 6 వేల యువజన సమాఖ్య సభ్యత్వాన్ని 800 విద్యార్థి సమాఖ్య సభ్యత్వాన్ని 10000 రైతు సంఘం సభ్యత్వాన్ని చేర్పించాలని నిర్ణయించింది.

ఇప్పటికే 4400 వ్యవసాయ కార్మిక సభ్యత్వం చేర్పించడం జరిగిందని ఈనెల 28 లోగా 10600 సభ్యత్వాన్ని పూర్తి చేసి జిల్లా కార్యాలయానికి అందజేయాలని తీర్మానించింది

410 కాలాలకు రాజకీయ తరగతులను నిర్వహించాలనికూడా సమితినిర్ణయించింది,

జిల్లాలో గత నెలరోజులుగా వర్షాలు లేనందువల్ల అనేక పంటలు దెబ్బతినడంతో జిల్లాలోని రైతు, వ్యవసాయ కార్మిక, నిరుపేద, కార్మికవర్గం కుటుంబాల పరిస్థితి అస్తవ్యస్తంగా వుందని, అందువల్ల అవసరమైన చోటల్లా చౌకడిపోలను ఏర్పాటు చేసి ఆహారధాన్యాలను సరఫరా చేయాలని సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రతి తాలూకా తహసీల్ స్థాయిలో భూగరిష్ట పరిమితి చట్టం క్రింద మిగులు భూముల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం యిప్పుడు సలహా కమిటీలను ఏర్పాటు చేస్తున్నందున వాటిలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులను నియమించాలని విజ్ఞప్తి చేసింది.

విద్యార్థులకు బ్యాంకు రుణాలు

విజయవాడ, సెప్టెంబరు 8

ఉన్నతవిద్యను అభ్యసించే విద్యార్థులకు కార్పొరేషన్ బ్యాంకు రుణాలను అందజేస్తున్నది.

కార్పొరేషన్ బ్యాంకు చైర్మన్ శ్రీ ఎస్ యస్. పాయ్ నేడిక్కడ వెల్లడించారు. పాయ్‌ను అభినందిస్తూ నేడిక్కడ సభ జరిగింది. కృష్ణాజిల్లాలో త్వరలో మరోశాఖను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు.

సభకు పాక్ట్ ప్రాంతీయ మేనేజరు శ్రీ రామస్వామి అధ్యక్షత వహించారు.

పద్మశ్రీ పి. నరసింహం ప్రసంగిస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని విజయవంతం చేయుటానికి కృషి చేయాలని కోరారు. శ్రీ యం. సత్యనారాయణ, శ్రీ ఎం. రాజగోపాలరావులు ప్రసంగించారు.



మీ పొలాలకు సాటిలేని పోషణ యివ్వండి.
గ్రోమోర్ ఎన్.పి.కె. 14-35-14 వాడండి.
అవి మీకు సాటిలేని దిగుబడులు యివ్వడం చూడండి
GROMOR N-P-K 14-35 14

ఆరోగ్యంగా పెరగటానికి, మనుషుల్లాగే పైర్లకు కూడా సరైన పోషణ చాలా అవసరం పైరుకు ప్రధాన పోషక పదార్థాలు నత్రజని, ఫాస్ఫేటు మరియు పొటాషు ఈ ముఖ్య పదార్థాలు మొక్కలకు సరైన పాళ్ళలో లభ్యం కావాలి.

పైరుకు సరైన పోషణ చేకూర్చడానికి బలమైన గ్రోమోర్ 14-35-14 అత్యుత్తమమైనది. దీనిలోని అధిక పాళ్ళలోగల ఫాస్ఫేటు తొలిదశలో మొక్కలకు అత్యవసరమైన బలాన్ని ఇస్తుంది అట్టి ఆదిబలం పుంజుకుంటేనే మొక్కలు చివరిదాకా బలంగా ఉండి మరింత దిగుబడినిస్తాయి. ఆదిబలమే ఆద్యంతం ఉండే బలం కూడా ఇందులో మరో సుగుణం ఏమంటే గ్రోమోర్ 14-35 14లో వున్న ఫాస్ఫేటు—నత్రజనికంటే ఎక్కువగా ఫాస్ఫేటు కావలసిన వేరుశనగ ఇతర పప్పుజాతి పైర్లకు అన్నిటికంటే శ్రేష్ఠంగా పనిచేస్తుంది ఇందులో ఉన్న ఫాస్ఫేటు, పొటాషు కూడా పంటలకు నాణ్యతనిస్తాయి చీడపీడలకు తట్టుకొనే శక్తినిస్తాయి అంతేకాకుండా గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలోను. ఫాస్ఫేటు నీటిలో కరిగే రూపంలోను పైరుకు లభిస్తాయి అందుచేత మొక్కలు పోషక పదార్థాలను పూర్తిగాను, సరైన పాళ్ళలోనూ తీసుకోగలుగుతాయి.

అందుకే ముందంజవేసే ప్రతి రైతు మొదట కోరుకొనేది గ్రోమోర్ ఎరువులే గ్రోమోర్ 14-35-14 మీ పొలాలకు వేసి, వచ్చే అత్యధిక దిగుబడులను మీరే చూడండి

చేనుకు చేవ, రైతుకు రొక్కం-గ్రోమోర్

గ్రోమోర్ 14-35-14

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

126, సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్-500 003

coromandel gromor

FDSH CFL 766/TL.

సార్! నేనొక పొడుపుకథ చెబుతాను
అది మీకు చక్కటి కాలక్షేపం అవుతుంది
"మా నాన్నగారు ఎవరికి మావగారో వారి
కోడలి నాన్నగారు నాకొడుక్కి మావగారు".
మరి దీనికి సమాధానం ఏమిటి?

కె.బాలచందర్

అక్టోబర్
23
విడుదల

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

తూర్పుపడమర

నిర్మాత
కె రాఘవ

స్క్రీన్‌ప్లే మాటలు దర్శకత్వం
దాసరి నారాయణరావు

[illegible]

చెరకు వుత్పత్తిదార్ల సంతాపం

చల్లపల్లి అక్టోబరు 9: చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ, జూనియర్ కాలేజి వ్యవస్థాపకులు చల్లపల్లిరాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ మృతికి చల్లపల్లి షుగర్స్ ఏరియా చెరకు వుత్పత్తిదారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ గొర్రెపాటి లీలా కృష్ణయ్య తం,త్రి ప్రసాద్‌లు, చల్లపల్లి ఏరియా విద్యార్థి ఫెడరేషన్ కన్వీనర్ శ్రీ వి. రామారావులు తమ సంతాపాన్ని తెలియచేస్తూ ఒక ప్రకటన చేశారు.

చల్లపల్లి ఎలక్ట్రిక్ ఎక్విప్‌మెంట్ సిబ్బంది కూడా చల్లపల్లిరాజా మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

లత: డబ్బాకారు అబ్బాయిగారూ
అబ్బో అబ్బో ఏం జోరూ
పరపర పరపర

రాజా! కుర్రకారు అమ్మాయిగారూ
కొరకొర చూస్తే కంగారూ
పరపర పరపర

ఉత్తమ నటుడు
అత్యుత్తమ నటన
ప్రదర్శించిన చిత్రం
చూడండి!

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

మొనగాడు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం
టి.త్రివిక్రమరావు

నిర్మాత
టి.కృష్ణ

లక్ష్మీ ఫిలింస్

1975 ఉత్తమచిత్రం

శ్రీరమచిత్ర

ముత్యాలముగ్గు

ఎం.సుకుమార్
సమర్పణ

రచన. ముళ్ళపూడివెంకటరమణ. సంగీతం.కె.వి.మహదేవన్. కెమెరా ఇషాన్-ఆర్య
నిర్మాత.ఎం.వి.యల్ నరసింహారావు . దర్శకుడు బాపు

మద్రాసు ఫిలింఫాన్స్ అసోసియేషన్:
ఉత్తమ 1.చిత్రం 2.దర్శకుడు 3.కెమెరా
4.విలన్ 5.హాస్యనటుడు
6 కొత్త హీరోయిన్
ఆంధ్ర సినీగోయర్స్ అసోసియేషన్:
ఉత్తమ 7.చిత్రం 8.సంగీతం 9.విలన్
10.కొత్తహీరోయిన్ 11.దర్శకుడు(స్పెషల్ అవార్డ్)
ఆంధ్ర ఫిలింఫాన్స్ అసోసియేషన్
ఉత్తమ 12.చిత్రం 13 రచన 14.కెమెరా
15.సంగీతం 16 విలన్
ఆంధ్రపత్రిక బాలెట్: 17 ఉత్తమచిత్రం
సినీహెరాల్డ్: ఉత్తమ 18.చిత్రం 19.కథ
20.సంభాషణలు 21. విలన్
22 సంగీతం 23 నేపథ్యగాయకుడు
తెలుగు ఫిలిం 24 ఉత్తమచిత్రం

ఫిలింక్లాసిక్ – తెనాలి
ఉత్తమ 25.చిత్రం 26.దర్శకుడు
27.కెమెరా 28 రచన 29.విలన్
30 కొత్తహీరోయిన్ 31.గాయకుడు
32.గీతరచన

కేంద్రప్రభుత్వం. రజతకమలం
ఉత్తమ తెలుగు 33.చిత్రం 34 దర్శకుడు
అఖిలభారత స్థాయిలో–
35 ఉత్తమ వర్ణఛాయాగ్రహణం

బెంగుళూరు మినర్వాలో
200రోజుల దిగ్విజయంగా
నడుస్తున్న సందర్భంలో షీల్డుసీల్డు

శారదా మూవీస్
బెంగుళూరు

అన్నపూర్ణా ఫిలింస్

రాష్ట్రప్రభుత్వం
వెండినంది

అతి
వరలో!

హీరోలకుహీరో M.G.R.-భారతి
కలిసి నటించిన.. మనోహర చిత్రం!

శ్రీత్రిమూర్తి ఎంటర్ ప్రైజెస్

మంచికోసం



దర్శకత్వం: M.కృష్ణ
నిర్వహణ: R.నాగేంద్రబాబు
నిర్మాతలు:
C.L.N.ప్రసాద్
N.అంబికేశ్వరరావు
సంగీతం: K.V.మహదేవన్

శ్రీశివశంకర్
పిక్చర్స్ రిలీజ్

ప్రకటన

సాంబశివ ఎంటర్ ప్రైజెస్ హైస్కూలు రోడ్డు చిలకలూరిపేట, ప్రొప్రయిటరు సి హెచ్. గోపాలరావుగార్కి, వెంకటేశ్వర గ్రూపులో సభ్యులను చేర్పించుటకు గాను 1) నరసరావుపేట తాలూకా (2) ప్రకాశం, 3 నెల్లూరు (4 కడప (5) అనంతపురం 6 చిత్తూరు 7) కర్నూలు జిల్లాలకు గుంటూరి వేలింగ్స్ కంపెనీ వారు ఏజెన్సీ ఇచ్చియున్నారు కనుక పై సూచించిన గ్రూపులో పై పదహారు ప్రదేశములలో ఎవ్వరును సభ్యులను చేర్చుకొనరాదని మా అనుమతి లేనిదే ఆఫీసులు స్థాపించుట గాని చేయరాదు అటు చేసిన వారిపై తగు చర్యలు తీసుకొనబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచడమైనది.

ఇట్లు.
సి హెచ్. గోపాలరావు
చిలకలూరిపేట 8 10 76

అక్టోబర్
15
విడుదల!
ఉదయం ఆటతో...



నటసామ్రాట్, పద్మశ్రీ **అక్కినేని నాగేశ్వరరావు** నటించిన
రాజేశ్వరీ చిత్రా వారి

మహాత్ముడు

ఈస్ట్‌మన్ కలర్

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం-నిర్మాణం
ఎమ్.ఎస్.గోపీనాథ్
సంగీతం: టి.చలపతిరావు
ఫోటోగ్రఫీ: పి.సెల్వరాజ్
నిర్మాణ నిర్వహణ బి.కృష్ణమూర్తి

ఆంధ్ర: శ్రీ ఫిలింస్
(విజయవాడ)
సీడెడ్ జయలక్ష్మి పిక్చర్స్ (గుంతకల్)
చిత్తూరు విజయనిర్మలా పిక్చర్స్ (తిరుపతి)
నైజాం సౌజన్య ఫిలింస్ (సికింద్రాబాద్)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ . టి.వెంకటేశ్వరరావు, ఎడిటర్ : సి.రాఘవాచారి, ముద్రణ విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ- 520004, R. No. 1138/75